ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org
ఆదివారం 13.04.2025 | సంపుటి : 11 సంచిక : 264 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370




తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

## తమిళనాడు సర్కారు చారిత్రాత్మక నిర్ణయం



### గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులను చట్టాలుగా చేసిన ముఖ్యమంత్రి స్టాలిన్



- చరిత్రలో తొలిసారి రాష్ట్రపతి, గవర్నర్ ఆమోదం లేకుండానే 10 చట్టాలుగా నోటిఫై చేసిన అసెంబ్లీ
- ఈమేరకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల

చెన్నై(జనంసాక్షి):పెండింగ్ బిల్లుల విషయంలో సుప్రీంకోర్టు సం చలన తీర్పు ఇచ్చిన వేళ.. తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణ యం తీసుకుంది.రాజ్యాంగ చరిత్రలో తొలిసారి రాష్ట్రపతి, గవర్నర్ ఆమోదం లేకుండానే రాష్ట్ర ప్రభుత్వం 10 చట్టాలను నోటిఫై చేసింది. ఈమేరకు గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది శాసనసభ ఆమోదించిన బిల్లులను గవర్నర్ ఆర్ఎన్ రవికి పంపగా ఆయన

మిగతా 2లో..

## గవర్నర్లు పంపిన బిల్లులను మూడు నెలల్లోగా ఆమోదించాల్సిందే



- రాష్ట్రపతికి గడువు విధిస్తూ సుప్రీం కోర్టు సంచలన తీర్పు
- మంత్రిమండలి నిర్ణయాలను గవర్నర్ గౌరవించాల్సిందే..
- తమిళనాడు గవర్నర్ రవి తొక్కిపెట్టిన 10 బిల్లులకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన ధర్మాసనం

న్యూఢిల్లీ(జనంసాక్షి): రాష్ట గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతికి నిర్దిష్ట టైమ్‌లైన్ విధిస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తమిళనాడుకు అసెంబ్లీ ఆమోదించిన 10 బిల్లులను రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి ఆపి ఉంచడంపై నాలుగు రోజుల క్రితం సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేంది. ఇది రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ ఆ బిల్లులకు క్లియరెన్స్ ఇచ్చింది. ఏదైనా బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి

మిగతా 2లో..



భూ భారతి ప్రారంభించనున్న నేపథ్యంలో తన నివాసంలో అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి. చిత్రంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## 14 నుంచి భూభారతి షురూ

- పైలెట్ ప్రాజెక్ట్‌గా 3 మండలాలు
- ప్రతి మండలంలో అవగాహన సదస్సులు

### ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరిస్తాం: సీఎం రేవంత్ రెడ్డి

- ప్రజలకు సౌకర్యంగా ఉండేలా పోర్టల్ రూపకల్పన
- 'ధరణి' కంటే మరింత సమర్ధవంతంగా 'భూభారతి'
- అధికారులతో సీఎం సమీక్ష

హైదరాబాద్(జనంసాక్షి): భూ సమస్యల పరిష్కారం, లావాదేవీలకు సంబంధించిన సమాచారం రైతులకు, ప్రజలకు సులభంగా, వేగంగా అందబాటులో ఉండేలా భూ భారతి పోర్టల్ ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. భూ భారతిని సోమవారం ప్రారంభించనున్న నేపథ్యంలో తన నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించా రు. ఈ సందర్భంగా పలు అంశాలను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. భూ భారతి ప్రారంభోత్సవం అనంతరం తెలంగాణలోని మూడు మండలాలను పైలెట్ ప్రాజెక్టులుగా ఎంపిక చేసుకొని వాటిలో కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రజలకు, రైతులకు

మిగతా 2లో..

## అత్యంత నిరుపేదలు, అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు

- ఇందిరమ్మ కమిటీల అనుమతితోనే లబ్ధిదారుల ఎంపిక
- అర్హుల జాబితాను మండల అధికారుల బృందం తనిఖీ చేయాలి
- సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

2లో

## ప్రజాపాలనతో జీవనప్రమాణాల్లో మార్పు

ప్రజలకు చేయూతను ఇచ్చేలా పథకాల అమలు: సీఎం రేవంత్



## 400 ఏకరాల భూములను కాపాడిన ఘనత మాదే

- కంచగచ్చిబౌలి భూములపై విపక్షాలది దుష్ప్రచారం
- రేవంత్‌రెడ్డే సీఎంగా ఉంటారు : మంత్రి శ్రీధర్‌బాబు

2లో



## హెచ్‌సీయూ భూములను అమ్మొద్దు

### ఆ స్థలాన్ని ఎవరైనా కొంటే అధికారంలోకి మేం వచ్చాక మళ్లీ రికవరీ చేస్తాం : కేటీఆర్

- బీఆర్ఎస్ రజతోత్సవ సభకు అనుమతి ఎందుకివ్వరు?
- పార్టీ పరంగా మాకు అత్యంత కీలకమైనసభ అని వెల్లడి

కరీంనగర్ బ్యూరో, (జనంసాక్షి) : హెచ్సీయు పరిధిలోని కంచె గచ్చిబౌలి భూములను సీఎం రేవంత్ రెడ్డి పీక్ అనే సంస్థకు తాకట్టు పెట్టి రూ.10 వేల కోట్లు అప్పు తెచ్చారని, అందుకోసం రూ. 170 కోట్లు లంచం ఇచ్చారని ఆరోపించారు. ఈ తెరవెనుక తతంగం నడిపింది బిజెపి ఎంపీ అని దేశంలోనే ఇది అతిపెద్ద ఆర్థికమోసమన్నారు .కరీంనగర్‌లోని కొత్తపల్లి మండలం చింతకుంట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో రజతోత్సవ సభ సన్నాహక సమావేశానికి ముఖ్య అతిధిగా కెటిఆర్ హాజరై విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కేంద్రంతో సీఎం రేవంత్ రెడ్డి లోపాయికారీ ఒప్పందంతో తెలంగాణ రాష్ట్రాన్ని పాలిస్తున్నారని ఆరోపించారు. ఈ భూములను

మిగతా 2లో..

## బెంగాల్లో వక్ఫ్ సవరణ చట్టం అమలుచేయం

### నిరసనల నేపథ్యంలో స్పష్టం చేసిన సీఎం మమత



కోల్‌కతా(జనంసాక్షి):వక్ఫ్ సవరణ చట్టం పశ్చిమ బెంగాల్‌లో అమలు కాదని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ శనివారం విస్పష్టంగా ప్రకటించారు. రాష్ట్రంలో హింసాత్మక నిరసనల నడుమ మమత ఈ ప్రకటన చేశారు. ఆ చట్టాన్ని కేంద్రం చేసిందని, సమాధానాలను కేంద్రం నుంచే కోరాలని మమత అన్నారు. 'అన్ని మతాల ప్రజలకు నా మనవి, దయచేసి ప్రశాంతంగా ఉండండి, సంయమనంతో వ్యవహరించండి. మతం పేరిట ఎటువంటి మత వ్యతిరేక చర్యలకూ దిగకండి. ప్రతి మానవ ప్రాణం విలువైనది; రాజకీయాల కోసం అల్లర్లను ప్రేరేపించకండి. అల్లర్లను ప్రేరేపించేవారు సమాజానికి హాని చేస్తున్నారని మమత 'ఎక్స్' పోస్ట్‌లో పేర్కొన్నారు. కొత్త చట్టంపై శుక్రవారం నిరసనలు వెల్లువెత్తినప్పుడు మాల్దా, ముర్షిదాబాద్, దక్షిణ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాల్లో దౌర్జన్య సంఘటనలు ప్రజ్వరిల్లగా పోలీసు వ్యాన్లతో

మిగతా 2లో..



## బెంగాల్‌లో ఆందోళనలు హింసాత్మకం

- నిరసనల్లో ముగ్గురు మృతి
- కేంద్ర బలగాలను మోహరించండి
- కోల్‌కతా హైకోర్టు ఆదేశం

కోల్‌కతా(జనంసాక్షి):వక్ఫ్ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్ కొనసాగుతున్న నిరసనలు హింసాత్మకంగా మారాయి. మాల్దా, ముర్షిదాబాద్, సౌత్ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాల్లో నిరసనకారులు పెద్దఎత్తున ఆందోళనకు దిగి.. రోడ్లను

మిగతా 2లో..

## పద్మశ్రీ వనజీవి రామయ్య ఇకలేరు



- గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ గుండెపోటుతో మృతి
- కోటి మొక్కలు నాటి రికార్డు సృష్టించిన ప్రకృతి ప్రేమికుడు
- సీఎం రేవంత్‌రెడ్డి, ప్రధాని మోదీ, పలువురు ప్రముఖుల సంతాపం

ఖమ్మం(జనంసాక్షి): మొక్కలే శ్వాసగా...మొక్కలే జీవితంగా.. మొక్కలే ప్రాణంగా బతికిన ప్రముఖ సామాజిక కార్యకర్త, పద్మశ్రీ వనజీవి రామయ్య కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రామయ్య శనివారం ఉదయం గుండెపోటు రావడంతో మృతి చెందారు. కుటుంబ సభ్యులు ఆయనను ఖమ్మం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. చికిత్సపొందుతూ తుదిశ్వాస విడిచారు.

మిగతా 2లో..



## జమిలి ఎన్నికలతో ప్రాంతీయ పార్టీలకు ఇబ్బందిలేదు

అది కేవలం అపోహే : వెంకయ్య నాయుడు

తిరుపతి(జనంసాక్షి): జమిలి ఎన్నికల వల్ల ప్రాంతీయ పార్టీలకు ఇబ్బంది అనేది అపోహ అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. తిరుపతిలో 'ఒకే దేశం– ఒకే ఎన్నిక' అంశంపై నిర్వహించిన మేధావుల సదస్సులో ఆయన మాట్లాడారు.సాంకేతికత సాయంతో జమిలి ఎన్నికలు

మిగతా 2లో..



## దేశంలో ఉగ్రదాడులకు కుట్ర

### నిఘా వర్గాల హెచ్చరిక

న్యూఢిల్లీ(జనంసాక్షి):దేశంలో ఉగ్ర దాడులు జరగొచ్చని నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఈ మేరకు రైల్వే శాఖను అప్రమత్తం చేశాయి. డ్రోన్, ఐఈడీతో దాడులు జరగవచ్చని సూచించాయి. తాజాగా పశ్చిమ బెంగాల్‌లో హింస చెలరేగింది. రెండు చోట్ల రైల్వే స్టేషన్‌లోకి చొరబడి రైల్వే ఆస్తులను ధ్వంసం చేశారు. వక్ఫ్ చట్టం వ్యతిరేకంగా అల్లర్లు

మిగతా 2లో..



## సుంకాలపై ట్రంప్ కీలక నిర్ణయం

### ఫోన్లు, కంప్యూటర్లు, చిప్‌లకు టారిఫ్ మినహాయింపు

**వినియోగదారులతో పాటు యాపిల్, శాంసంగ్ వంటి దిగ్గజ సంస్థలకు భారీ ఊరట**

వాషింగ్టన్(జనంసాక్షి): సుంకాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకు న్నారు. టారిఫ్‌ల నుంచి ఫోన్లు, కంప్యూటర్లు, చిప్‌లకు మినహాయింపు ఇచ్చారు. దీంతో వినియోగదారులతో పాటు యాపిల్, శాంసంగ్ వంటి దిగ్గజ సంస్థలకు లబ్ధి చేకూరనుంది. ఈ మేరకు అమెరికా కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ గైడ్‌లెన్స్ జారీ చేసింది. మరోవైపు.. అమెరికా, చైనా టారిఫ్ పోరు మరింత ముదిరిన సంగతి తెలిసిందే. చైనాపై మొత్తం సుంకాలు 145 శాతానికి చేరినట్టు అమెరికా ప్రకటించింది. ఆ మర్నాడే ఆ దేశంపై సుంకాలను 84 నుంచి 125 శాతానికి పెంచుతూ చైనా నిర్ణయం తీసుకుంది. చైనా కస్టమ్స్ టారిఫ్ కమిషన్ ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది. ఈ నిర్ణయం శనివారం నుంచి అమల్లోకి వస్తుందని వెల్లడించింది. అమెరికా దుందుడుకు చర్యలను దీటుగా ఎదుర్కొంటామే తప్ప వెనక్కు తగ్గే ప్రసక్తే లేదని పునరుద్ఘాటిం చింది.భారత్ సహా ఇతర దేశాలపై ప్రకటించిన ప్రతీకార సుంకాలను 90 రోజుల పాటు ట్రంప్ తాత్కాలికంగా పక్కన పెట్టడం తెలిసిందే. చైనాపై మాత్రం సుంకాలను ఏకంగా 125 శాతానికి పెంచుతూ ఆయన నిర్ణయం తీసుకున్నారు. 20 శాతం ఫెంటానిల్ సుంకంతో కలిపి అది 145 శాతానికి చేరినట్టు వైట్‌హౌస్ స్పష్టతనిచ్చింది .కాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు బెదిరింపులు రావడం కలకలం సృష్టిస్తుంది. ట్రంప్‌ను హతమార్చుతానంటూ షాన్ మోన్పర్ (32) సామాజిక మాధ్యమంలో పెట్టిన వీడియో ఎఫ్‌బీఐ అధికారుల దృష్టికివచ్చింది. అప్రమత్తమైన అధికారులు అతడిని అదు పులోకి తీసుకున్నారు. తనను తాను మిస్టర్ సాతాన్‌గా పేర్కొన్న షాన్ మోన్పర్ బట్లర్ టౌన్‌షిప్‌నకు చెందినవాడు. అతడు యూ ట్యూబ్‌లో పలు వీడియోలు పోస్టు చేశాడు. అం దులో ట్రంప్, డోజ్ శాఖ సారథి ఎలాన్ మస్క్ తో సహా ఇతర అధికారుల పేర్లను ప్రస్తావించారు

## 'అణు' చర్చలు షురూ..

ఒమన్ వేదికగా ఇరాన్, అమెరికాల ప్రతినిధుల భేటీ

మస్కట్(జనంసాక్షి): 'అణు' చర్చల విషయంలో అమెరికా ఇరాన్‌లు ముందడుగేశాయి. ఇరుదేశాల ప్రతినిధులు శనివారం ఒమన్ వేదికగా సమావేశమయ్యారు. తొలివిడత చర్చలు ము గిశాయని, ఇరుపక్షాలు వచ్చేవారం

మిగతా 2లో..



## ఇంతలోనే ఎంతో మార్పు

- భారత్‌కు చైనా స్నేహ హస్తం
- 85వేల వీసాలు మాంజూరు చేసిన డ్రాగన్
- భారత స్నేహితులకు స్వాగతమంటూ పోస్ట్



బీజింగ్(జనంసాక్షి): సరిహద్దు విషయంలో భారత్‌–చైనా మధ్య ఎప్పుడూ ఉద్రిక్త వాతావరణమే కనిపిస్తుంటుంది. అయితే ఇటీవల ఆ వైఖరిలో మార్పు వస్తున్నట్లు స్పష్టమవుతోంది. భారత్‌వైపు చైనా స్నేహహస్తాన్ని చాస్తోంది. ఈ క్రమంలోనే విదేశీ పర్యటకులను ఆకట్టుకునేలా.. మరీ ముఖ్యంగా తమ దేశంలో భారత పౌరుల ప్రయాణాన్ని సులభతరం చేసే దిశగా చర్యలు తీసుకుంటోంది. దానిలో భాగంగా ఏప్రిల్ 9 వరకు 85వేల వీసాలు జారీ చేసింది. ఈ మేరకు మనదేశంలోని చైనా రాయబారి జు ఫీహాంగ్ వెల్లడించారు."భారత్‌లోని చైనా ఎంబసీ, కాన్సులేట్లు ఈ ఏడాది ఏప్రిల్ 9 వరకు భారతీయులకు 85వేలకుపైగా వీసాలు జారీ చేశాయి. చైనాను సందర్శించడానికి మరింతమంది భారత స్నేహితులకు స్వాగతం. సురక్షిత, స్నేహపూర్వక, స్ఫూర్తివంతమైన చైనాను అన్వేషించండి" అని ఫీహాంగ్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. మార్చిలో కూడా ఆయన ఈ తరహా పోస్టు చేశారు. అప్పటికే 50వేల వీసాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది ప్రారంభంలో వీసా ధరలపై తగ్గింపును డ్రాగన్ మరో

మిగతా 2లో..

బిఆర్ఎస్ నేత రాకేశ్ రెడ్డికి టీజీపీఎస్సీ

## పరువు నష్టం నోటీసులు

గ్రూప్ పరీక్షలపై అసత్య ఆరోపణలపై ఆగ్రహం

హైదరాబాద్(జనంసాక్షి):బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేష్ రెడ్డికి టీజీపీఎస్సీ పరువునష్టం దావా నోటీసులు జారీ చేసింది. గ్రూప్ 1 ఫలితాల విషయంలో తమపై తప్పుడు ఆరోపణలు చేశారని ఈ వారం రోజుల్లో సమాధానం ఇచ్చి క్షమాపణలు చెప్పాలని

మిగతా 9లో..

## నేషనల్ హెరాల్డ్ కేసులో కీలక పరిణామం

సంస్థ ఆస్తుల జప్తుకు ఈడీ నోటీసులు

వార్త 2లో

## బెంగాల్లో వక్ఫ్ సవరణ చట్టం అమలుచేయం

సహా అనేక వాహనాలకు నిప్పు పెట్టారు, భద్రతా దళాలపై రాళ్లు రువ్వారు, రోడ్లపై అవరోధాలు ఏర్పాటు- చేశారు. అనేక మందిని ఆగ్రహానికి గురి చేసిన ఆ చట్టాన్ని మేము చేయలేదని గుర్తు ఉంచుకోండి. ఆ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం చేసింది. కనుక మీకు కావలసిన సమాధానానికి కేంద్ర ప్రభుత్వాన్నే అడగండి' అని సిఎం అన్నారు. 'ఈ విషయమై మా వైఖరిని మేము స్పష్టం చేశారు. మేము ఆ చట్టాన్ని సమర్థించడం లేదు. మన రాష్ట్రంలో ఆ చట్టం అమలు జరగదు. మరి అల్లర్లు దేని గురించి' అని ఆమె అన్నారు. అల్లర్లను ప్రేరేపించేవారిపై చట్టపరమైన చర్య తీసుకోనున్నట్లు మమత స్పష్టం చేశారు. కొన్ని రాజకీయ పార్టీలు రాజకీయ ప్రయోజనం కోసం మతాన్ని దుర్వినియోగం చేయజూస్తున్నారు. వారి మాటలకు లొంగకండని ఆమె అన్నారు. వక్ఫ్ చట్టం బెంగాల్‌లో అమలు చేయబోమని పునరుద్ఘాటించారు.

## బెంగాల్‌లో ఆందోళనలు హింసాత్మకం

దిగ్బంధించారు. ఈ నిరసనలు ఉద్రిక్తతలకు దారితీసిన కారణంగా ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని పోలీసులు వెల్లడించారు. ఘర్షణల్లో ఇద్దరు ప్రాణాలు కోల్పోగా.. కాల్పుల్లో మరొకరు మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఆందోళనలను అదుపు చేసేందుకు పోలీసులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. కాగా.. వక్ఫ్ చట్టం మంగళవారం నుంచి అమల్లోకి వచ్చింది. ఈ మేరకు కేంద్ర మైనారిటీ వ్యవహారాలశాఖ ఒక నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఈ నేపథ్యంలో శనివారం బెంగాల్‌లోని మాల్దా, ముర్షిదాబాద్, సౌత్ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాల్లో నిరసన కారులు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు.రాష్ట్ర పరిస్థితిపై స్పందించిన సీఎం మమతా బెనర్జీ.. వక్ఫ్ చట్టాన్ని అమలు చేయబోమని 'ఎక్స్' వేదికగా తెలిపారు. అలాంటప్పుడు ఈ ఆందోళనలు ఎందుకని ప్రశ్నించారు. రాజకీయాల కోసం అల్లర్లకు పాల్పడవద్దని కోరారు. మరోవైపు, త్రిపురలోని ఉనకోటిలో ఈ చట్టానికి వ్యతిరేకంగా ప్రజలు నిరసన ర్యాలీ నిర్వహించారు. చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని నిరసనకారులు డిమాండ్ చేశారు.కాగా వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా చేపట్టిన నిరసన ర్యాలీలు హింసాత్మకంగా మారడంతో కోల్ కతా హైకోర్టు స్పందించింది. నిరసన ర్యాలీలను అదుపులోకి తేవడంతో పాటు హింసాత్మక ఘటనలు జరగకుండా ఉండేందుకు కేంద్ర బలగాలను మోహరించాలని హైకోర్టు ఆదేశించింది. ప్రధానంగా హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్న జంగిపూర్ లో కేంద్ర బలగాలను దింపాలని ఆదేశాల్లో పేర్కొంది.

## 14 నుంచి భూభారతి షురూ..

భూ భారతిపై అవగాహన కల్పించాలని సీఎం సూచించారు. ఆయా సదస్సుల్లో ప్రజల నుంచి వచ్చే సందేహాలను నివృత్తి చేయాలన్నారు. అనంతరం రాష్ట్రంలోని ప్రతి మండలంలోనూ కలెక్టర్ల ఆధ్వర్యంలో సదస్సులు నిర్వహించాలని సీఎం ఆదేశించారు. ప్రజలు, రైతులకు అర్థమయ్యేలా, సులభమైన భాషలో పోర్టల్ ఉండాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. పోర్టల్ బలోపేతానికి ప్రజల నుంచి వచ్చే సలహాలు, సూచనలు స్వీకరిస్తూ ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. వెబ్ సైట్‌తో పాటు యాప్‌ను పటిష్టంగా నిర్వహించాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శులు వి.శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం జాయింట్ సెక్రటరీ సంగీత సత్యనారాయణ, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, రెవెన్యూ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాష్, సీసీఎల్ఏ కార్యదర్శి మకరంద్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత నిరుపేదలు, అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు

**హైదరాబాద్(జనంసాక్షి):**అత్యంత నిరుపేదలు, అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు దక్కాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇళ్లపై తన నివాసంలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. గ్రామ స్థాయిలో లబ్ధిదారుల ఎంపికలో ఇందిరమ్మ కమిటీలు జాగ్రత్త వహించాలని.. అర్హులనే ఎంపిక చేయాలని సీఎం అన్నారు. ఇందిరమ్మ కమిటీ తయారు చేసిన జాబితాను మండల అధికారులతో కూడిన (తహశీల్దార్, ఎంపీడీవో, ఇంజినీర్) బృందం క్షేత్ర స్థాయికి వెళ్లి తనిఖీ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎవరైనా అనర్హులకు ఇల్లు దక్కినట్లయితే తక్షణమే దానిని ఇందిరమ్మ కమిటీకి తెలియజేసి ఆ స్థానంలో మరో అర్హునికి ఇల్లు మంజూరు చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఎవరైనా దందాలు చేస్తున్నట్లు తెలిస్తే వెంటనే కేసులు నమోదు చేయాలన్నారు. అనర్హులు ఎవరైనా ఇల్లు దక్కించుకొని నిర్మించుకుంటే చట్టప్రకారం చర్యలు తీసుకోవడం పాటు వారు పొందిన మొత్తాన్ని వసూలు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుకు మంజూరైన ఇంటికి అతని సౌలభ్యం ఆధారంగా అదనంగా 50 శాతం మేర నిర్మించుకునే అవకాశం కల్పించాలని సీఎం అన్నారు. లబ్ధిదారుకు ఆర్థికపరమైన ఊరట లభించేందుకుగానూ సిమెంట్, స్టీల్ తక్కువ ధరలకు అందేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. సమీక్షలో రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శులు వి.శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం జాయింట్ సెక్రటరీ సంగీత సత్యనారాయణ, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనతో జీవనప్రమాణాల్లో మార్పు

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణలో పాలన మారిన కొద్ది నెలల లోపే, సామాన్య ప్రజల జీవనశైలిలో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ట్వీట్ ద్వారా ప్రకటించారు. దేశంలో అత్యధిక ద్రవ్యోల్బణం ఉన్న రాష్ట్రంగా ఉన్న తెలంగాణ, ఇప్పుడు అత్యల్ప ద్రవ్యోల్బణం కలిగిన రాష్ట్రంగా మారడం ప్రజల ప్రభుత్వ విజయానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు..

## 400 ఏకరాల భూములను కాపాడిన ఘనత మాదే

**హైదరాబాద్(జనంసాక్షి):**ప్రైవేటుపరం కాబోతున్న 400 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కాపాడిందని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. భూములపై కోర్టులో కొట్లాడి వాటిని దక్కించుకున్న ఘనత ఈ ప్రభుత్వానిదని అన్నారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఈ భూములు ప్రభుత్వానివేనని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. సర్వోన్నత న్యాయస్థానం స్పష్టంగా చెప్పినప్పటికీ కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఏఐ వీడియోలు సృష్టించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సామాజిక మాధ్యమాల్లో ఫేక్ వీడియోలు వైరల్ చేసి దుష్ప్రచారం చేశారు. హెచ్‌సీయూ భూములు, పరిసరాల్లో ఏనుగులు ఉన్నాయా? విద్యార్థులను ప్రభావితం చేసి ప్రభుత్వ పనులను అడ్డుకోవాలని చూస్తున్నారు. హైదరాబాద్‌కు పెట్టుబడులు, ఉద్యోగాలు రావొద్దని కుట్ర చేస్తున్నారు. సెబీ నిబంధనలకు అనుగుణంగానే బాండ్ల జారీ పక్రియ ఉంటుంది. ఐసీఐసీఐ నుంచి మేం ఎలాంటి లోన్లు తీసుకోలేదు.పేద ప్రజలు సన్న బియ్యం అన్నం తింటుంటే.. భారాస నాయకులు ఓర్చుకోలేకపోతున్నారని విమర్శించారు.

**సీఎం పదవిపై కీలక వ్యాఖ్యలు**

సీఎం పదవిపై మంత్రి శ్రీధర్‌బాబు కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌రెడ్డే సీఎంగా ఉంటారని, ఆయనే ఉండి తీరుతారని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం చేస్తూ రేవంత్ అవినీతిరహిత పాలన చేస్తున్నారని కితాబిచ్చారు. కాంగ్రెస్ పార్టీలో అందరూ సమర్థులేనని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ సచివాలయంలో సమీక్షనిర్వహించారంటూ వచ్చిన వార్తలను శ్రీధర్‌బాబు తోసిపుచ్చారు. ఆమె ఎలాంటి సమీక్ష నిర్వహించలేదన్నారు. " మమ్మల్ని కలవడానికే మీనాక్షి నటరాజన్ సచివాలయానికి వచ్చారు. అక్కడికి ఎవరైనా రావొచ్చు. భాజపా, భారాస నాయకులు కూడా సచివాలయానికి వస్తారు" అని శ్రీధర్‌బాబు అన్నారు.

# తమిళనాడు సర్కారు చారిత్రాత్మక నిర్ణయం

ఎలాంటి సమాధానం ఇవ్వకుండా వాటిని తనవద్దే ఉంచేసుకుంటున్నారని తమిళనాడు ప్రభుత్వం ఆరోపించిన సంగతి తెలిసిందే. దీనిపై 2023లో సుప్రీంకోర్టును ఆశ్రయించింది. బిల్లుల్ని సమ్మతించకపోవడం, పునఃపరిశీలించాలని సూచిస్తూ వెనక్కి కూడా పంపడం లేదని తెలిపింది. రెండోసారి ఆమోదించిన బిల్లుల విషయంలోను ఆయన తీరు మార లేదంటూ పిటిషన్‌లో పేర్కొంది. ఈ వ్యవహారంపై ఇటీవల సుప్రీం తీర్పు వెలువరించింది.తమిళనాడు శాసనసభ ఆమోదించిన పది బిల్లులను రాష్ట్ర గవర్నర్ ఆర్.ఎన్.రవికుమార్ తొక్కిపెట్టడం రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. ఏదైనా బిల్లును మంత్రిమండలి సలహా మేరకు రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సివస్తే అందుకు గవర్నర్ తీసుకోదగిన అత్యధిక గడువు ఒక నెల మాత్రమేనని సంచలనాత్మక తీర్పు వెలువరించింది. శాసనసభ ఆమోదించిన బిల్లులపై గవర్నర్ నిర్దిష్ట గడువులోగా చర్యలు తీసుకోవాలని మంగళవారం పేర్కొంది. "గవర్నర్ 10 బిల్లులను రాష్ట్రపతి ఆమోదం కోసం రిజర్వు చేసి పెట్టడం న్యాయ సమ్మతం కాని ఏకపక్ష చర్య. అందుకే ఆ చర్యను తోసిపుచ్చుతున్నాం" అని జస్టిస్ జె.బి.పర్దీవాలా, జస్టిస్ ఆర్.మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. పెండింగులో పెట్టిన పది బిల్లులు గవర్నర్ ఆమోదం పొందినట్టే భావించాలని స్పష్టంచేసింది. శాసనసభ ఆమోదించిన బిల్లులపై గవర్నర్ చర్యలు తీసుకోవడానికి గడువును నిర్దేశిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేయడం ఇదే ప్రథమం. ఒకవేళ మంత్రిమండలి సలహా లేకుండా గవర్నర్ బిల్లు ఆమోదాన్ని నిలిపి ఉంచాలని భావించిన పక్షంలో మూడు నెలల్లోగా అలాంటి బిల్లును శాసనసభకు తిరిగి పంపాలని సూచించింది.గవర్నర్ ఈ కాల నిర్దేశాన్ని పాటించనిపక్షంలో ఆయన చర్యపై కోర్టులు న్యాయసమీక్ష జరపవచ్చని వెల్లడించింది. మంత్రి మండలి సలహా మేరకు తప్పనిసరిగా పనిచేయడం తప్ప గవర్నర్‌కు విచక్షణాధికారాలేవీ లేవని, రాజ్యాంగంలోని 200వ అధికరణం కూడా ఇదే విషయాన్ని స్పష్టంచేస్తోందని తెలిపింది. రెండోసారి సమర్పించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం రిజర్వు చేసి ఉంచే అధికారం గవర్నర్‌కు లేదంది. సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు చరిత్రాత్మకమని తమిళనాడు సీఎం స్టాలిన్ అభివర్ణించిన సంగతి తెలిసిందే.

# గవర్నర్లు పంపిన బిల్లులను 3 నెలల్లోగా ఆమోదించాల్సిందే

ఉంచాల్సి వస్తే గవర్నర్ తీసుకోవాల్సిన అత్యధిక గడువు నెలరోజులు మాత్రమేనని తీర్పు ఇచ్చింది. 415 పేజీలతో కూడిన పూర్తి తీర్పును శుక్రవారం రాత్రి 10.54 గంటలకు సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో ఉంచారు. కాగా, గవర్నర్లు పంపే బిల్లుపై రాష్ట్రపతి మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లో కూడిన ధర్మాసం తాజాగా తీర్పునిచ్చింది. ఏదైనా జాప్యం జరిగితే రాష్ట్రపతి భవన్ అందుకు కారణాలను రాష్ట్రాలకు వివరించాలని, నిర్దేశిత గడువులోగా రాష్ట్రపతి నుంచి స్పందన లేకుండా రాష్ట్ర ప్రభుత్వాలు మాండమస్ రిట్ పిటిషన్ దాఖలు చేయవచ్చని సుప్రీంకోర్టు సూచించింది. రాజ్యాంగంలోని 200వ అధికారణ ప్రకారం మంత్రిమండలి సలహా సూచనల మేరకు గవర్నర్లు తప్పనిసరిగా వ్యవహరించాల్సి ఉంటుందని, రెండోసారి సమర్పించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం రిజర్వ్ చేసే అధికారం గవర్నర్లకు లేదని మార్చి 8న ఇచ్చిన తీర్పులో సుప్రీం ధర్మాసనం తెలిపింది. నిర్దిష గడువులోగా గవర్నర్ చర్య తీసుకోకుంటే గవర్నర్ చర్య జ్యుడిషియల్ స్క్రూటినీని ఎదుర్కోవలిసి వస్తుందని హెచ్చరించింది. కాగా, గవర్నర్ తొక్కిపెట్టిన 10 బిల్లులకు సుప్రీంకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పది చట్టాలను నోటిఫై చేసింది. ఇందుకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. రాష్ట్రపతి, గవర్నర్ ఆమోదం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం 10 చట్టాలను నోటిఫై చేయడం రాజ్యంగ చరిత్రలో ఇదే మొదటిసారి. శాసన సభ ఆమోదించిన బిల్లులను గవర్నర్ సమ్మతించకపోవడం, పునఃపరిశీలనకు కూడా పంపకపోవడంపై తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించగా, గవర్నర్ తీరును అత్యున్నత న్యాయస్థానం తప్పుపడుతూ ఆ 10 బిల్లులకు మార్చి 8న క్లియరెన్స్ ఇచ్చింది. ఈ క్రమంలో దేశ చరిత్రలో తొలిసారి రాష్ట్రపతి, గవర్నర్ అనుమతి లేకుండా 10 బిల్లులు ఆమోదం పొందాయి. తమిళనాడుకు చెందిన పెండింగ్ బిల్లులు ఆమోదించినట్లుగా ఇటీవల దేశ సర్వోన్నత న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించింది. తాజాగా తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రపతి, గవర్నర్ ఆమెదం లేకుండానే 10 చట్టాలను నోటిఫై చేసింది. ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. రాజ్యాంగ చరిత్రలో ఇలా జరగడం ఇదే తొలిసారి. అసెంబ్లీ ఆమోదం తెలిపిన బిల్లులను గవర్నర్ తన దగ్గరే ఉంచుకున్నారని.. దీనికి ఎలాంటి సమాధానం ఇవ్వలేదని ఆరోపిస్తూ స్టాలిన్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. వెనక్కి పంపిన బిల్లులను తిరిగి పంపితే.. రెండోసారి ఆమోదించి పంపినా ఆమోదం తెల్పలేదని పేర్కొంది. దీంతో సుప్రీం ధర్మాసనం.. ఆ బిల్లులు ఆమోదించినట్లుగా పేర్కొంది. ఈ సందర్భంగా గవర్నర్ తీరును తీవ్రంగా తప్పుపట్టింది. బిల్లులు ఆమోదించకుండా ఎందుకు తొక్కిపెట్టారని నిలదీసింది. సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు చరిత్రాత్మకమని తమిళనాడు సీఎం స్టాలిన్ అభివర్ణించిన సంగతి తెలిసిందే.

## ఇంతలోనే ఎంతో మార్పు

ఏడాది పొడిగించిన సంగతి తెలిసిందే. 2025 డిసెంబరు 31 వరకు వీసా ఫీజుల తగ్గింపు కొనసాగుతుందని వెల్లడించింది. చైనాను సందర్శించే విదేశీయుల ప్రయాణ విధానాలను క్రమబద్ధీకరించడం కోసం ఈ చర్యలు చేపట్టామని దౌత్య కార్యాలయం అప్పట్లో వెల్లడించింది. గతేడాది ఈ వీసా ధరలను తగ్గించారు. అప్పటినుంచి సింగిల్ ఎంట్రీ వీసాలకు రూ.2,900, డబుల్ ఎంట్రీ వీసాలకు రూ.4,400 వసూలుచేస్తున్నారు. ఆరు నెలల గడువు ఉండే మల్టిపుల్ ఎంట్రీ వీసాకు రూ.5900, సంవత్సరం, అంతకంటే పైబడి గడువు ఉండే మల్టీ ఎంట్రీ వీసా రూ.8,800 చెల్లించాల్సి ఉంటుంది. గత అక్టోబర్ నుంచి చైనా నుంచి సానుకూల వైఖరి కనిపిస్తోంది. దీని ప్రకారం.. 2020 నాటి యథాస్థితి ఎల్‌ఏసీ వెంబడి ఇక కొనసాగనుంది. ఇరు దేశాల సైనికులు 2020లో గస్తీ నిర్వహించిన పెట్రోలింగ్ పాయింట్లకు ఇక స్వేచ్ఛగా వెళ్లొచ్చు. ఇటీవల భారత ఆర్థిక వృద్ధి అమోఘం అంటూ చైనా కాన్సుల్ జనరల్ జువీ కొనియాడిన సంగతి తెలిసిందే. హిందీ చినీ భాయ్ భాయ్' అంటూ భారత్ సాధించిన విజయాలను ప్రస్తావించారు. ఇక అమెరికా ప్రతీకార సుంకాల వేళ అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ భారత్‌కు స్నేహహస్తం చాచారు. భారత్‌తో కలిసి ఉమ్మడి భవిష్యత్తు లక్ష్యంగా పనిచేసే సమాజాన్ని నిర్మించాలని ఆశిస్తున్నట్టు చెప్పారు.

## జమిలి ఎన్నికలతో ప్రాంతీయ పార్టీలకు ఇబ్బందిలేదు

జరపడం కష్టం కాదని చెప్పారు. కొన్ని పార్టీలు దీన్ని వ్యతిరేకించడంలో రాజకీయ కోణం తప్ప మరేమీ లేదని పేర్కొన్నారు.జమిలి ద్వారా ఎన్నికల ఖర్చు ఆదా అవుతుందన్నారు. అధికారం పోతే కొన్ని పార్టీలు తట్టుకోలేకపోతున్నాయని, సంయమనం కోల్పోతున్నాయని ఎద్దేవా చేశారు. పార్టీ ఫిరాయింపులు ప్రజాస్వామ్యానికి చేటు అని పేర్కొన్నారు. పార్టీ మారే నేతలు పదవికి రాజీనామా చేయాలనే నిబంధన రావాలని వెంకయ్యనాయుడు సూచించారు.

## దేశంలో ఉగ్రదాడులకు కుట్ర

సృష్టిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నా.. దీని వెనుక కుట్ర దాగి ఉన్నట్లు-గా గవర్నర్ ఆనంద్ బోస్ అనుమానం వ్యక్తం చేశారు. దీంతో ఇప్పటికే పోలీసులను, రాష్ట్ర ప్రభుత్వాన్ని అలర్ట్ చేశారు. ఉగ్రవాదులు నదీమార్గాల ద్వారా దేశంలోకి చొరబడ వచ్చని నిఘా వర్గాలు తెలిపాయి. ముంబై దాడుల నిందితుడు తహవూర్ రాణాను అమెరికా నుంచి ఢిల్లీకి తీసుకొచ్చాక.. నిఘా వర్గాలు హెచ్చరిక చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## హెచ్‌సీయూ భూములను అమ్మొద్దు

ఎవరు కొనుగోలు చేసినా మూడేళ్ల తర్వాత తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సెంటు భూమిని సైతం వదలబోమన్నారు. ఈ యేడాది బిఆర్ఎస్కు అత్యంత కీలకమని మే నుంచి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడతామన్నారు. ఇదంతా ఆన్లైన్ యాప్లోనే జరుగుతుందని తమ పార్టీకి 60 లక్షల సభ్యత్వం ఉందన్నారు. నెల రోజుల క్రితమే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు అనుమతి కోరితే ఇప్పటి వరకు ఇవ్వలేదని, హైకోర్టును సంప్రదిస్తే 21న గడువు ఇవ్వడం జరిగిందన్నారు. తాము రాష్ట్ర ప్రభుత్వంపై యుద్ధమేం ప్రకటించడం లేదని, కేవలం 25 ఏళ్లు పూర్తయిన సందర్బంగా రజతోత్సవ సభ నిర్వహిస్తున్నామన్నారు. ఆర్టీసీకి 300 బస్సులు కావాలని రూ.10 కోట్లు చెల్లించామన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో సంస్థాగత నిర్మాణం చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కాళేశ్వరంలో 370 పిల్లర్లతో ఒక పిల్లర్ పర్రె పెడితే కాళేశ్వరం కొట్టుకుపోయిందని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు రాజకీయం చేసిందన్నారు. మరమ్మత్తులు చేసేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ ప్రభుత్వం సంసిద్ధంగా లేదన్నారు. మండు టెండల్లో మత్తడులు దుంకిస్తే ప్రభుత్వం ప్రస్తుతం 28 లక్షల క్యూసెక్కుల నీటిని సముద్రం పాలు చేస్తోందని దుయ్యబట్టారు. మిడ్మానేరు, ఎల్ఎండిలో 7 టిఎంసిల నీరు మాత్రమే ఉందని, కింది పంటలకు సాగునీరు ఎలా చేరుతుందని ప్రశ్నించారు. 500 మంది రైతులు ఆత్మహ త్యలు చేసుకుంటే ఇప్పటికి ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. సింకిశాల ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. ఎస్ఎల్ఎస్‌బిసిలో 8 మంది చనిపోయి ఇప్పటి వరకు ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. పిసిసి అధ్యక్షుడు, మంత్రులకు మధ్య సమన్వయమే లేదని మాటలకు, చేతలకు పొంతనే ఉండడం లేదన్నారు.

## బిఆర్ఎస్ నేత రాకేశ్ రెడ్డికి టీజీపీఎస్సీ పరువు నష్టం నోటీసులు

టీ-జీపీఎస్సీ డిమాండ్ చేసింది. వారం రోజుల్లో సమాధానం చెప్పకపోతే పరువునష్టం కేసులు, ఇతర క్రిమినల్ కేసులు బుక్ చేస్తామని హెచ్చరించింది. తదుపరి టీ-జీపీఎస్సీపై రాకేష్ రెడ్డి ఎటువంటి ఆరోపణలు చేయొద్దని, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టద్దని ఆంక్షలు విధించింది. గ్రూప్ 1 మెయిన్స్‌లోని అన్ని పేపర్లను రీ వాల్యుయేషన్ చేయాలని, వాల్యుయేషన్‌లో జరిగిన తప్పిదాలను ప్రభుత్వం సరిద్దాలని రాకేష్ రెడ్డి ఇటీవల మీడియా సమావేశంలో డిమాండ్ చేశారు. గ్రూప్ 1లో తెలుగు మీడియం అభ్యర్థులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. గ్రూప్ - 1 మెయిన్స్ రాసిన వారిలో 40 శాతం తెలుగు మీడియం అభ్యర్థులు ఉన్నారని.. కానీ వారిలో ఒక్కరు కూడా టాప్ ర్యాంకులో రాలేదని తెలిపారు. ఈ మెయిన్స్ పరీక్షలను 45 కేంద్రాల్లో నిర్వహిస్తే కేవలం రెండు కేంద్రాల్లోనే 72 మంది ఎలా ట్యాప్ ర్యాంక్‌లో నిలిచారో టీ-జీపీఎస్సీ చెప్పాలన్నారు. టీ-జీపీఎస్సీ ద్వారా తెలుగు మీడియంను చిన్న చూపు చూస్తున్నారని విమర్శించారు.18, 19వ కేంద్రాల్లో అవకతవలకు జరిగాయనే అనుమానం ఉందన్నారు. ఏపీపీఎస్సీలో 6 వేల పేపర్లను దిద్దేందుకు 40 రోజుల సమయం తీసుకుంటే.. ఇప్పుడు 20 వేల పేపర్లను అతి తక్కువ సమయంలో ఎలా దిద్దారని ప్రశ్నించారు. గ్రూప్ పరీక్షల నిర్వహణే తప్పుల తడక అంటూ రాకేష్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ వ్యాఖ్యలపై టీ-జీపీఎస్సీ సీరియస్ అయ్యింది. తప్పుడు ఆరోపణలపై సమాధానం చెప్పాల్సిందే అంటూ రాకేష్ రెడ్డికి టీ-జీపీఎస్సీ పరువునష్టం దావా నోటీ-సులు జారీ చేసింది. మేరకు నోటీసులు ఇచ్చింది.

## 'అణు' చర్చలు షురూ..

మరిన్ని చర్చలు నిర్వహించనున్నట్లు ఇరాన్ అధికారిక మీడియా వెల్లడించింది. ఒమన్ విదేశాంగ మంత్రి సమక్షంలో అమెరికా ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్, ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చిలు క్లుప్తంగా మాట్లాడుకున్నారని తెలిపింది. దశాబ్దాలుగా వివాదాలు కొనసాగుతున్న వేళ.. ఇరుదేశాల ప్రతినిధుల మధ్య ప్రత్యక్ష సంభాషణను ఇది సూచిస్తోంది.ఒమన్ స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రారంభమైన చర్చలు.. సాయంత్రం 5.50 వరకు కొనసాగినట్లు సమాచారం. పరోక్ష చర్చలు ప్రారంభమైనట్లు ఇరాన్ విదేశాంగశాఖ అధికార ప్రతినిధి ఇస్మాయిల్ బఘేయి ధ్రువీకరించారు. తమ దేశ ప్రయోజనాలు కాపాడుకోవడమే అత్యంత ముఖ్యమన్నారు. ఇదిలా ఉండగా.. న్యూక్లియర్ డీల్‌ను అంగీకరించకపోతే సైనిక చర్యకు దిగుతామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల స్పష్టం చేసిన విషయం తెలిసిందే. అదే జరిగితే ఎదురుదాడులకు వెనకాడబోమని ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీ సైతం తెలిపారు.ట్రంప్ మొదటిసారి అధికారంలో ఉన్నప్పుడు ఇరాన్‌తో సంబంధాలు అంతంతమాత్రంగానే సాగాయి. ఆయన అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే 2018లో అణుఒప్పందం నుంచి అగ్రరాజ్యం వైదొలిగింది. టెహ్రాన్‌పై ఆంక్షలు విధించింది. అప్పటినుంచి ఎన్నో ఏళ్లుగా పరోక్ష చర్చలు విఫలమయ్యాయి.

# 400 ఏకరాల భూములను కాపాడిన ఘనత మాదే

హైదరాబాద్‌కు పెట్టుబడులు, ఉద్యోగాలు రావొద్దని కుట్ర చేస్తున్నారు. సెబీ నిబంధనలకు అనుగుణంగానే బాండ్ల జారీ పక్రియ ఉంటుంది. ఐసీఐసీఐ నుంచి మేం ఎలాంటి లోన్లు తీసుకోలేదు. కంచ గచ్చిబౌలి భూములపై ఎలాంటి వివాదాలు లేవు. రాష్ట్ర ప్రజల సంక్షేమ కార్యక్రమాల కోసమే నిధులు సేకరిస్తున్నాం అని శ్రీధర్‌బాబు తెలిపారు. ఇదిలావుంటే కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ చేసిన ఆరోపణలను భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి ఖండించారు. కేటీ-ఆర్ నోటికొచ్చినట్లు-గా మాట్లాడి ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఆయన మాటల్లో ఏమాత్రం వాస్తవం లేదన్నారు. టీ-జీఐఐసీకి ఐసీఐసీఐ బ్యాంకు రుణం ఇచ్చినట్లు- కేటీఆర్ చెప్పడంలో వాస్తవం లేదన్నారు. టీ-జీఐఐసీ ఫేస్ వాల్యూ చూసి 27 కంపెనీలు బాండ్లు కొనుగోలు చేశాయని, తద్వారా వచ్చిన డబ్బులే ఐసీఐసీఐ బ్యాంక్ ద్వారా టీ-జీఐఐసీలో పడ్డాయని వివరించారు. ఐసీఐసీఐ బ్యాంకు రుణంపై కేటీ-ఆర్ చేసిన వ్యాఖ్యలతో.. కంచ గచ్చిబౌలి భూములు.. హెచ్‌సీయూ, అటవీ శాఖవి కాదని తేలిపోయిందని కిరణ్‌కుమార్ అన్నారు. పేద ప్రజలు సన్న బియ్యం అన్నం తింటుంటే.. భారాస నాయకులు ఓర్చుకోలేకపోతున్నారని విమర్శించారు.కాగా

సీఎం పదవిపై మంత్రి శ్రీధర్‌బాబు కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్‌రెడ్డే సీఎంగా ఉంటారని, ఆయనే ఉండి తీరుతారని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం చేస్తూ రేవంత్ అవినీతిరహిత పాలన చేస్తున్నారని కితాబిచ్చారు. కాంగ్రెస్ పార్టీలో అందరూ సమర్థులేనని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ సచివాలయంలో సమీక్షనిర్వహించారంటూ వచ్చిన వార్తలను శ్రీధర్‌బాబు తోసిపుచ్చారు. ఆమె ఎలాంటి సమీక్ష నిర్వహించలేదన్నారు. " మమ్మల్ని కలవడానికే మీనాక్షి నటరాజన్ సచివాలయానికి వచ్చారు. అక్కడికి ఎవరైనా రావొచ్చు. భాజపా, భారాస నాయకులు కూడా సచివాలయానికి వస్తారు" అని శ్రీధర్‌బాబు అన్నారు.

## పద్మశ్రీ వనజీవి రామయ్య ఇకలేరు



రామయ్య స్వస్థలం ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామం. జీవి తమంతా మొక్కలు నాటి పెంచారు. కోటికిపైగా మొక్కలు నాటి సరి కొత్త చరిత్ర సృష్టించారు. వృక్షో రక్షతి రక్షితః అంటూ నిత్యం ప్రచారంచేసిన ఆయన రోడ్ల పక్కన, పాఠశాలలు, దవాఖానలు, దేవాలయాల్లో మొక్కలు నాటారు. రామయ్య సేవలకుగాను 2017లో కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీతో సత్కరించింది. రామయ్యకు భార్య, ముగ్గురు కొడుకులు, ఒక కూతురు ఉన్నారు. కాగా ఇద్దరు కుమారులు ఇప్పటికే వివిధ కారణాలతో చనిపోయారు. రామయ్య మృతితో ప్రకృతి ప్రేమికులు శోక సంద్రంలో మునిగిపోయారు. రామయ్యను కడసారి చూడటానికి జనం భారీగా తరలి వచ్చారు. బీఆర్ఎస్ మాజీ ఎంపీ సంతోష్, సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క సహా పలువురు రాజకీయ నేతలు రామయ్య మృతిపట్ల సంతాపం తెలిపారు. 1937, జూలై 1న దరిపెల్లి లాలయ్య, పుల్లమ్మ దంపతులకు రామయ్య జన్మించారు. ఆయన ఇంటిపేరు దరిపల్లి రామయ్య అయినప్పటికీ వనజీవిగా మార్చుకున్నారు. ఆయనను చెట్ల రామయ్య అనికూడా పిలుస్తారు. 50 ఏండ్లుగా అలుపెరగకుండా విత్తనాలు చల్లుతూ మొక్కలు పెంచేందుకు ప్రయత్నించారు. వేసవిలో విత్తనాలు సేకరించి తొలకరి రాగానే వాటిని ఆయా ప్రాంతాల్లో చల్లుతుండేవారు. ఇలా 120 రకాల మొక్కల చరిత్రను అలవోకగా చెప్పగలరు వనజీవి. మూడు కోట్ల మొక్కలు నాటాలన్నదే తన లక్ష్యమని వనజీవి రామయ్య చెప్తుండేవారు. తెలంగాణ ప్రభుత్వం ఆరో తరగతి సాంఘీకశాస్త్రంలో వనజీవి గురించి పాఠ్యాంశంగా చేర్చింది. అదేవిధంగా మహారాష్ట్ర ప్రభుత్వం అక్కడి తెలుగు విద్యార్థుల కోసం 9వ తరగతి తెలుగు పుస్తకంలో రామయ్య జీవితం పాఠ్యాంశంగా బోధిస్తున్నది.రామయ్యకు భార్య జానమ్మ, నలుగురు సంతానం. ఓవైపు కుటుంబ భారాన్ని మోస్తూనే.. నాలుగు దశాబ్దాలకు పైగా మొక్కలు నాటుతూ వచ్చారు. మనుమళ్లు, మనుమరాళ్లకు కూడా ఆయన చెట్ల పేర్లే పెట్టారు. ఒకామె పేరు చందనపుష్ప, ఇంకో మనుమరాలు హరిత లావణ్య. కుబంధపుష్ప అని ఇంకో పాపకు పెట్టాడు. మరో మనవరాలికి వనశ్రీ అని నామకరణం చేశారు. కోటికిపైగా మొక్కలను నాటి ట్రీ మ్యాన్ ఆఫ్ ఇండియాగా గుర్తింపు పొందిన రామయ్య సేవలకుగాను పలు సంస్థలు అవార్డులతో సత్కరించాయి. 2005లో సెంటర్‌ఫర్ మీడియా సర్వీసెస్ సంస్థ నుంచి మనమిత్ర అవార్డులో ఇచ్చింది. యూనివర్సల్ గ్లోబల్ పీస్ అనే అంతర్జాతీయ సంస్థ ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రధానం చేసింది. 1995లో భారత ప్రభుత్వం నుంచి వనసేవా అవార్డు లభించింది.

**ప్రకృతి లేనిదే మనుగడ లేదని బలంగా నమ్మిన వ్యక్తి.. : సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్(జనంసాక్షి):**వనజీవి రామయ్య మృతికి పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. ఆయన మరణ వార్త తెలుసుకుని తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఆయన మృతి పట్ల తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ప్రకృతి లేనిదే మనుగడ లేదని బలంగా నమ్మిన వ్యక్తి ఆయన అని చెప్పారు. వ్యక్తిగా మొక్కలు నాటి సమాజాన్నే ప్రభావితం చేసిన వ్యక్తి రామయ్య అన్నారు. ఆయన మరణం సమాజానికి తీరని లోటు- అని పేర్కొన్నారు. రామయ్య సూచించిన మార్గం నేటి యువతకు ఆదర్శమన్నారు. వనజీవి రామయ్య మరణం పట్ల భారాస అధినేత కేసీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. పచ్చదనం పరిరక్షణ కోసం వనజీవి చేసిన కృషిని స్మరించారు. ఆయన మరణంతో తెలంగాణ ఒక ప్రపంచ పర్యావరణవేత్తను కోల్పోయిందన్నారు. పర్యావరణం కోసం ఆయన చేసిన త్యాగం అసమాన్యమైనదని వివరించారు. హరితహారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఆయన అందించిన సహకారం గొప్పదన్నారు. రామయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.రామయ్య మరణ వార్త తెలిసి తీవ్ర విచారానికి లోనైనట్లు ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. పచ్చదనం ప్రాధాన్యత చెప్పిన రామయ్య నేటితరానికి ఆదర్శమని చెప్పారు. ఆయన మరణం పర్యావరణ పరిరక్షణ ఉద్యమానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటు-న్నట్లు చెప్పారు. వనజీవి రామయ్య మరణం బాధాకరమని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. వృక్షో రక్షతి రక్షితః అనే సందేశమే ఆయన జీవిత సారాంశమని పేర్కొన్నారు. చెట్ల ఆవశ్యకత చెప్పిన రామయ్యే నిజమైన పర్యావరణ యోధుడని పేర్కొన్నారు. వనజీవి రామయ్య చూపిన మార్గం భావితరాలకు ప్రేరణ అని వివరించారు. పర్యావరణం కోసం జీఇతాంతం తపించిన వ్యక్తి వనజీవి రామయ్య అని ఎపి డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. ఆయన మరణం వృక్షరక్షణకు పాటుపడుతున్న వారికి తీరని లోటన్నారు. పెద్దగా చదువుకోకున్నా ప్రకృతిని ఆస్వాదించి, పరిరక్షించేందుకు చూపిన మార్గం అనుసరణీయమని అన్నారు. మనమంతా మొక్కలు నాటుతూ ముందుకు సాగడమే ఆయనకు అందించే నివాళి అని పవన్ కళ్యాణ్ తన సంతాప సందేశంలో పేర్కొన్నారు.

**వనజీవి రామయ్య మృతికి కెసిఆర్, భట్టి, పొంగులేటి సంతాపం**

ప్రముఖ సామాజిక కార్యకర్త, పద్మశ్రీ వనజీవి రామయ్య మృతిపట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రి పొంగులేటి,బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు, పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తంచేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. పర్యావరణ పరిరక్షణే ప్రాణంగా బతికిన పద్మశ్రీ వనజీవి రామయ్య మృతిపట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విచారం వ్యక్తం చేస్తూ, సంతాపం ప్రకటించారు. వృక్షో రక్షతి రక్షితః అనే నినాదాన్ని తన శరీరంలో భాగం చేసుకుని, కోటికి పైగా మొక్కలను నాటి, ప్రపంచానికి పచ్చదనం ప్రాముఖ్యతను ప్రచారం చేసిన వనజీవి రామయ్య లక్ష్యం మహోన్నత మైనదని అన్నారు. మొక్కల పెంపకం కోసం వనజీవిగా మారిన దర్పల్లి రామయ్య జీవితం రేపటి తరాలకు ఆదర్శనీయమని కొనియాడారు. ప్రపంచ పర్యావరణం కోసం సాగిన మానవ కృషిలో వనజీవిగా ఆయన చేసిన త్యాగం అసమాన్యమైనదని కేసీఆర్ అన్నారు. అడవులు, పచ్చదనం అభివృద్ధి దిశగా నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన.. తెలంగాణకు హరితహారం ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు దర్పల్లి రామయ్య అందించిన సహకారం గొప్పదని గుర్తు చేసుకున్నారు.

## ఫిరాయింపుల బాగతం బీఆర్ఎస్‌దే

- ఫిరాయించిన వారికి మంత్రిపదవులు కట్టబెట్టారు
- పల్లా రాజేద్వర రెడ్డి అనవసర వాగుడు మానాలి
- ఘాటుగా విమర్శలు గుప్పించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**జనగామ, ఏప్రిల్12 (జనంసాక్షి) :** పార్టీ ఫిరాయింపులు జరిగింది బిఆర్ఎస్ హయాంలో అని మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. 10ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో 36మంది ఎమ్మెల్యేలు పార్టీ మారి బిఆర్ఎస్ లో చేరారు.. ఈ విషయం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి తెలియదా.. వేరే పార్టీలో గెలుచిన ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు కట్టబెట్టింది నిజం కాదా.. పార్టీ ఫిరయింపులను ప్రోత్సహించిందే బీఆరఎస్ పార్టీ.. మీకు ఒక చట్టం వేరేవాళ్లకు ఒక చట్టమా..అని ప్రశ్నించారు. జనగామ జిల్లా కేంద్రంలోఎమ్మెల్యే కడియం శ్రీహరి మిడియా సమావేశంలో మాట్లాడుతూ పల్లా రాజేశ్వర్ రెడ్డి నాపై ఆధారాలు లేని ఆరోపణలు చేసి ప్రజల్లో నా పలుకుబడి గుర్తింపును దెబ్బతీయాలని ప్రయత్నం చేస్తుండు.. పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆరోపణలను, విమర్శలను తీవ్రంగా ఖండిస్తున్నాను.. పదే పదే పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యే పదవీకి రాజీనామా చేయాలి అంటున్నాడు.. ప్రస్తుతం ఈ విషయం కోర్టులో ఉంది, సుప్రీం కోర్టు తీర్పుకు కట్టుబడి ఉంటానని అన్నారు. రాజీనామా కోరే నైతిక హక్కు బీఆర్ఎస్ పార్టీకి లేదు.. డాక్టర్ కడియం కావ్య కు బీ ఫామ్ ఇచ్చి ఎన్నికల ఖర్చుకు నిధులు ఇచ్చామని అంటున్నారు.. ఇది నిజమని నిరూపిస్తే మా పదవులకు రాజీనామా చేయడానికి మేము సిద్ధం.. నిరూపించలేకపోతే నువ్వు రాజీనామా చేస్తావా.. 800కోట్ల అభివృద్ధి పనుల వివరాలను మీడియా ముందు ఉంచాను.. ఆ పనులకు సంబందించిన జీవోలు మీ ముందు ఉన్నాయి.. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు.. కడియం శ్రీహరి, కడియం శ్రీహరి కుటుంబ సభ్యులు దేవునూర్ గుట్టలలో 2వేల ఎకరాలను ఆక్రమించుకున్నాడు అన్నారు.. రెండు రోజులు బినామీ పేర్లతో 50ఎకరాలు పట్టా చేయించుకున్నాడు అన్నారు.. దేవునూర్ అటవీ భూములలో ఒక గుంట భూమి కబ్జా చేసిన, నా రాజకీయ జీవితంలో ఒక ఎకరం బినామి పేరుతొ పట్టా చేయించినట్లు నిరూపిస్తే నీ ఇంట్లో గులాం గిరి చేస్తా.. లేకపోతే నువ్వు నా ఇంట్లో గులాంగిరి చేయాలి.. దీనిపై ఆ వెధవ ఇంతవరకు స్పందించలేదు.. చీము నెత్తురు ఉంటే నా సవాల్ ను స్వీకరించాలి.. దమ్ముంటే అభివృద్ధి లో పోటీపడదాం.. నా ఎజెండా అంతా నియోజకవర్గ అభివృద్ధి మాత్రమే.. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చూస్తా.. ప్రజల ప్రేమనే నా ఆస్తి.. నీలాగా నేను హైదరాబాద్ లో ఉంటూ గెస్ట్ లాగా వచ్చి పోను.. ఇప్పటికై–నా నిరూపించలేకపోతే నువ్వు ఒక వెధవవని నిన్ను వదిలేస్తానంటూ కడియం శ్రీహరి తీవ్ర విమర్శలు గుప్పించారు.

## ప్రభుత్వ దవాఖానల్లో సౌకర్యాలు కల్పించండి

- వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ
- ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్



**హైదరాబాద్, ఏప్రిల్ 12 (జనంసాక్షి) :** ప్రభుత్వ దవాఖాన్లలో తాగు నీటి సౌకర్యం, అవసరమైన చోట ఫ్యాన్లు, కూలర్ల ఏర్పాటు, అగ్ని ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు, వడ దెబ్బ బాధితులకు చికిత్స అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు, ఇతర అంశాలపై ఉన్నతాధికారులతో ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ హాస్పిటల్స్‌లో అవుట్ పేషెంట్లు, ఇన్ పేషెంట్లు, వారి అటెండెంట్లకు, హాస్పిటల్ సిబ్బందికి తాగు నీరు అందుబాటులో ఉంచాలని ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. పెద్ద హాస్పిటల్స్‌లో ప్రతి బ్లాక్‌లో, ప్రతి ఫ్లోర్‌లో డ్రింకింగ్ వాటర్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. హాస్పిటల్ ఆవరణలో అవసరమైన చోట చలివేంద్రాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నందున ఉక్కపోత సమస్య ఎక్కువ అవుతున్నదని, ఈ నేపథ్యంలో అవుట్ పేషెంట్లకు, ఇన్‌పేషెంట్లకు, హాస్పిటల్ సిబ్బందికి, డాక్టర్లకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలన్నారు. అవసరమైన చోట ఫ్యాన్లు, కూలర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఐసీయూలు, అవసరమైన ఇతర వార్డుల్లో ఏసీలు సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఫ్యాన్లు, ఏసీలు, కూలర్లు రిపేర్ ఉంటే వెంటనే చేయించాలని ఆదేశించారు. అవసరమైతే దాతల సహకారం తీసుకోవాలన్నారు. వేసవిలో అగ్ని ప్రమాదాలు జరిగే ముప్పు ఎక్కువగా ఉంటుందని అధికారులను మంత్రి అప్రమత్తం చేశారు. అన్ని హాస్పిటల్స్‌లో అగ్ని ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. షార్ట్ సర్క్యూట్ వల్లే అగ్ని ప్రమాదాలకు ఆస్కారం ఉంటుందని, ఈ నేపథ్యంలో అన్ని హాస్పిటల్స్‌లో పవర్ కేబుల్స్‌ను వెంటనే చెక్ చేయించాలని మంత్రి ఆదేశించారు. అవసరమైన చోట పాత వైర్ల స్థానంలో, కొత్త వైరింగ్ చేయించాలని సూచించారు. హాస్పిటళ్ల లోపల, బయట గుట్కా నమలడం, స్మోకింగ్, డ్రింకింగ్ వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించొద్దని మంత్రి ఆదేశించారు. ప్రతీ ఆస్పత్రిలో ఫైర్ అలార్మ్, స్మోక్ డిటెక్టర్స్ ఉన్నాయా లేవా అనేది పరిశీలించాలన్నారు. మంటలను ఆర్పే యంత్రాలు సరిపడా ఉన్నాయో, లేవో? చూడాలని.. వాటి తుది గడువు తేదీలను సైతం చెక్ చేయాలని ఆదేశించారు. మంటలు ఆర్పే యంత్రాల వినియోగంపై ఆస్పత్రి సిబ్బంది, సెక్యూరిటీకి శిక్షణ ఇవ్వాలని ఉన్నతాధికారులకు మంత్రి సూచించారు. ఫైర్ సేఫ్టీ, షార్ట్ సర్క్యూట్‌కు సంబంధించి చేయాల్సిన, చేయకూడని పనుల గురించి సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. సమీపంలోని ఫైర్ స్టేషన్ అధికారులతో, ఆస్పత్రి అధికారులు సమన్వయం చేసుకోవాలని, ఫైర్ సేఫ్టీ మాక్‌డ్రిల్స్ నిర్వహించాలని అధికారులకు సూచించారు. వడ దెబ్బ నివారణ కోసం తీసుకుంటున్న చర్యలపై మంత్రి ఆరా తీశారు. వడ దెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. హాస్పిటల్స్, బస్ స్టాండ్లు, ఇతర రద్దీ ప్రాంతాలను ఎంపిక చేసుకుని అవేర్‌నెస్ ప్రోగ్రామ్స్ నిర్వహించాలన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించేందుకు అవసరమైన కంటెంట్‌ను రూపొందించి, ప్రజలకు చేరవేయాలన్నారు. ప్రతి సంవత్సరం ఉపాధి హామి కూలీలు, వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు, కార్మికులు వడ దెబ్బ బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని, వారిని దృష్టిలో పెట్టుకుని అవగాహన కార్యక్రమాలు రూపొందించుకోవాలన్నారు. పట్టణాల్లో ఆటోడ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు, డెలివరీ బాయ్స్‌కు వడ దెబ్బపై అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. వడ దెబ్బ బాధితులకు తక్షణమే చికిత్స అందించేందుకు, అన్ని హాస్పిటల్స్‌లో ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, అవసరమైన మెడిసిన్, ఓఆర్ఎస్ వంటివి అందుబాటులో ఉంచుకోవాలని ఉన్నతాధికారులకు సూచించారు. అవసరమైతే, వడ దెబ్బ బాధితుల కోసం హెల్ప్ లైన్ నంబర్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. వేసవి కాలంలో గాలిదుమారాలు, ఈదురు గాలులు, అకాల వర్షాల వలన విద్యుత్ సరఫరాలో ఆటంకం ఏర్పడే ప్రమాదం ఉంటుందని, ఇలాంటి సమయాల్లో పేషెంట్లకు ఇబ్బంది కలగకుండా వెంటనే జనరేటర్లు ఆన్ అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. దాదాపు అన్ని హాస్పిటల్స్‌లో జనరేటర్లు ఉన్నాయని అధికారులు మంత్రికి తెలిపారు. అయితే, వెంటనే వాటి పనితీరును పరిశీలించాలని, అవసరమైన చోట రిపేర్లు, మెయింటనన్స్ చేయించాలని మంత్రి ఆదేశించారు. ఎండలు ముదురుతున్నందున అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు మంత్రి పిలుపునిచ్చారు. పిల్లలు, వృద్దులు, గర్భిణుల విషయంలో కుటుంబ సభ్యులు మరింత అప్రమత్తంగా ఉండాలని, వారిని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. బయటకు వెళ్లినప్పుడు ఎండదెబ్బ బారిన పడకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగు నీరు తప్పనిసరిగా వెంట తీసుకెళ్లాలని, ఎక్కువసేపు ఎండలో ఉండకూడదని సూచించారు. ఒకవేళ ఏదైనా ఇబ్బంది కలిగితే తక్షణమే సమీపంలోని ప్రభుత్వ దవాఖానకు వెళ్లాలన్నారు. తమ చుట్టూ ఉన్నవారిలో ఎవరికైనా వడ దెబ్బ తగిలితే, వెంటనే సమీపంలోని హాస్పిటల్‌కు బాధితున్ని తరలించాలని, 108 అంబులెన్స్‌కు సమాచారం చేరవేయాలని మంత్రి ప్రజలను కోరారు.

## నల్లగొండ పట్టణంలో వ్యక్తి దారుణ హత్య

**నల్లగొండ, ఏప్రిల్12 (జనంసాక్షి) :** నల్లగొండ జిల్లా కేంద్రంలో గురువారం రాత్రి దారుణ హత్య జరిగింది. టూ టౌన్ పోలీస్ స్టేషన్ పక్కనే గుర్తుతెలియని దుండగులు వేటకొడవళ్లతో ఓ వ్యక్తిని నరికి చంపేశారు. రామగిరి ప్రాంతంలోని గీతాంజలి కాంప్లెక్స్‌లో సురేశ్ (37) మణికంఠ లేజర్ కలర్ ల్యాబ్‌ను నిర్వహిస్తున్నారు. రాత్రి సమయంలో సురేష్ ల్యాబ్‌లో ఉండగా, గుర్తు తెలియని దుండగులు మాస్కులతో వచ్చి వేట కత్తులతో ఒక్కసారిగా దాడిచేశారు. గుండెలో, మెడపై దారుణంగా నరికారు. తప్పించుకునే ప్రయత్నం చేసినా దుండగులు వదిలిపెట్టలేదు. దీంతో ఘటనా స్థలంలోని ఆయన మృతిచెందారు. కుటుంబ కలహాలా, పాత కక్షలు ఏమైనా ఉన్నాయా.. అనే కోణంలో టూ టౌన్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనా స్థలానికి డీఎస్పీ శివరాం రెడ్డి చేరుకుని వివరాలు సేకరించారు. సీసీటీవీ ఫుటేజీని పరిశీలించారు.

## ఎకరాకు రూ 20 వేల పరిహారం ఇవ్వాలి

- తెలంగాణ రైతు సంఘం డిమాండ్

**హైదరాబాద్, ఏప్రిల్ 12 (జనంసాక్షి) :** అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ 20,000 పరిహారం ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పోతినేని సుదర్శన్‌రావు, తీగల సాగర్ డిమాండ్ చేశారు. 20 రోజుల నుండి అకాల వర్షాలు, వడగండ్ల వల్ల వేలాది ఎకరాల పంటలు దెబ్బ తిన్నాయని, వెంటనే వివరాలు సేకరించి నష్టపోయిన రైతులకు ఆహార పంటలకు ఎకరాకు రూ 20,000, వాణిజ్య పంటలకు ఎకరాకు రూ 40,000 పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. యాసంగి పంటలు కోతకు వచ్చే తరుణంలో 20 రోజుల నుండి దఫ దఫాలుగా కురుస్తున్న అకాల వర్షాలు, వడగండ్ల వర్షం వల్ల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, ఉత్తర తెలంగాణలో భారీ నష్టం జరిగిందని, మొక్కజొన్న, కోతకు వచ్చిన వరి, మామిడి, కొబ్బరి , బొప్పాయి,కూరగాయలు, చెరుకు తదితర పంటలు దెబ్బతిన్నాయి. పిడుగులు పడి మరణించారని తెలిపారు. గొర్రెలు, మేకలు, పశు వులకు కూడా నష్టం వాటిల్లిందని, కొన్ని చోట్ల మార్కెట్‌కు తెచ్చిన దాన్యం తడిసి నష్టం జరిగిందని, ఈ వానాకాలంలో 5 లక్షల ఎకరాలలో పంటలు దెబ్బ తిన్నాయని, ఎకరాకు రూ.10,000లు పరిహారం ఇస్తానన్న ప్రభుత్వం 1.5 లక్ష ల ఎకరాలకు రూ. 15.80 కోట్లు మాత్రమే నామమాత్రం సహాయం చేసింది. రైతులకు పెట్టిన పెట్టుబడిలో మూడవ వంతుకూడా రాలేదని తెలిపారు. మళ్లీ యాసంగిలో వడగండ్ల వర్షం వల్ల భద్రాద్రి కొత్తగూడెం, ములుగు,ఉమ్మడి మహబూబ్ నగర్,అదిలాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాల్లో పంటలకు నష్టం వాటిల్లిందని, నష్టాన్ని ప్రాథమిక అంచనాగా 20 వేల ఎకరాలు మాత్రమే నష్టం జరిగిందని చెబుతున్నారని, కొన్ని చోట్ల పంటలు చేతికి రాకుండా పోవడమే కాక, 50 శాతం పంటలు దెబ్బతిన్న పరిస్థితులున్నాయని, తెలంగాణ రాష్ట్రంలో యేటా రైతులు వేల కోట్లు నష్టపోతున్నారని తెలిపారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పంటల బీమా పథకాన్ని ప్రారంభించలేదని, కేంద్ర "పిఎమ్ ఫసల్‌భీమా"లో చేరినప్పటికీ ప్రీమియం చెల్లించక పోవడంతో రైతులకు పరిహారం రాదని, అందువల్ల యాసంగిలో జరిగిన పంట నష్టాల వివరాలకు సేకరించి, పూర్తి పరిహారాన్ని రైతులకు చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం ప్రభుత్వాన్ని కోరుతున్నది. రానున్న రోజుల్లో వర్షాలు పడే పరిస్థితి ఉన్నట్లు వాతావరణ శాఖ ప్రకటించిందని, అందువల్ల ముందు జాగ్రత్త చర్యగా రైతులకు సలహాలు, సహాయం అందించాలని డిమాండ్ చేశారు.

## రాజాసింగ్ కట్టర్ హిందూ..

- మా మధ్య విబేధాలు లేవు
- కేంద్ర హెూం శాఖ మంత్రి బండి సంజయ్



**హైదరాబాద్, ఏప్రిల్ 12 (జనంసాక్షి) :** తెలంగాణ బీజేపీ కీలక నేత, గోషామహాల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌పై కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం రాజాసింగ్‌తో బండి సంజయ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజాసింగ్ పార్టీలో చాలా సీనియర్ లీడర్ అని అన్నారు. హిందూ ధర్మం కోసం పోరాడే ఖట్టర్ హిందూ అని పేర్కొన్నారు. హిందూ సంస్కృతి ప్రమాదంలో పడిన ప్రతీ సారి రాజాసింగ్ ప్రాణాలకు తెగించి పోరాడారని అన్నారు. ఇదిలా ఉండగా.. గత కొన్ని రోజులుగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర నాయకత్వంపై రాజాసింగ్ కీలక ఆరోపణలు చేస్తూ వస్తున్నారు. ముఖ్యంగా కిషన్ రెడ్డిని టార్గెట్ చేసి విమర్శలు చేస్తున్నారు. అధిష్టానం నిర్ణయాలు నచ్చక పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. ఈ క్రమంలో రాజాసింగ్‌కు బుజ్జగించేందుకు బండి సంజయ్ రంగంలోకి దిగారు. పాతబస్తీలోని ఆకాశ్ పురి హనుమాన్ దేవాలయంలో పూజలు చేసిన అనంతరం రాజాసింగ్‌తో సమావేశం అయ్యారు. మళ్లీ తిరిగి బీజేపీ కార్యక్రమాలకు అందుబాటులో ఉండాలని బండి సంజయ్ కోరారు. మెల్లగా సమస్యలన్నీ అవే సర్దుకుంటాయని హామీ ఇచ్చారు. అయితే. రాష్ట్ర బీజేపీ అధ్యక్ష ఎన్నికకు సమయం ఆసన్నమైన వేళ వీరు భేటీ కావడం మరో వాదనకు తెరలేపింది. తాను అధ్యక్ష రేసులో లేనని బండి సంజయ్ ప్రకటించినప్పటికీ.. ఆయన మద్దతు ఎవరికి ఉండబోతుందనేది ఆసక్తిగా మారింది. మద్దతు కూడగట్టేందకే రాజాసింగ్‌తో భేటీ అవుతున్నారా..? అనే వార్తలు వైరల్ అవుతున్నాయి. ఇదిలా ఉంచితే, హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ తరుపున గౌతంరావు బరిలోకి దిగారు. దీనిపై రాజాసింగ్ తీవ్ర అసంతృప్తిగా ఉన్నారు.

## సీనియర్ జర్నలిస్టు నాగరాజు మృతి

- అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి
- టీడబ్ల్యూజేఎఫ్ సంతాపం



**హైదరాబాద్, ఏప్రిల్ 12 (జనంసాక్షి) :** సీనియర్ జర్నలిస్టు వై. నాగరాజు తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మృతి చెందారు. ఆయన వయసు 60 సంవత్సరాలు. నాగరాజుకు భార్య,ఒక కూతురు ఉన్నారు. 1990 దశకంలో ఆంధ్రజ్యోతిలో కూకట్ పల్లి ఏరియా రిపోర్టర్ గా చేరిన నాగరాజు పాతికేళ్ళుగా వివిధ పత్రికల్లో రిపోర్టర్ గా పనిచేశారు. ప్రస్తుతం సొంత వార పత్రికను నడుపుతున్నారు. నిజాం పేటలో నివాసం ఉంటున్న నాగరాజు ఎల్ ఎల్ బీ కూడా పూర్తి చేశారు. జర్నలిస్టు నాగరాజు మృతి పట్ల తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీ–డబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నాగరాజు మృతికి ఆయన సంతాపం తెలియజేస్తూ అతని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తాను శనివారం ఉదయం నాగరాజు చికిత్స పొందుతున్న కూకట్ పల్లిలోని రాందేవ్ ఆసుపత్రికి వెళ్ళి పరామర్శించానని, తనతో పాటు– ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, గోవింద రావు, పద్మారావు తదితరులు కూడా పరామర్శించడం జరిగిందని, కానీ ఇంతలోనే సాయంత్రం ఆయన మృతి వార్త వినాల్సి వచ్చిందని మామిడి సోమయ్య పేర్కొన్నారు. 1990 దశకంలో నాతో పాటు– ఆంధ్రజ్యోతిలో లోకల్ రిపోర్టర్ గా పనిచేసిన నాగరాజును ఆసుపత్రిలో పరామర్శించినప్పుడు కళ్ళు తెరిచి చూసి మాట్లాడలేని పరిస్థితిలో ఉండి కంట తడి పెట్టుకున్నాడని, తెలిపారు. వెంటిలేటర్ పై చికిత్స పొందుతున్న నాగరాజు ఆరోగ్యపరిస్థితిపై ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. నాగరాజు ఆరోగ్యం బాగా క్షీణించిందని, ప్రమాదకరంగా ఉందని వైద్యులు చెప్పారు. దాదాపు మూడు దశాబ్దాల క్రితం తనతో కలిసి ఆంధ్రజ్యోతిలో పని చేసిన నాగరాజు ఆ తర్వాత వివిధ పత్రికల్లో పని చేశారని, ప్రస్తుతం సొంత పత్రికను నడుపుతున్నారని మామిడి సోమయ్య తెలిపారు. నాగరాజు ఆరోగ్యం కుదుటపడి త్వరగా కోలుకుని క్షేమంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కాని విధి వక్రీకరించి శనివారం సాయంత్రం మృతి చెందారు.

## రజతోత్సవ సభకు భారీగా తరలిరావాలి: గొంగిసునీత

**భువనగిరి, ఏప్రిల్12 (జనంసాక్షి) :** బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం రాజేపట మండల కేంద్రంలో మాట్లాడుతూ... ఎలకుర్తిలో ఈ నెల 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభకు సంబంధించిన పోస్టర్లను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గులాబీ శ్రేణులు దండుగా కదిలి వచ్చి సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు సట్టు– తిరుమలేశ్, సెక్రటరీ భాస్కర్ గౌడ్, గుంటి మధుసూదన్ రెడ్డి, తాగూర్ ప్రమోద్ సింగ్, ఎర్రగోకుల జస్వంత్, గోపగాని యాదగిరి గౌడ్, బెడిదే వీరేశం, కట్కం స్వామి, ఏమ్మా భాస్కర్, గొల్లూరి శ్రీకాంత్, షాగర్ల పరమేశ్, గోపగాని శ్రీనాథ్, గంధమల సురేశ్, అబ్దుల్, ఆబిద్ పాల్గొన్నారు.

## తనిఖీల్లో హాష్ ఆయిల్ పట్టివేత

**హైదరాబాద్, ఏప్రిల్ 12 (జనంసాక్షి) :** నగరంలో రాచకొండ పోలీసులు తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో భారీగా హాష్ అయిల్‌ను పట్టుకున్నారు. హాష్ అయిల్‌ను తరలిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు– భువనగిరి రూరల్ పోలీసులు తెలిపారు. ఇద్దరి వ్యక్తుల దగ్గరి నుంచి హాష్ అయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఒడిస్సా నుంచి హైదరాబాద్‌కు హాష్ అయిల్‌ను వాహనంలో తరలిస్తున్న సమయంలో పట్టుకున్నారు. దీనివిలువ రూ. 80 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.

## డిజిటల్ పేమెంట్స్‌కు అంతరాయం

- సర్వర్ డౌన్‌తో ఇబ్బందులు

**హైదరాబాద్, ఏప్రిల్12 (జనంసాక్షి) :** డిజిటల్ పేమెంట్ సర్వీసులకు అంతరయాం ఏర్పడింది. యునిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ సిస్టమ్ మొరాయించిన నేపథ్యంలో.. ఆన్‌లైన్ కస్టమర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పెట్రోల్ బంకులు, షాపింగ్ మాల్స్, హాస్పిటల్స్, హొటళ్ల వద్ద.. యూపీఐ పేమెంట్స్ నిలిచిపోయాయి. ఒకవేళ పేమెంట్ చేసినా.. ఎర్రర్ అని లేదా పెండింగ్ అని చూపించాయి. దేశవ్యాప్తంగా యూపీఐ సమస్యలు వచ్చినట్లు– సోషల్ మీడియా యూజర్ల ద్వారా తెలిసింది. డౌన్‌డిటెక్టర్ వెబ్‌సైట్ ద్వారా యూఐపీ పేమెంట్ సమస్యలు వెల్లడయ్యాయి. ఆ వెబ్‌సైట్ ప్రకారం ఈరోజు మధ్యాహ్నం వేళ పేమెంట్స్ సమస్యలు తీవ్రంగా వచ్చినట్లు– తెలుస్తోంది. పేమెంట్స్ చేయడంలో సుమారు 66 శాతం మంది ఇబ్బందులు ఎదుర్కొన్నారు. 34 శాతం మందికి ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ చేయడం కష్టంగా మారింది. చాలా వరకు బ్యాంకులు, యాప్‌ల్లో ఈ సమస్య తలెత్తింది. అయితే ఏ కారణం చేత .. యూపీఐ పేమెంట్స్ నిలిచిపోయాయో ఇంత వరకు స్పష్టం కాలేదు. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కానీ దిగ్గజ యూపీఐ ప్లాట్‌ఫామ్స్ కానీ దీనిపై వివరణ ఇవ్వలేదు.

## హైదరాబాద్‌లో శోభాయమానంగా యాత్ర

- హనమత్ జయంతి సందర్భంగా ర్యాలీ
- గౌలిగూడ నుంచి తాడ్బండ్ వరకు యాత్ర
- ప్రత్యక్షంగా పర్యవేక్షించిన సిపి సివి ఆనంద్
- తాడ్‌బంద్ ఆంజనేయుడిని దర్శించుకున్న నటి ప్రీతిజింటా



**హైదరాబాద్, ఏప్రిల్ 12 (జనంసాక్షి) :** గౌలిగూడలోని శ్రీరామ మందిరం నుంచి హనుమాన్ శోభాయాత్ర శనివారం ఉత్సాహభరితంగా ప్రారంభమైంది. హనుమత్ జయంతిని పురస్కరించుకుని గౌలిగూడ నుంచి కోఠి, నారాయణగూడ బైపాస్ మీదుగా సికింద్రాబాద్‌లోని తాడ్‌బండ్ హనుమాన్ ఆలయం వరకు ఈ ర్యాలీ సాగింది. యాత్రలో పాల్గొనేందుకు భక్తులు భారీగా తరలివచ్చి పాల్గొన్నారు. 12 కిలోమీటర్ల యాత్రకు భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు, డ్రోన్లతో అడుగడుగునా నిఘా ఏర్పాటు చేశారు. హైదరాబాద్ నగర సీపీ సీవీ ఆనంద్ గౌలిగూడలోని శ్రీరామ మందిరానికి చేరుకుని భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు. అలాగే కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం నుంచి వీర హనుమాన్ శోభాయాత్ర ప్రారంభమైంది. సైదాబాద్, మాదన్నపేట మీదుగా ఈ యాత్ర కొనసాగుతుంది. హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఊరూవాడా వీరహనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. వేలాది మంది భక్త జనసందోహం నడుమ హనుమాన్ శోభాయాత్ర కన్నులపండువగా సాగుతోంది. గౌలిగూడ నుంచి తాడ్‌బండ్ హనుమాన్ ఆలయం వరకు శోభాయాత్ర సాగనుంది. ఇదిలా ఉండగా.. హనుమాన్ జయంతి సందర్భంగా పంజాబ్ కింగ్స్ ఓనర్ ప్రీతి జింటా తాడ్‌బండ్ వీరాంజనేయస్వామిని దర్శించుకున్నారు. శనివారం ఉదయం తాడ్‌బండ్ హనుమాన్ ఆలయానికి వచ్చిన ప్రీతి జింటా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉప్పల్ వేదికగా సన్‌రైజర్స్‌తో పంజాబ్ కింగ్స్ తలబడనుంది. ఈ సందర్భంగా పంజాబ్ కింగ్స్ విజయాన్ని కోరుతూ ప్రీతిజింటా వీరాంజనేయ స్వామిని దర్శించుకున్నారు.కాగా.. ఉప్పల్ స్టేడియంలో పంజాబ్ కింగ్స్‌తో సన్‌రైజర్స్ హైదరాబాద్ తలపబడనుంది. ఈ మ్యాచ్ సన్‌రైజర్స్‌కు అత్యంత కీలకమని చెప్పుకోవాలి. ఇప్పటి వరకు ఆడిన ఐదు ఆటల్లో వరుసగా నాలుగు మ్యాచుల్లోనూ సన్‌రైజర్స్ ఓటమి బాటపట్టిన విషయం తెలిసిందే. కేవలం ఒక్క మ్యాచ్‌లోనే సన్‌రైజర్స్ టీం గెలుపొందింది. దీంతో ఈ మ్యాచ్‌ను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్‌రైజర్స్.. ఇందులో ఎలాగైనా గెలవాలనే పట్టుదలతో ఉంది. ప్లేఆఫ్ ఆశలు సజీవంగా ఉండాలంటే ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తప్పకుండా గెలిచి తీరాల్సిందే. ఇకపై జరిగే ప్రతీ మ్యాచ్ కూడా సన్‌రైజర్స్‌కు అత్యంత కీలకమే. ఇక పంజాబ్ కింగ్స్ విషయానికొస్తే... గత మ్యాచ్‌లో చైన్నై సూపర్‌కింగ్స్‌ను ఓడించింది. ఈ నేపథ్యంలోనే ప్రీతి జింటా తాడ్‌బండ్ హనుమంతుడి ఆలయాన్ని సందర్శించడం, ఆంజనేయుడి ఆశీస్సులు తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం 13 ఏప్రిల్ 2025
తెలంగాణ

# రాజ్యాంగం పరిరక్షతోనే మనుగడ!

*బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పరిరక్షణతోనే మానవ మనుగడ అసమానతల మతోన్మాద రాజకీయాలకు చరమగీతం పాడే అవకాశం ఉంటుంది. పాలకు లు మానవ హక్కుల పరిరక్షణ కోసం పనిచేస్తున్న వారు కానే కాదు. గత 11 ఏండ్ల బీజేపీ, ఎన్డిఏ పాలన ఎలా అడుగడుగునా మానవ హక్కుల, రాజ్యాంగం ఇచ్చిన అన్ని హక్కులను కాలరాసే ప్రతీ ప్రయత్నం దేశం చూసింది.. చూస్తున్నది.*



ఈనెల 14 న అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఒక్క సారి భారతదేశ రాజ్యాంగం నిర్మాణ కర్త, ప్రజాస్వామ్య రూపశిల్పి, ప్రపంచ మేధావి, కుల, మత, లింగ వివక్షపై, అసమానతలు, ఆధిపత్యంపై జీవితాంతం అలుపెరుగని పోరాటం చేసిన మహా యోధుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.ఆయన జయంతి, వర్ధంతిని స్ఫూర్తి దినంగా జరుపుకోవాల్సిన అవసరం పై దృష్టి పెడుదాం. అంటరానివాడంటూ.. బడి చీత్కరించినా.. గుడి వెలివేసినా.. అడుగ డుగునా ఆధిపత్యం, అవమానాలు ఎదురైనా.. మొక్కవోని, మొండి ధైర్యంతో ఎన్నో ఒడిదుడుకుల తో వెనుదిరగ కుండా ముందుకు సాగిన అంబేద్కర్ జీవితాన్ని స్టడీ చేయడం, దేశం కర్తవ్యం కావాలి. ఇందులో యువతీ యువకులు ముందు తెలుసు కోవాలి. ప్రపంచంలో ఎక్కడా లేని కుల వివక్ష, తల్లి గర్భం నుంచి జన్మించిన మనుషుల మధ్య అంతరాలు సృష్టించి, అడ్డుగోడలు నిర్మించి, ఆధిపత్యం చెలాయించిన తీరు భారత దేశంలోనే ఎందుకు ఉంది అనే ప్రశ్న అంబేద్కర్ మదిలో పదేపదే ఉదయించడం ఇవాల్టి మన సుఖాలకు, ఉద్యోగాలకు, మనిషిగా ఓ మేరకైనా గుర్తింపు పొందడానికి దోహదపడింది.

**అందుకనే మనుషులంతా ఒక్కటేనని, సమత,**

మమత, కరుణ, ప్రేమ కలిగి ఉండాలని కోరుకున్న మహోన్నతుడు అంబేద్కర్. శ్రామికుడు – పెట్టుబడిదారుడు, స్త్రీ,పురుష వివక్ష, భూ స్వాములు – పాలేరులు, బానిస లు – యజమానులు అంటూ ఒకరిపై ఒకరు పెత్తనం చెల్లదని, దిక్కార స్వరం వినిపించిన గొప్ప సైతాంతిక నిపుణుడు అంబేద్కర్. అంతరాలను కూల్చి,సమసమాజ స్థాపనకు సమరం చేసిన సైనికుడు. అసమ సమాజంపై పోరాడి సమాజ హితం కోసం నిరంతరం అధ్యయనం చేసిన మహా జ్ఞాని అంబేద్కర్. ప్రజలను బానిసలుగా భావించేది అధికారం. మత పెత్తనం చెలాయించి ప్రజలను సేవకులుగా భావించడం వలన భారతదేశాన్ని విదేశీ పాలకులు సులువుగా చేజిక్కించుకున్నారు. రాచరికం కుప్పకూలింది. నిన్నటి రాజు నేడు సామంత రాజుగా మారిపోయాడు. రాచరికం కూలి, విదేశీ పాలన పోయి, ప్రజాస్వామ్య పాలన రావాలని కలలుగన్న గొప్పవాడు అంబేద్కర్. ప్రజలందరూ ఒక్కటేనని, సహజ సంపదలపై ప్రజలందరికి సమాన హక్కులు ఉండాలని, అధికారంలో అందరికీ భాగస్వామ్యం ఉండాలని పోరాడిన ధీరోదాత్తుడు అంబేద్కర్. బెదిరింపులు, అదిరింపులు భౌతికదాడులు, భౌతికంగా నిర్మూలించే కుట్రలకు లొంగలేదు. దళిత హక్కులు మానవహక్కులేనని అంటరానితనం రూపుమాపాలని ఎలుగెత్తి చాటి బ్రిటిష్ పాలకులను ఒప్పించిన ఘనత అంబేద్కర్ కే దక్కింది. సైనిక కుటుంబంలో నుంచి రావడం వల్ల ఆయన ధైర్య సాహసలకు కొదవలేదు, పేదరికంలో పుట్టినా, ఆకలితో అలమటించినా, అవమానాలను పూలమాలలుగా స్వీకరించి దళితుల విముక్తికి పోరాడిన మహామనిషి.

**స్త్రీని బానిసగా భావించే పురుషాదిక్యంపై అసమాన**

పోరాటం చేసినవాడు, విద్యతోనే వికాసం సాధ్యమని విశ్వసించి బుద్ధుడు, పూలే మార్గాన్ని ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా చివరి వరకు అంబేద్కర్ కొనసాగించాడు. అసమాన ప్రతిభా పాటవాలు కలిగి న్యాయ శాస్త్రాన్ని, రాజనీతి శాస్త్రాన్ని, సామాజిక శాస్త్రాన్ని, ఆర్థిక శాస్త్రాన్ని విదేశాలలో అభ్యసించిన తొలి దళిత బిడ్డగా, ప్రపంచ మేటి మేధావిగా, ప్రపంచం నీరాజనాలు పలుకుతుంది.

కొలంబియా, లండన్ విశ్వవిద్యాలయాల్లో పట్టాలు పుచ్చుకున్న గొప్ప విజ్ఞానిగా నేటికీ ఆయన సాధించిన డిగ్రీలను అందుకోవడం కలగానే మిగిలింది. ఆర్థిక సమస్యలు చుట్టుముట్టినా, సొంత కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులతో అనారోగ్యానికి గురై మరణించినా ప్రజల కష్టాలను దూరం చేసి, వారి కన్నీళ్లను తుడవడానికి ఆజన్మాంతం కృషి చేసిన నిగర్వి డాక్టర్ అంబేద్కర్.

షెడ్యూల్డ్ కులాల ప్రజలు ఊరి మధ్యాహ్నం నుంచి నడవడానికి, ఊరిలో నివసించడానికి,చట్టసభల్లో కూర్చోవడానికి అవకాశం కల్పించిన మానవతావాది. గుడికి బడికి దూరమైన దళితులను, ఆదివాసులను మహిళలకు సమున్నత గౌరవాన్ని కల్పించిన మహా నాయకుడు అంబేద్కర్. బుక్కెడు నీళ్ల కోసం ప్రాణాలు తీస్తున్న కాలాన మహద్ చెరువు పోరాటాన్ని ప్రారంభించి తన ప్రాణాలు లెక్కచేయకుండా ముందు వరుసలో నిలబడి, కలబడినవాడు అంబేద్కర్.

అందుకే ఈ దేశ బిడ్డలుగా మత దురాచారాలపై పోరాడడానికి సిద్ధపడాలి. అంబేద్కర్ సాధించిన విజయాలను గడపగడపకు చేరవేయాల్సిన అవసరం ఉంది. భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన అనంతరం ప్రపంచంలోనే అత్యుత్తమమైన రాజ్యాంగాన్ని అందించి అందరి చేత వేనోళ్ల కొనియాడ బడిన మహానుభావుడు అంబేద్కర్. భారతదేశ అభివృద్ధికి బహుళార్థ సాధక ప్రాజెక్టులు అవసరమని ఆనకట్టలు, విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల రూపశిల్పి, రిజర్వ్ బ్యాంక్ ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకతను చెప్పిన మహా జ్ఞాని, పవర్ గ్రిడ్ అవసరం దేశ నివాసులందరికీ ఓటు హక్కు ఉండాలని, జీవించే హక్కు, ప్రశ్నించే హక్కు, పౌరులందరికీ సమ న్యాయం దక్కాలని, నిమ్న జాతి ప్రజలకు రిజర్వేషన్లు ఉండాలని, స్త్రీ స్వేచ్ఛ, అభ్యున్నతి, ఆర్థిక భరోసా కోసం హిందూ కోడ్ బిల్ రూపొందించిన మహిళా పక్షపాతి అంబేద్కర్.

అందరికీ విద్య, అందరికీ ఉద్యోగాలు కావాలని వేల ఏళ్లుగా వివక్షకు గురై, బడికి, గుడికి, నాగరికతకు, న్యాయానికి దూరమైన ఎస్సీ, బీసీ, ఎస్టీ, మహిళ వర్గాలకు రిజర్వేషన్ సౌకర్యం కల్పించి రాజ్యాంగబద్ధం చేసిన మహా నాయకుడు అంబేద్కర్.

ఆయన దూరదృష్టి, అసమాన ప్రతిభాపాటవాలు విజ్ఞానం, తర్కం, ధైర్యానికి ప్రపంచం దాసోహం అంటున్నది నేటికి కూడా.. మనుషులను విభజించి, శిక్షలు వేసిన మనస్మృతిని దగ్ధం చేసిన సమతా వాది, అగ్రకులాలపై ద్వేషం వద్దని, మతాధిపత్యాన్ని సహిం చవద్దని, స్వార్థాన్ని విడనాడాలని, అసమానతలపై పోరాడాలని పిలుపునిచ్చి, జీవితాంతం ఆచరించిన వీరుడు అంబేద్కరుడు. అంబేద్కర్ జయంతి, వర్ధంతి రోజులను పండుగలాగా కాకుండా వివక్ష వ్యతిరేక స్ఫూర్తి దినంగా జరుపుకుందాం.

**మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుదామని ప్రతిన పూనుదాం.**

- రాజ్యాంగాన్ని సంరక్షించుకోవడానికి నడుం బిగిద్దాం. అందరికీ విద్య, ఉద్యోగాలలో సమానత్వం కోసం పోరాడుదాం.
- అంబేద్కర్ ఆశయాలను, ఆచరణను కొనసాగిద్దాం, ప్రచారం చేద్దాం.
- దళిత నియోజకవర్గం ఏర్పాటు కోసం పోరాడుదాం. బానిస భావజాలం నుండి బయటపడదాం.

తాత్విక చింతన అలవర్చుకుందాం.

- శీలమే గుణం.. జ్ఞానమే బలం.. ఐక్యతే విజయానికి బాట అంటూ నినదిద్దాం.


**ఆదిపత్యాన్ని వ్యతిరేకిద్దాం.. స్త్రీ సమానత కోసం పోరాడుదాం.**

ఆత్మగౌరవం కోసం పోరాడాలి రాజ్యాధికారాన్ని చేపట్టాలి అంబేద్కర్ రచించిన రాజ్యాంగం లోని హక్కులన్నీ బడుగు బలహీన వర్గాలకు అందే విధంగా అప్పుడే కృషి ఉంటుంది. దానికి తగిన ఫలితం దక్కుతుంది అనేది స్పష్టమైన విషయం అంబేద్కర్ వర్గాలకు అనుగుణంగా ముందుకు కదిలితే తప్ప ఆచరణ అమలులోకి రావడం కష్టమే! ప్రస్తుత పాలకులకు అసలు అంబేద్కర్ ఇజం అంటేనే ఇష్టం లేని పరిస్థితులు ఉన్నాయి. 135వ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి నా డు ఆయన ఆశయాలు నెరవేర్చడం కోసం ఉద్యమించడానికి ప్రమాణం చేయాల్సిన సమయం ఆసన్నమైంది. ఇప్పుడు కాకుంటే మరోసారి అసాధ్యం.



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు,
9951865223,

### కామ్రేడ్ కొండపల్లి సీతారామయ్య
## భారత విప్లవ చరిత్రలో అమర నాయకుడు




కామ్రేడ్ కొండపల్లి సీతారామయ్య (1914–2002) భారత కమ్యూనిస్టు మరియు నక్సలైట్ ఉద్యమాలలో అత్యంత ప్రభావవంతమైన నాయకులలో ఒకరు. ఆయన జీవితం, సిద్ధాంతాలు, నాయకత్వం భారత విప్లవ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయి. 1914లో కృష్ణా జిల్లా గుడివాడ లోని జొన్నపాడులో మధ్యతరగతి రైతు కుటుంబంలో జన్మించిన సీతారామయ్య, యుక్తవయసులోనే కమ్యూనిస్టు భావజాలం వైపు ఆకర్షితులయ్యారు. భూస్వామ్య వ్యవస్థ, బ్రిటిష్ వలసాధికారం వ్యతిరేక ఉద్యమాలలో చురుకైన పాత్ర పోషించారు. తెలంగాణ సాయుధ పోరాటంలో కీలకంగా పాల్గొన్న ఆయన, తన కుల గుర్తు 'రెడ్డి'ని తొలగించుకొని సీతారామయ్యగా మారి, పీడిత ప్రజలతో సమైక్యతను పెంపొందించుకున్నారు.

సీపీఐ (కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా) కృష్ణా జిల్లా కమిటీ సభ్యుడిగా, తర్వాత కార్యదర్శిగా పనిచేసిన కొండపల్లి, 1964లో సీపీఐ చీలిక తర్వాత తాత్కాలికంగా రాజకీయ జీవితం నుండి దూరమయ్యారు. అయితే, 1970లలో నక్సల్బరీ ఉద్యమం నుండి ప్రేరణ పొంది, కామ్రేడ్ చారు మజుందార్ నాయకత్వంలో 1969లో ఏర్పడిన సీపీఐ (ఎంఎల్)లో చేరారు. రాష్ట్ర కమిటీ నాయకుడిగా బాధ్యతలు నిర్వర్తించిన ఆయన, నక్సలైట్ ఉద్యమంపై ఇందిరా గాంధీ ప్రభుత్వం తీవ్ర అణచివేత సాగించిన సమయంలో కూడా పోరాట స్ఫూర్తిని కాపాడారు. అణచివేతలో చారు మజుందార్‌తో సహా కేంద్ర నాయకత్వం అమరులైనప్పటికీ, పార్టీ శ్రేణులు చెల్లాచెదురైనప్పటికీ, కొండపల్లి విప్లవ ఆకాంక్షను రగిలించారు.

1970ల చివరలో సీపీఐ(ఎంఎల్)లో సైద్ధాంతిక గందరగోళం, చీలికలతో పార్టీ బలహీనపడింది. ఈ సంక్షోభ సమయంలో కొండపల్లి సీతారామయ్య నాయకత్వంలో 1980లో సీపీఐ(ఎంఎల్) పీపుల్స్ వార్ పార్టీ ఆవిర్భవించింది. ఈ పార్టీ 2004లో మావోయిస్టు కమ్యూనిస్టు సెంటర్‌తో ఐక్యమై సీపీఐ(మావోయిస్టు)గా రూపొందింది. పీపుల్స్ వార్ పార్టీ స్థాపనలో కొండపల్లి కీలక పాత్ర పోషించారు. ఆయన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్, ఇతర రాష్ట్రాలలో ప్రజా ఉద్యమాలు, సాయుధ పోరాటాలు ఊపందుకున్నాయి. నక్సల్బరీ, శ్రీకాకుళం పోరాటాల స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడంలో ఆయన రాజకీయ దూరదృష్టి అసాధారణం.

1972లో చారు మజుందార్ మరణం తర్వాత, ఉద్యమ పునర్నిర్మాణంలో కొండపల్లి సైద్ధాంతిక, రాజకీయ సవాళ్లను అధిగమించారు. ఆయన స్వీయ విమర్శనాత్మక నివేదిక (Self-Critical Report) ఉద్యమంలోని లోపాలను సరిదిద్ది, సానుకూల అంశాలను బలోపేతం చేసింది. ఈ నివేదిక ప్రజా సంఘటనలను, ఉద్యమ విస్తరణను బలపరిచింది. వరంగల్, కరీంనగర్ రైతాంగ ఉద్యమాలను ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఇతర రాష్ట్రాలకు విస్తరించడంలో, ఉత్తర తెలంగాణ, దండకారణ్య ప్రాంతాలలో గెరిల్లా జోన్‌ల నిర్మాణంలో ఆయన నిర్మాణ దక్షత ప్రశంసనీయం. ఈ ఉద్యమాలు పీడిత వర్గాల సమైక్యతను, విప్లవ స్ఫూర్తిని బలపరిచాయి.

కొండపల్లి సీతారామయ్య రచనలు, ప్రసంగాలు క్యాడర్‌ను ఉత్తేజపరిచాయి. సుమారు 3500 పేజీలకు పైగా ఉన్న ఆయన రచనలుపార్టీ డాక్యుమెంట్లు, సర్క్యులర్ల రూపం లో సామాన్య క్యాడర్‌కు సైతం సులభంగా అర్థమయ్యేలా, ఆకర్షణీయంగా ఉండేవి. కుల, జాతి సమస్యలపై ఆయన మార్క్సిస్టు దృక్పథం స్పష్టమైనది. 1974 నాటికే దళిత, బీసీ సమస్యలపై సీతారామయ్య సైద్ధాంతిక మార్గదర్శనం అనేక కమ్యూనిస్టు, నక్సలైట్ సంస్థలకు భిన్నంగా మార్క్సిస్టు అవగాహనను అందించింది. అలాగే, ప్రత్యేక తెలంగాణ ఉద్యమానికి 1970ల్లోనే మద్దతు ఇస్తూ రాసిన వ్యాసం, తర్వాత పీపుల్స్ వార్ పార్టీ ఈ ఉద్యమంలో క్రియాశీలంగా పాల్గొనడానికి బాటలు వేసింది. ఈ మద్దతు తెలంగాణ రాజకీయ ఉద్యమ విజయానికి దోహదపడింది. కొండపల్లి సీతారామయ్య విప్లవోద్యమంలో ఎదురైన తాత్కాలిక వెనుకబాటును చారిత్రకంగా విశ్లేషించి, విజయాలను, వైఫల్యాలను సమతుల్యంగా అంచనా వేశారు. ఆయన నాయకత్వంలో పీపుల్స్ వార్ పార్టీ అంతర్గత చీలికలను తక్కువ చేసి, ఇతర సంస్థలతో ఐక్యత సాధించడంలో కీలక పాత్ర పోషించింది. భారతదేశంలో కమ్యూనిస్టు విప్లవం అంటే పీడిత వర్గాలతో మమేకమై, భూస్వామ్య, పెట్టుబడిదారీ వ్యవస్థలకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటమని ఆయన నిరూపించారు. ఆయన మార్గదర్శకాలు శ్రామిక వర్గ ప్రజలకు ఆదర్శంగా నిలిచాయి.

అయితే, 1992 నాటికి వృద్ధాప్యం, పార్కిన్సన్స్ వ్యాధి, పార్టీలోని కొన్ని నిర్మాణ సమస్యల కారణంగా కొండపల్లి పీపుల్స్ వార్ పార్టీకి దూరమయ్యారు. ఇది విప్లవోద్యమంలో విషాదకర పరిణామం. దాదాపు ఒక దశాబ్దం పాటు అల్జీమర్స్ వ్యాధితో పోరాడిన ఆయన, 2002 ఏప్రిల్ 12న కన్నుమూశారు.

కామ్రేడ్ కొండపల్లి సీతారామయ్య సీపీఐ(ఎంఎల్) పీపుల్స్ వార్ పార్టీ వ్యవస్థాపక నాయకుడిగా, సిద్ధాంతవేత్తగా, రాజకీయ నిర్మాణ దక్షుడిగా భారత కమ్యూనిస్టు విప్లవ చరిత్రలో అమరత్వం పొందారు. పీడిత వర్గాల కోసం ఆయన చేసిన రాజీలేని పోరాటం, సైద్ధాంతిక స్పష్టత, నిర్మాణ దక్షత భావితరాలకు స్ఫూర్తిదాయకం. ఆయనకు వినమ్ర విప్లవ జోహార్లు!

జంపన్న(మార్క్సిస్ట్ లెనినిస్ట్ నాయకుడు)

# ప్రత్యేక్ష చిత్రాకళా కుంచె పోచం

**కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు సాగిన కళాయాత్ర "కళకు లేదు అంతం, కళ కాదు ఏ ఒక్కరి సొంతం" అనే నానుడిని అక్షరాల నిజం చేసిన చిత్రకారుడు ఏల్పుల పోచం. కళకు జీవితాన్ని ధారపోసిన ఈ పోచం అరుదైన చిత్రకారుడు. గీతల్లోనే గొప్ప తాత్వికతను పలికించగల నేర్పరి. కళ్ల ముందు కనిపిస్తున్న దృశ్యాన్ని క్షణాల్లోనే క్యాన్వాసులకు ఎత్తగలిగే సృజనకారుడు. అందుకే తెలంగాణ చిత్రకళారంగలో ఏల్పుల పోచం ప్రత్యేకంగా నిలుస్తున్నాడు. ఆయన లైవ్ డ్రాయింగ్ కోసం ఇటీవల దేశవ్యాప్త కళాయాత్రను కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు కొనసాగించాడు. సాహసోపేతంగా కొనసాగిన ఈ యాత్ర విశేషాలు, చిత్రాలతో కలసి స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో వారం రోజుల పాటు ప్రదర్శన ఏర్పాటు చేశాడు. ఈ సందర్భంగా తోటి పెయింటర్గా ఆయన కళాయాత్రను పరిచయం చేసే ప్రయత్నమే ఈ వ్యాసం!**



### ఆర్థిక సహకారం - ఒక కళకు మద్దతు

ఈ ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేయడంలో సహకరించిన స్నేహితులు, కుటుంబ సభ్యులు, గురువులు, సీనియర్లు, జూనియర్లు అందరికీ పోచం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తన తల్లిదండ్రులను ప్రదర్శనకు ఆహ్వానించడం ఆయనలోని వినయం, కుటుంబానుబంధాన్ని ప్రతిబింబిస్తుంది.

**చిత్రకళకు అర్థం ఉన్నపుడు, అది మార్గదర్శక శక్తిగా మారుతుంది:**

చూసేవారి లోపల ఆలోచనలు రేపుతుంది, స్ఫూర్తిని నింపుతుంది, కొత్త దృష్టికోణాన్ని అందిస్తుంది. మాదాపూర్‌లోని స్టేట్ ఆర్ట్ గ్యాలరీ(హైదరాబాద్)లో తెలంగాణ రాష్ట్ర బాషా సాంస్కృతిక శాఖ సౌజన్యం తో ఏర్పాటు చేసిన "పోచం కళాయాత్ర" చిత్రకళా ప్రదర్శనను సందర్శించే సద్భాగ్యం నాకు కలిగింది. ఏప్రిల్ 4న ప్రారంభమై 10న ముగిసిన ఈ ప్రదర్శన, చిత్రకళా ప్రియులను విపరీతంగా ఆకట్టుకుంది. ఇందులో ఆర్టిస్ట్ పోచం ప్రత్యక్షంగా లైవ్ డ్రాయింగ్ ప్రదర్శించడం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. తెలంగాణ రాష్ట్రం, మంచిర్యాల జిల్లా, చెన్నూరు మండలంలోని ఓ మారుమూల గ్రామంలో జన్మించిన పోచం, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో బిఎఫ్ఏ (బాచిలర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ – పెయింటింగ్) పూర్తి చేసి, అనంతరం ఛత్తీస్‌గఢ్‌లోని ఖైరాగఢ్ ఐకెఎస్‌వివి విశ్వవిద్యాలయంలో ఎంఎఫ్ఏ (మాస్టర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ – పెయింటింగ్) అభ్యసించారు. ఈ విద్యా పునాదితో ఆయన తన సృజనాత్మక కళారంగ ప్రయాణాన్ని ప్రారంభించారు.

**కళాయాత్ర ప్రారంభం - డిసెంబర్ 01, 2017**

పోచం తన విశిష్ట కళను ప్రయోగంగా "కళాయాత్ర"ను 2017 డిసెంబర్ 1న ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో ప్రారంభించారు. భారతదేశంలోని వివిధ ప్రాంతాల సంస్కృతి, సంప్రదాయాలు, జీవనశైలిని ప్రత్యక్షంగా గమనిస్తూ, వాటిని లైవ్ డ్రాయింగ్‌ల రూపంలో చిత్రీకరించడమే ఈ యాత్ర లక్ష్యం. ఆటోలు, బస్సులు, రైళ్లు, సైకిళ్ల వంటి అందుబాటులో ఉన్న రవాణా సౌకర్యాలతో దేశం నలుమూలలా ఆయన ప్రయాణించారు. ప్రతి ప్రాంతానికీ ప్రత్యేకమైన జీవన విధానాన్ని ఆయన చిత్రాలలో అద్భుతంగా ప్రతిబింబించారు.





ఇతిహాసాన్ని తలపించే శక్తివంతమైన సాధనం చిత్రకళ. ఇది కేవలం రంగుల విన్యాసం మాత్రమే కాదు, భావోద్వేగాల వ్యాఖ్యాత కూడా. ప్రతి రేఖ, ప్రతి ఛాయ, ప్రతి రంగులోనూ మనిషి అనుభవాలు, ఆలోచనలు, సంస్కృతి, కాలంతో మారుతున్న జీవనశైలి కథలు దాగి ఉంటాయి. చిత్రకళ అనేది శబ్దాలు లేని భాష. మాటలు లేకుండానే సందేశాన్ని వ్యక్తీకరించగల సామర్థ్యం కలది. ప్రతి చిత్రకారుడి బ్రష్‌స్ట్రోక్ వెనుక ఒక జీవిత అనుభవం దాగి ఉంటుంది. అది వ్యక్తిగతమైనదైనా, సమూహ సంబంధమైనదైనా, సామాజికమైనదైనా అన్ని పార్శ్వాలను స్పృశిస్తుంది.

**ప్రత్యక్ష చిత్రణ (Live Drawing)**

ఇది ఒక ప్రత్యేక నైపుణ్యం. ఇది చిత్రకారుడి కళా నైపుణ్యాన్ని మాత్రమే కాకుండా, గమనించే శక్తిని, పరిశీలన నైపుణ్యాన్ని, మానసిక స్థైర్యాన్ని పరీక్షించే ప్రక్రియ. ప్రజల మధ్య, వీధుల్లో, ప్రయాణాల్లో ప్రత్యక్షంగా చిత్రణ చేయడం ఒక సాహసయాత్ర. ఇది కాలాన్ని చిత్రరూపంగా పుటల్లో బంధించే ప్రయత్నం.

**పోచం చేసిన కళాయాత్రలో చిత్రకళ**

ఆయన నడిచిన అడుగులకు, చూసిన కళ్లకు, అనుభవించిన మనసుకు ప్రతిరూపంగా మారింది అతడి కళ. ఆయన చూపు లోకాన్ని అద్భుతంగా పలికించే సాధనంగా మారింది. ఈ చిత్రాల ద్వారా భారతీయ జీవన వైవిధ్యం, సాంస్కృతిక సంపద, ప్రాంతీయ ప్రత్యేకతలు సజీవంగా దర్శనమిస్తాయి. ఇలాంటి కళా ప్రయాణాలు కేవలం కళాకారులకు మాత్రమే కాకుండా, సమాజానికీ ఒక దిశానిర్దేశంగా నిలుస్తాయి.





**36 ఫైన్ ఆర్ట్స్ కళాశాలలను సందర్శించారు.**

సందర్శించిన రాష్ట్రాలు మరియు ప్రాంతాల్లో: హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, ఉత్తరాఖండ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, బీహార్, ఒడిస్సా, ఛత్తీస్‌గఢ్, పశ్చిమ బెంగాల్, అస్సాం, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపురా, అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయ, సిక్కిమ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, కేరళ, గోవా, మహారాష్ట్ర, ఢిల్లీ, చండీగఢ్, పాండిచ్చేరి, జమ్మూ, కాశ్మీర్ ఉన్నాయి.

కళాయాత్ర ముగింపు – జూన్ 07, 2024 (కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు) మొత్తం 2,410 రోజుల పాటు సాగిన ఈ కళా యాత్ర, 2024 జూన్ 7న కన్యాకుమారిలోని స్వామి వివేకానంద రాక్ మెమోరియల్ వద్ద ముగిసింది. ఈ కాలంలో ఆయన 30,700 కిలోమీటర్లు ప్రయాణించి, దేశంలోని 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలు, 30 వారసత్వ కట్టడాలు,

**భవిష్యత్తుకు దారి చూపే చిత్రాలు**

ఈ కళాయాత్రలో పొందిన అనుభవాల ఆధారంగా రూపొందించిన చిత్రాలు భవిష్యత్ తరాలకు ప్రామాణిక సమాచారంగా నిలుస్తాయి. వివిధ ప్రాంతాల దుస్తులు, జీవనశైలి, సంస్కృతి మొదలైన అంశాలను లైవ్ డ్రాయింగ్‌ల ద్వారా డాక్యుమెంట్ చేయడం అభినందనీయం.

పోచం చేపట్టిన "కళాయాత్ర" సాధారణ ప్రయాణం కాదుబీ అది ఒక కళాజీవి దేశాన్ని, సంస్కృతిని, ప్రజల జీవనశైలిని తన కళ ద్వారా అన్వేషించిన సృజనాత్మక యాత్ర. 2,410 రోజుల పాటు దేశమంతా తిరిగి, లైవ్ డ్రాయింగ్‌ల రూపంలో చేసిన డాక్యుమెంటేషన్ భారతీయ చిత్రకళ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించనుంది.

ఈ యాత్రలో ప్రతీ చిత్రరేఖ వెనుక ఒక అనుభవం, ప్రతీ రంగులో ఒక సంస్కృతి, ప్రతీ చిత్రంలో ఒక జీవితం ప్రస్ఫుటిస్తుంది. పోచం చేసిన ఈ ప్రయత్నం మాత్రమే కాదు, ఆయన కళపై ఉన్న నిబద్ధత, ప్రజలతో కలసిమెలసి జీవితం చిత్రించాలన్న తపన కూడా ప్రశంసనీయం. చిత్రకళను అభ్యసిస్తున్న విద్యార్థులకు, కళాసాధకులకు ఇది ఒక ప్రేరణాత్మక అధ్యాయం. భవిష్యత్తులో పోచం మరిన్ని విశిష్ట చిత్రాలతో ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందాలని ఆకాంక్షిస్తూ, ఆయన కళా ప్రయాణానికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను. చిత్రకళ అనేది ఒక యాత్ర – చూపుల నుంచి హృదయానికి, హృదయం నుంచి కాగితానికి, అక్కడి నుంచి ప్రపంచానికి. పోచం చేసిన ఈ కళాయాత్ర, దానికి స్పష్టమైన సాక్ష్యం. కళను ప్రేమిద్దాం – కళాకారులను ప్రోత్సహిద్దాం!





- డా. గోనె లింగరాజు
ఆర్టిస్ట్, రీసెర్చ్ స్కాలర్, హైదరాబాద్.
9866884168



## చలో వరంగల్ పోస్టర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే



**నారాయణఖేడ్, ఏప్రిల్ 12 (జనం సాక్షి) :** భారత రాష్ట్ర సమితి రజోత్సవం బహిరంగ సభ ఈనెల 27 వ తేదీన వరంగల్‌లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న చలో వరంగల్ పోస్టర్ ను స్థానిక మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ నజీబ్, వైస్ చైర్మన్ పరశురాం, పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ కౌన్సిలర్లు అభిషేక్ సెట్ కర్, విట్టల్, మాజి ఎంపిటిసి ముజామిల్, మాజీ కౌన్సిలర్లు లాయక్, గోపాల్, మాజీ సర్పంచ్ రాజు, నాయకులు మచ్చేందర్, అబ్బ పటేల్, ప్రసాద్,శేఖర్,సంజీవ్ తదితరులు ఉన్నారు.

## హనుమంతుడు అండగా నిలవాలి



**తూప్రాన్, ఏప్రిల్ 12 (జనం సాక్షి) :** హనుమంతుడు అంటేనే అందరికీ అండగా నిలిచే స్వామి అని తనకు అండగా నిలవాలని కూచారం ఆంజనేయస్వామి వేడుకుంటున్నానని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు .మనోహరాబాద్ మండలం కూచారం గ్రామ పురాతన ఆంజనేయ స్వామి దేవాలయాన్ని హనుమాన్ జయంతి సందర్భంగా ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ శోభాయాత్ర లో ఆమె పాల్గొన్నారు. ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆమె మాట్లాడుతూ టిఆర్ఎస్ హయంలో కేసీఆర్ ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయ పునర్నిర్మాణానికి 22 లక్షల రూపాయలు మంజూరు చేశారని ఆమె గుర్తు చేశారు. గ్రామపుర ప్రముఖుల ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణం జరిగిందని మహిమగల దేవుడుగా పేరుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎఫ్డిసి చైర్మన్ ప్రతాప్ రెడ్డి మాజీ జెడ్ పి చైర్మన్ హేమలత శేఖర్ గౌడ్ కొట్టాల యాదగిరి ఎంపీపీ పురం నవనీత రవి ఉదయ్ రంజన్ గౌడ్ ముప్పిరెడ్డిపల్లి శేఖర్ రెడ్డి మేడ్చల్ మాజీ గ్రంథాలయ చైర్మన్ భాస్కర్ యాదవ్ నరేష్ నందు గౌడ్ మంగా నాయక్ రాజు నాయక్ వీరేష్ గౌడ్ రమేష్ కృష్ణ శంకర్ మురళి గ్రామస్తులు పుర ప్రముఖులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదంతో పాటు అన్న ప్రసాదాన్ని అందజేశారు.

## రాజ్యాంగ ప్రజాస్వామ్య పరిరక్షణకే పాదయాత్ర

- టిపిసిసి అధికార ప్రతినిధి ఆవుల రాజిరెడ్డి



**చిలప్‌చెడ్, ఏప్రిల్ 12 (జనంసాక్షి) :** రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలని ఉద్దేశంతో జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ పాదయాత్రలు చేపట్టినట్లు టిపిసి సాధికార ప్రతినిధి ఆవుల రాజు రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ అన్నారు. శనివారం నాడు చిలప్ చెడ్ మండలంలో ఫైజాబాద్, బండపోతుగల్, అజ్జమర్రి గ్రామాలలో జై బాపు జై భీమ్ జై సమ్మిదాన్ భాగంగా నిర్వహించిన పాదయాత్రలో డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ. ఆనాడు స్వాతంత్ర ఉద్యమంలో తెల్ల దొరల నుంచి టైంశాలతో స్వాతంత్రం సాధించిన మహాత్మా గాంధీ మనందరికీ స్ఫూర్తి అని కొనియాడారు. స్వాతంత్ర దేశానికి అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాశారని వివరించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి రాజ్యాంగ స్ఫూర్తిగా పొడుస్తుంది అన్నారు. రాజ్యాంగం ప్రజాస్వామ్య పరిరక్షణకు గాంధీజీ స్మరించుకుంటూ జై బాబు రాజ్యాంగాన్ని రచించిన బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తిగా జై భీమ్, జై సంవిదాన్ చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి ఆవుల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి, ఉపాధ్యక్షుడు పాండరి,విఠల్ రెడ్డి, విశ్వంభర స్వామి, భూమయ్య, సుభాష్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి,దుర్గాచలం,చిరంజీవి, రవి, బుచ్చిరెడ్డి, మల్లేశం,లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పాపయ్య,పరశురాం రెడ్డి, సుధీర్ రెడ్డి, బాబు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలు కడుపునిండా అన్నం తినాలన్నదే ప్రభుత్వ ధ్యేయం

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల, ఏప్రిల్ 12 (జనంసాక్షి) :** నీరు పేదలు కడుపునిండా అన్నం తినాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని, సన్న బియ్యంతో లబ్దిదారులు సంతోషంగా కడుపునిండా తినగలు గుతున్నారని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శనివారం చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోని కందాడ మాణిక్యం ఇంటిలో కుటుంబ సభ్యులతో కలిసి భోజన కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య పాల్గొన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పేదవారు కడుపునిండా ఆనందంగా తినాలనే ఉద్దేశంతో ప్రభుత్వం లబ్దిదారులకు సన్న బియ్యం సరఫరా చేస్తుందన్నారు. రేషన్ కార్డు ద్వారా అందజేసిన సన్న బియ్యంతో వండిన ఆహారం చాలా బాగుందని అన్నారు. లబ్దిదారులు కూడా సన్న బియ్యంతో అన్నం తిని ఆనందం వ్యక్తం చేసి సన్న బియ్యాన్ని సరఫరా చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారని అన్నారు. చౌక ధరల దుకాణాల ద్వారా ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తుందన్నారు. నిరుపేదలు కడుపు నింపడంతో పాటు వారి కళ్ళల్లో వెలుగులు నింపాలన సంకల్పంతోనే ప్రభుత్వం ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్లు దేవర వెంకటరెడ్డి, గౌనే ప్రతాప్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి గుండాల రాములు, మర్పల్లి కృష్ణా రెడ్డి, మాజీ సర్పంచ్ భీమయ్య, మండల కాంగ్రెస యూత్ ప్రెసిడెంట్ మల్గారి కార్తిక్ రెడ్డి, మద్దెల శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ గంగి యాదయ్య, పాత్రికేయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# యాలాల్‌లో నకిలీ పత్తి విత్తనాల పట్టివేత

- టాస్క్‌ఫోర్స్, అధికారుల దాడుల్లో 22 క్వింటాళ్లు స్వాధీనం
- ఇద్దరు విక్రయేతరుల అరెస్టు, మరొకరి పరారీ
- వివరాలు వెల్లడించిన వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి



**వికారాబాద్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 12 (జనం సాక్షి) :** సీజన్ రాకముందే పత్తి రైతులను పల్టీ వేసేందుకు నకిలీ విత్తనాలు విక్రయించేందుకు వ్యాపారులు వేసుకున్న ప్లాన్ బెడిసి కొట్టింది. జిల్లా టాస్క్ ఫోర్స్, పోలీసులు, వ్యవసాయ అధికారులు సమన్వయంతో చేసిన ఆపరేషన్ ద్వారా నకిలీ విత్తనాల వ్యాపారుల గుట్టు రట్టయ్యింది. మొత్తం ముగ్గురు వ్యాపారుల్లో ఇద్దరు పట్టుబడగా, మరో వ్యాపారి పరారయ్యాడు. ఈ ఆపరేషన్ ద్వారా రూ. 44లక్షల విలువైన 22 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను పోలీసులు స్వాదీనం చేసుకున్నారు. శనివారం వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం యాలాల మండలంలో ఈ ఆపరేషన్ పకడ్బందీ జరిగింది. తాండూరు డీఎస్పీ కార్యాలయంలో వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి స్థానిక డీఎస్పీ బాలకృష్ణారెడ్డితో కలిసి వివరాలను వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్నమయ్య జిల్లా కురచాల కోటకు చెందిన నన్నపనేని శివ నాగేశ్వర్ రావు, కొత్తకోటకు చెందిన ఎం. నారాయణ రెడ్డి, గుంటూరు జిల్లా దాసరి శ్రీనివాస్ రావులు గత పదేళ్లుగా కర్ణాటక రాష్ట్రం కురిపల్లిలో ఉంటూ నకిలీ విత్తనాల వ్యాపారం గుట్టుగా సాగిస్తున్నారు. పత్తి పంట సాగు సీజన్ లో రైతులకు విత్తనాలు అమ్మకాలు చేస్తే అధికారులు పట్టుకుంటారని.. సీజన్‌కు రెండు నెలల ముందే అమ్మకాలు చేస్తే ఎవ్వరికి అనుమానం రాదని ప్లాన్ వేసుకున్నారు. ఈ క్రమంలో ఈ ముగ్గురు శనివారం యాలాల మండలం బాగాయిపల్లి చౌరస్తాకు కొద్ది దూరంలో ప్లాస్టిక్ సంచుల్లో నకిలీ పత్తి విత్తనాలను విక్రయించేందుకు తెచ్చారు. అప్పటికే విశ్వసనీయ సమాచారం అందుకున్న జిల్లా టాస్క్ ఫోర్స్ ఇను స్పెక్టర్ అన్వర్ పాష, తాండూరు రూరల్ సీఐ వై.నగేష్ లు టాస్క్ ఫోర్స్ బృందం, యాలాల పోలీసులు, వ్యవసాయ శాఖ ఏఈఓ ఎ. శ్వేతల బృందం వీరిని పట్టుకునేందుకు ఆపరేషన్ చేపట్టారు.బాగాయి పల్లి చౌరస్తా సమీపంలో ఈ ముగ్గురు అనుమానాస్పద కనిపించడంతో పట్టుకునేందుకు వెళ్లారు. అది గమనించిన నారాయణ రెడ్డి పారిపోగా మిగతా ఇద్దరు నన్నపనేని శివనాగేశ్వర్ రావు, దాసరి శ్రీనివాస్ రావు లను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ప్లాస్టిక్ సంచులలో ఉన్న విత్తనాలకు ఎలాంటి లేబుళ్లు, లాట్, బ్యాచ్, డేట్ లేకపోవడంతో యాలాల వ్యవసాయ శాఖ అధికారిణి శ్వేత నకిలీ విత్తనాలుగా నిర్ధారించారు. రూ.44 లక్షల విలువైన 22 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను స్వాదీనం చేసుకున్నారు. ఈ మేరకు ముగ్గురు వ్యాపారులపై కేసు నమోదు చేయడం జరుగుతుందని, పరారీలో ఉన్న నిందితున్న కూడా పట్టుకుంటామని జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రైతులు నకిలి విత్తనాలపై జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అపరిచిత వ్యక్తుల వద్ద గానీ, డీలర్ల వద్ద గాని విత్తనాలను కొనుగోలు చేసే సమయంలో లేబుల్, లాట్, తయారీ తేది, గడువు వంటి వివరాలను సరిచూసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయాలు చేపడితే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యాలాల ఎస్ఐ గిరన్న, టాస్క్ ఫోర్స్, పోలీసుల బృందం పాల్గొన్నారు.

# పేదోడి సొంతింటి కల నెరవేరుస్తాం...

- సన్నబియ్యం సరఫరాతో అన్ని వర్గాల్లో సంతోషం
- రోడ్ల నిర్మాణం కోసం మరిన్ని నిధులు
- తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



**వికారాబాద్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 12 (జనం సాక్షి) :** అర్హులైన ప్రతి పేదవాడికి సొంత ఇంటి కలను నెరవేరుస్తానని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ నియోజకవర్గ పర్యటనలో భాగంగా శనివారం ధారూర్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఇందిరమ్మ మోడల్ హౌస్ కు భూమి పూజ నిర్వహించారు. గురుదొట్ల నుండి టేకులగడ్డ తండా వరకు 3.20 కోట్ల వ్యయం, మైలారం నుండి మైలారం కొత్త తండా వరకు 2.40 కోట్ల వ్యయంతో ఎస్టి ఎస్డిఎస్ఎఫ్ నిధుల ద్వారా రోడ్డు నిర్మాణాలు చేపడుతున్నట్లు స్పీకర్ తెలిపారు. అదేవిధంగా ఆర్ అండ్ బి నిధులతో నాగారం నుండి వికారాబాద్ వరకు 90 కోట్ల వ్యయంతో చేపట్టే నూతన బి.టి. రోడ్లకు స్పీకర్ శంకుస్థాపన గావించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో స్పీకర్ మాట్లాడుతూ... వికారాబాద్ నియోజకవర్గంను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. ఇల్లు లేని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రజల రవాణా సౌకర్యార్థం ఎన్ని నిధులైన వెచ్చించి రోడ్ల నిర్మాణాలు చేపడతామని స్పీకర్ అన్నారు. గ్రామాల్లో అవసరాల మేరకు సిసి రోడ్ల నిర్మాణాలకు చర్యలు చేపడతామని ఆయన తెలిపారు.శంకుస్థాపన కార్యక్రమాల్లో ఆర్టిఏ మెంబర్ జాఫర్, హౌసింగ్ ఇ.ఇ. కృష్ణయ్య, ఆర్ అండ్ బి ఇఇ శ్రీధర్ రెడ్డి, తహసిల్దార్ సాజిదా బేగం, ఎంపీడీఓ నర్సింలు, అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. అనంతరం గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యం కోసం పెద్ద మొత్తంలో రోడ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ శనివారం నియోజకవర్గ పర్యటనలో భాగంగా కోట్ పల్లి మండలంలో పర్యటించి పిడబ్ల్యుడి రోడ్డు నుండి బార్వాద్ తాండా, మద్గుల తండా వరకు కోటి 50 లక్షల వ్యయంతో నిర్మించే బి.టి. రోడ్డు పనులకు కు శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సన్న బియ్యం పంపిణీ వల్ల ప్రజలు తమ ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు వెళుతుందని స్పీకర్ ఈ సందర్భంగా తెలిపారు. ముందుగా సేవాలాల్ మహారాజ్ మందిరాన్ని దర్శించుకున్నారు.

## అట్టహసంగా మత్తడి పోచమ్మ జాతర



**పాపన్నపేట, ఏప్రిల్ 12 (జనంసాక్షి) :** కుర్తివాడ గ్రామంలో మాత శ్రీ మత్తడి పోచమ్మ జాతర శనివారం అట్టహసంగా ప్రారంభమయ్యింది.అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపట్టారు.ధవళ పౌర్ణమి పురస్కరించుకొని జరిగే మూడు రోజుల జాతర ఉత్సవాలలో భాగంగా శనివారం ఎడ్ల బండ్లను ఊరేగించారు.జోడేడ్ల జోరు..బండ్ల హొరు,డప్పు చప్పుళ్ళ,యువకుల నృత్యాలతో సందడి నెలకొంది.ఈజాతర కు మిన్ పూర్,దౌలాపూర్,యూసుఫ్ పేట్ పలు గ్రామాల నుండి ప్రజలు తరలివచ్చారు.భక్తుల సౌకర్యార్థం ఉత్సవ కమిటీ తగు ఏర్పాట్లు చేసింది.అమ్మవారికి బోనాలు సమర్పించడం,రథోత్సవంతో ఈ జాతర ముగుస్తుంది.

## వైభవంగా తిమ్మప్ప స్వామి కళ్యాణోత్సవం



**మల్దకల్, ఏప్రిల్ 12 (జనంసాక్షి) :** ఆదిశిల క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో పౌర్ణమి శనివారం సందర్భంగా శ్రీనివాసుని కళ్యాణం వైభవంగా జరిగింది. దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో దేవునిపల్లి శైలజ విజయ్ కుమార్ కళ్యాణోత్సవం నిర్వహించగా పలువురు భక్తులు పాల్గొన్నారు.అలాగే కోడుమూరు పట్టణానికి చెందిన తట్టే శంకరమ్మ సిద్ధప్ప దంపతులు నూతన విడిది గృహ నిర్మాణానికి పూనుకోగా అట్టి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.దేవాలయానికి వచ్చిన భక్తులకు దేవాలయం తరఫున భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర రావు,సవారన్న,పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ ప్రత్యేక చొరవతో పెండింగ్ దరఖాస్తులు పూర్తి



**కొండాపూర్, ఏప్రిల్ 12 (జనం సాక్షి) :** మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో కులం, ఆదాయం,నివాసం, మొదలైన సర్టిఫికెట్లు శనివారం నాటికి వచ్చినటువంటి అప్లికేషన్లు నూతనంగా వచ్చిన తాసిల్దార్ బి. అశోక్ ప్రత్యేక చొరవ తీసుకుని దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలించి పెండింగ్ లేకుండా పూర్తి చేశారు. ప్రభుత్వం నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం,'పథకాన్ని ప్రారంభించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు రాయితీ రుణాలు ఇవ్వడానికి దరఖాస్తు చేసుకొనుటకు కావలసిన ధ్రువపత్రాలు కులం, ఆదాయం, నివాసం, తప్పనిసరి కావడంతో మండల తాసిల్దార్ కార్యాలయంలో పెండింగ్ లో ఉన్న సర్టిఫికెట్లను తాసిల్దార్ ప్రత్యేక చొరవతో తన సిబ్బందితో కలిసి దరఖాస్తులను పూర్తి చేశారు. దరఖాస్తు చేసుకున్న ఆర్జీదారులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా ధ్రువపత్రాలు పూర్తి చేయడం జరిగింది.

# పదకొండు సంవత్సరాల మిస్టరీకి తెర

- కూనమనేని తేజ సాయి కేసు
- ఒక యువకుడి గల్లంతు కేసు కాదు
- ఇది ఒక కుటుంబం ఆశల గల్లంతు
- జిల్లా ఎస్పీ ఉదయ్ కుమర్ రెడ్డి



**మెదక్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 12 (జనం సాక్షి) :** ఇంజనీరింగ్ చదువుతున్న యువకుడు తల్లిదండ్రులకు చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లిపోయాడు.. పదకొండేళ్లుగా ఆచూకీ లేదు.. ఎక్కడ ఉన్నాడో తెలియని తల్లిదండ్రులు ఆశలు వదులుకున్న తరుణంలో రంగంలోకి దిగిన పోలీస్ లు వారం రోజుల్లో యువకుడి ఆచూకీ పట్టుకొని పదకొండేళ్ల నిరీక్షణకు పోలీసులు తెరదించారు. ఇందుకు సంబంధించిన వివరాలను మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వెల్లడించారు. మెదక్ జిల్లా పాపన్నపేట మండలం కుర్తివాడ కు చెందిన కూనమనేని శారద, శ్రీనివాస్ రావుల కుమారుడు కూనమనేని తేజ సాయి డి ఆర్ కే ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం 2014 లో చేరాడు. తల్లిదండ్రులపై భారం కావద్దన్న ఉద్దేశ్యం తో 7 సెప్టెంబర్ 2024 లో ఎవరికీ చెప్పకుండా వెళ్ళిపోయాడు. కొన్నాళ్ళ పాటు ఆచూకీ కోసం గాలించినా.. ఎలాంటి సమాచారం లేకపోవడం తో తిరిగి వస్తాడని ఆశ తో ఉన్నారు. పదేళ్లు గడిచిపోయినా తేజ సాయి కి సంబంధించి ఎలాంటి సమాచారం లేకపోవడంతో 3 ఏప్రిల్ 2025 న పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కు ఫిర్యాదు చేశాడు. పదకొండేళ్లుగా ఆచూకీ లేకుండా పోవడం పై ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. ఎందుకు వెళ్ళాడు. ఏమి జరిగింది అన్నదాని తేల్చేందుకు పోలీసులు చాలెంజ్ గా తీసుకొని విచారణ చేపట్టారు. సాంకేతికతను వినియోగించి తేజ సాయి బెంగళూరు లో ఉన్నట్టు గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారు. పదకొండేళ్ల పాటుగా మిస్టరీ గా ఉన్న ఆచూకీ కి పోలీసులు తెర దించారు.

### లక్ష్య సాధన కోసమే వెళ్ళా : తేజసాయి

జీవితంలో ఉన్నతంగా ఎదగాలన్న లక్ష్యం తోనే ఇంటి నుంచి వెళ్ళిపోయాను. బెంగళూరు లో ఉంటూ అక్కడే జీవనం సాగిస్తున్నట్టు చెప్పాడు. తల్లిదండ్రుల పై ఆధార పడకుండా ఏదైనా సాధించాలన్న ఉద్దేశ్యంతో వెళ్ళాను. ఆర్థికంగా బలోపేతం ఆయన తర్వాతనే ఇరవై ఏళ్లకు వస్తానని లక్ష్యం పెట్టుకున్నట్లు చెప్పాడు. ఇక తల్లిదండ్రుల వద్దనే ఉంటానని తెలిపారు.

### ఒక యువకుడి గల్లంత కేసు కాదు - ఇది ఒక కుటుంబం ఆశల కథ

ఈ కేసు కేవలం ఒక యువకుడి గల్లంతు కేసు కాదు, ఇది ఒక కుటుంబం ఆశల కథ. తేజ సాయి తల్లిదండ్రులు 11 సంవత్సరాలుగా తమ కుమారుడి కోసం నిరంతరంగా ఎదురు చూస్తున్నారు. ఇప్పుడు మెదక్ జిల్లా పోలీసులు చూపుతున్న చొరవ, సమర్థత, మరియు సాంకేతిక పరిజ్ఞానం వల్ల ఈ కుటుంబానికి కొత్త ఆశలు చిగురించాయి. ఈ కేసు డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు ప్రసన్నకుమార్ పర్యవేక్షణలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి, సబ్-ఇన్‌స్పెక్టర్ ఎస్. శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో పునఃవిచారణకు వచ్చి విజయవంతంగా పరిష్కరించారు. ఈ మిస్టరీని విప్పడంలో కీలకపాత్ర పోషించినందుకు జిల్లా ఎస్పీ డి.ఉదయ్ కుమార్ రెడ్డి అబినంధించారు.

# ‘యువ వికాసం’ పొందేదెలా..?

- కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలకు ఇచ్చిన అర్జీలు పెండింగ్
- వరుసగా మూడు రోజుల సెలవులతో వాటి జారీకి ఇబ్బందులు
- 14న ముగియనున్న దరఖాస్తు గడువు
- ఆందోళనలో యువత

**వనపర్తి బ్యూరో, ఏప్రిల్ 12 (జనంసాక్షి) :** యువత స్వయం ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు గడువు ఈ నెల 14 (సోమవారం)తో ముగియనుండగా.. అవసరమైన ధ్రువపత్రాలు అందక లక్షల మంది ఆందోళన చెందుతున్నారు. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం తహసీల్దారు కార్యాలయాల్లో అర్జీలు పెండింగ్‌లో ఉన్నాయి. మరోవైపు రెండో శనివారం, ఆదివారం, సోమవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు పనిచేయవు. దీంతో ఈ పెండింగ్ అర్జీలు ఎలా పరిష్కారమవుతాయని దరఖాస్తుదారులు ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వం మెరుగైన రాయితీతో రూ.4 లక్షల వరకు విలువైన యూనిట్లు మంజూరు చేయాలని నిర్ణయించడంతో యువత ఈ పథకానికి భారీగా దరఖాస్తు చేసుకుంటోంది. ఇప్పటివరకూ 14 లక్షల మందికి పైగా దరఖాస్తు చేసినట్లు తెలిసింది.

### ఏళ్ల తరువాత పథకం రావడంతో..




ఆరేళ్ల విరామం తరువాత మళ్లీ స్వయం ఉపాధి పథకానికి దరఖాస్తు చేసే అవకాశం రావడంతో రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ యువత ఆశలు పెట్టుకుంది. ఈ పథకం దరఖాస్తుల స్వీకరణ మార్చి 15న ప్రారంభించినా... అప్పటికి రుణాల పరిమితి, కేటగిరీలు, రాయితీ నిధులపై స్పష్టత రాలేదు. పది రోజుల తర్వాత.. అంటే మార్చి 25న ఈ పథకం విధివిధానాలపై ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఆ తరువాత ఈబీసీ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరణ చేపట్టింది. మీసేవ ద్వారా జారీచేసిన కుల ధ్రువీకరణపత్రాలు ఇవ్వాలని స్పష్టంచేసింది. దీంతో గతంలో ఇచ్చిన కులధ్రువీకరణ పత్రాల స్థానంలో మీసేవ ధ్రువీకరణల కోసం యువత పెద్దఎత్తున దరఖాస్తు చేసింది. రేషన్‌కార్డు లేకుంటే ఆదాయ ధ్రువీకరణ ఇవ్వాలని ప్రభుత్వం స్పష్టం చేయడంతో.. లక్షల మంది ఆ పత్రాల కోసం మీసేవ కేంద్రాల్లో దరఖాస్తులు ఇచ్చారు. ఇలా ఇప్పటివరకు మీసేవ కేంద్రాల ద్వారా రెవెన్యూ కార్యాలయాలకు 16 లక్షలకుపైగా కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలకు అర్జీలు వచ్చాయి. వీటిలో 10 లక్షల దరఖాస్తులను మాత్రమే అధికారులు ఆమోదించారు. సర్వర్‌పై ఒత్తిడితో రెవెన్యూ కార్యాలయాల్లో వీటి పరిష్కారం నిలిచిపోతోంది. ఈ పథకం విధివిధానాలు అమల్లోకి వచ్చినప్పటి నుంచి సెలవులు ఎక్కువగా వచ్చాయి. రంజాన్, ఉగాది, జగ్జీవన్‌రామ్ జయంతి రోజుల్లో రెవెన్యూ కార్యాలయాలు పనిచేయలేదు. ప్రభుత్వం ఈ నెల 14వ తేదీని గడువుగా ప్రకటించగా.. ఈ నెల 12, 13, 14 తేదీల్లో ప్రభుత్వ కార్యాలయాలు పనిచేయడంలేదు. దీంతో ధ్రువీకరణ పత్రాలు అందని మంది ఆందోళన చెందుతున్నారు. ఈ పత్రాల కోసం శుక్రవారం యువత భారీసంఖ్యలో కార్యాలయాల వద్ద ఎదురుచూస్తూ కనిపించింది.

### దరఖాస్తు సమయంలోనూ సర్వర్ సమస్యలు

యువ వికాసం దరఖాస్తు చేయడానికి రూపొందించిన ఓబీఎంఎంఎస్ పోర్టల్‌లో సర్వర్ సమస్యలు నెలకొన్నాయి. దరఖాస్తు సమయంలో తరచూ సర్వర్ ఎర్రర్ మెసేజ్ రావడం పరిపాటిగా మారింది. దీంతో ఒక్కో దరఖాస్తు చేయడానికి కనీసం అరగంటకు పైగా ఎదురుచూడాల్సి వస్తోందని యువత పేర్కొంటున్నారు. గడువు ను ఏప్రిల్ 31 వరకు పెంచాలని యువత ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## హైకోర్టు ఉత్తర్వులు బేఖాతర్

- సొసైటీ సీఈఓను ముప్పు తిప్పలు పెడుతున్న పాలకవర్గం
- అధికారుల కటాక్షం కోసం ఎదురుచూపులు




**కొల్చారం, ఏప్రిల్ 12 (జనం సాక్షి) :** హైకోర్టు ఇచ్చిన న్యాయ తీర్పును బేకాతరు చేస్తున్నారు రాజకీయ నాయకులు. రాజకీయ ఒత్తిళ్లకు అధికారులు సైతం పట్టించుకోవడం లేదు. అందుకు నిరసనగా అతను పని చేసే కార్యాలయం బయట మధ్యాహ్న భోజనం చేసి నిరసన ప్రదర్శించారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్న ఘనపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓ సత్యనారాయణరెడ్డి కి, సొసైటీ పాలకవర్గానికి గత కొన్ని సంవత్సరాలుగా వివాదం కొనసాగుతుంది. ఖర్చు చేసిన నిధులకు సంబంధించి ఓచర్లు ఇవ్వాలని సీఈఓ అడగడంతో పాలకవర్గం ఆయనను ఎలాంటి నోటీసు లేకుండానే పక్కన పెట్టింది. అప్పటినుంచి ఆయన వెళ్లని కార్యాలయం లేదు... కలవని అధికారులు లేదు. అయినప్పటికీ న్యాయం జరగకపోవడంతో హైకోర్టుకు వెళ్లాడు. హైకోర్టు జిల్లా కలెక్టర్ తో పాటు ఐదుగురు అధికారులకు నోటీసులు ఇస్తూ కారణం లేకుండా తొలగించడం ఏంటి.? తక్షణమే విధుల్లోకి తీసుకొని, 44 నెలల పెండింగ్ జీతం చెల్లించాలని ఆదేశాలిచ్చింది. గత సోమవారం జిల్లా సహకార అధికారి కరుణాకర్ చిన్నగంపూర్ సొసైటీ కి వచ్చి సత్యనారాయణ రెడ్డికి సీఈఓ గా బాధ్యతలు అప్పగించారు. మూడు రోజులపాటు సాఫీగా విధులు నిర్వహించిన సత్యనారాయణ రెడ్డికి శుక్రవారం చుక్కెదురైంది. కార్యాలయానికి వేసిన తాళం తీయకుండా, సిబ్బంది తాళంచెవి దగ్గర పెట్టుకొని వెళ్లాడు. మధ్యాహ్నం వరకు వేచి చూసిన సీఈఓ కార్యాలయం బయటనే మధ్యాహ్న భోజనం చేశారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని సీఈవో సత్యనారాయణరెడ్డి వేడుకున్నారు.

## ఆపద సమయంలో పోలీసుల సేవలు అమోఘం

- కానిస్టేబుళ్లకు అభినందనల వెల్లువ



**శివ్వంపేటక, ఏప్రిల్ 12 (జనంసాక్షి) :** ఆపద సమయంలో పోలీసుల సేవాలు అమోఘమని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా అన్నారు. శివ్వంపేట మండలం టిక్యా దేవమ్మ గూడెం తాండ కు చెందిన లుంసావత్ రాజు ఇటీవల ఆత్మహత్యకు ప్రయత్నించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆ కీలక సమయంలో స్థానిక పోలీస్ కానిస్టేబుల్స్ అయిన మహేందర్, విష్ణువర్ధన్ లు సకాలంలో ఆ ప్రదేశానికి చేరుకొని రాజుకు సీపీఆర్ చేసి అతడిని ప్రాణాపాయం స్థితి నుంచి రక్షించారు. ప్రచార మాధ్యమాల ద్వారా ఈ విషయం తెలుసుకున్న నవీన్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి, మండల నాయకులు, తన అనుచరులతో కలిసి శనివారం శివ్వంపేట పోలీస్ స్టేషన్ కు వెళ్లి కానిస్టేబుళు మహేందర్, విష్ణువర్ధన్లను అభినందించి, శాలువాలతో ఘనంగా వారిని సన్మానించి, వారికి ప్రోత్సాహకంగా 5 వేల రూపాయల నగదు నవీన్ గుప్తా అందజేశారు. సరైన సమయంలో పోలీసు సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించి ప్రాణాలను కాపాడిన సందర్భంగా మండల వ్యాప్తంగా పోలీసు సిబ్బందికి ప్రజాప్రతినిధులు, నాయకులు, సాధారణ ప్రజానీకం నుంచి కూడా అభినందనల వెల్లువ జరుగుతుంది. ఈ కార్యక్రమంలో శివంపేట ఎస్ఐ మధుకర్ రెడ్డి, ఎఎస్ఐ శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్, మాజీ కోఆప్షన్ నెంబర్ దావూద్, కమలయ్య గారి వెంకటేష్, ప్రభులింగంగౌడ్, షేక్ అలీ, ఇసుగారి అరుణ్ కుమార్, ఈసారపు రాజు గౌడ్, సరిగారి హరికృష్ణ, కమలయ్య గారి సురేష్, వర్రె మహేష్ యాదవ్, మహమ్మద్ షబ్బీర్ పాషా, జీడిపల్లి నాగరాజు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న గ్రామస్తులు



**బిజినపల్లి, ఏప్రిల్ 12 (జనం సాక్షి) :** గత కొన్ని రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ మండలంలోని నంది వడ్డేమాన్ గ్రామానికి చెందిన సాకలి సాయిలమ్మ శుక్రవారం రాత్రి మృతి చెందింది చాకలి సాయిలమ్మ మృతి విషయం తెలుసుకున్న శెట్టి రాజేష్ విష్ణువర్ధన్ రెడ్డి అంతక్రియల కోసం తమవంతు సహాయంగా 5000 రూపాయలు ఆర్థిక సాయం చేశారు. నిరుపేద అయిన సాయిలమ్మ అంతక్రియల కోసం ఆర్థిక శాఖ ఆర్థిక సాయం చేసేమని తెలిపారు. శెట్టి రాజేష్ మాట్లాడుతూ గ్రామంలో చాకలి సాయిలమ్మ అందరితో కలుపుకొని గెలుపుగా ఉండేది అన్నారు సాకలి సాయిలమ్మ గ్రామ ప్రజలకు తీరని లోటు అని సందర్భంగా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పేదవారికి వైద్యం కోసం గ్రామంలోని అందరూ సకాలంలో స్పందించి తమ వంతుగా ఆర్థికంగా సహాయం చేరాలని కోరారు గ్రామస్తులు సంతాపం వ్యక్తం చేశారు కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఊషన్న, సాకలి శంకరు కారుకొండ వెంకటేష్ వీరస్వామి ఉప్పుగంటి సుదర్శన్. అంజి తదితరులు పాల్గొన్నారు.

## వడ్లు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**నిజాంపేట్, ఏప్రిల్ 12 (జనం సాక్షి) :** నిజాంపేట మండల కేంద్రంలోని బాచేపల్లి సొసైటీ ఆధ్వర్యంలో 6 కొనుగోలు కేంద్రాలను శనివారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ సంగారెడ్డి, సంఘ పాలకవర్గ సభ్యులు, మండలఅధ్యక్షుడు శంకర్ గౌడ్,శ్రీకాంత్,గోలి రాములు,రైతులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు బిల్లును రద్దు చేయకుంటే బీజేపీపై యుద్ధమే..

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్
- నల్లబ్యాడ్జిలతో సీపీఐ ఆధ్వర్యంలో ముస్లింల నిరసన



**చేర్యాల, ఏప్రిల్ 12 (జనంసాక్షి) :** వక్ఫ్ బోర్డు బిల్లును రద్దు చేయకుంటే బిజెపిపై యుద్ధం తప్పదని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దేశంలో ముస్లిం మైనారిటీ ప్రజల హక్కులను కాలరాసే వక్ఫ్ సవరణ బిల్లును పార్లమెంటులో రాజ్యసభలో ఏకపక్షంగా ఆమోదించడాన్ని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త ఆందోళనలో భాగంగా శనివారం పట్టణంలోని అంగడి బజార్ వద్ద సీపీఐ ఆధ్వర్యంలో రాజీవ్ రహదారిపై ముస్లిం సోదరులతో కలిసి నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపి ఆందోళన చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశంలోని ముస్లిం మైనారిటీల ప్రజలను వారి హక్కులను కాలరాస్తూ భారత రాజ్యాంగం కల్పించిన సమానత్వపు హక్కు, జాతి, మతం, కులం, లింగ బేధాలు లేకుండా చూడవలసిన ప్రభుత్వాలే మైనారిటీ ప్రజలను వారి ఆస్తులను టార్గెట్ చేసి ఉద్దేశపూర్వకంగా సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా దేశంలోని పార్లమెంటులో ఏకపక్ష ధోరణితో వక్ఫ్ బోర్డు అమెండ్మెంట్ బిల్లును ఆమోదించడం చాలా అన్యాయమని అన్నారు. రాజ్యాంగంలోని మౌలిక సూత్రాలైన స్వేచ్ఛ, సమానత్వం సౌభ్రాతృత్వం, సెక్యులరిజం, సోషలిస్టు, లౌకిక వ్యవస్థకు విఘాతం అని ఆవేదన వ్యక్తం చేశారు. వక్ఫ్ బోర్డు అమెండ్మెంట్ బిల్లులో హక్కులపై అజమాయిషిని ముస్లిమేతర సభ్యులకు అవకాశం ఇవ్వటం అంటే పూర్తిగా మత స్వేచ్ఛను కాలరాయటం తప్ప మరొకటి కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నరేంద్ర మోడీ నిరంకుశ, అప్రజాస్వామిక విధానాలను వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సమాజంలో హిందూ, ముస్లిం, క్రైస్తవ మతస్తులందరూ అన్నదమ్ముల్లా కలిసి ఉన్న వారిని విడగొట్టి మతాల మధ్య, ప్రాంతాల మధ్య, బాషల మధ్య చిచ్చుపెట్టి విభజించు పాలించు రాజకీయాలు చేస్తూ దేశాన్ని నివురు గప్పిన నిప్పులాగా తయారు చేశారన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం వక్ఫ బోర్డ్ బిల్లును ఉపసంహరించకపోతే భవిష్యత్తులో బిజెపిని తరిమికొట్టక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షులు ఎంఎ ముఖిమ్, కార్యదర్శి ఎండి ఆదిల్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, డివిజన్ నాయకుడు జంగిలి యాదగిరి, గూడెపు సుదర్శన్, గోమవరపు నర్సయ్య, రాసూరి శ్రీనివాస్, మౌలానా, నవాజ్, ఎండీ.ఖాజా, నజీమ్, సబీర్, ఇమామ్, షాహీద్, సలీం, ఫహీం, హాజీ పాషా 50మంది పాల్గొన్నారు.

## సృజనాత్మకతను వెలికి తీయడమే ఓపెన్ హౌస్ లక్ష్యం

- పాఠశాల ఛైర్మన్ వీర గోవర్ధన్ రెడ్డి



**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 12 (జనం సాక్షి) :** విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకోవాలని, సృజనాత్మకతను వెలికి తీయడమే ఓపెన్ హౌస్ లక్ష్యం అని ఎర్రవల్లి సరస్వతి ఇంటర్నేషనల్ పాఠశాల ఛైర్మన్ అన్నారు. శనివారం జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి చౌరస్తాలోని సరస్వతి ఇంటర్నేషనల్ పాఠశాల నిర్వహించిన ఓపెన్ హౌస్ కార్యక్రమంలో ఛైర్మన్ వీర గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న పోటీ ప్రపంచంలో ఒత్తిడితో కూడిన విద్యను ప్రైవేట్ పాఠశాల బోధిస్తుండడం తగదన్నారు. సృజనాత్మకతతో కూడిన విద్యను అందించినప్పుడే విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తితో పాటు భవిష్యత్తులో ప్రయోజకులవుతారని అన్నారు. అనంతరం విద్యార్థులు రూపొందించిన ప్రయోగాలను తిలకించి విద్యార్థులకు మెమొంటోస్ సర్టిఫికెట్ ప్రధానం చేసి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ వీర గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ వీర శ్రీనివాస్ రెడ్డి,కరస్పాండెంట్ మధులిక రెడ్డి,ప్రిన్సిపాల్ నందిని కేని,అధ్యాపక బృందం విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రి ముందు ధర్నా



**గద్వాల్ రూరల్, ఏప్రిల్ 12 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రి ముందు ధర్నా నిర్వహించిన మృతుడి భార్య బంధువులు.జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంనికి చెందిన రామకృష్ణ అనే వ్యక్తిని ట్రాన్స్ జెండర్ శివాని చంపేసి జిల్లా ఆసుపత్రిలో శవాన్ని వదిలేసి వెళ్లిందని,ట్రాన్స్ జెండర్ శివానిని సహకరించిన వారిని అరెస్ట్ చేసి న్యాయంచేయాలంటూ లేనిపక్షంలో పెట్రోల్ పోసుకుని చనిపోతానని మృతుడు రామకృష్ణ భార్య పెట్రోల్ డబ్బాతో ఆసుపత్రిలో వాపోయింది.రామకృష్ణ కుటుంబాన్ని ఆదుకోవాలని మృతుడి బంధువులు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ముందు జగ్జీవన్‌రావ్ విగ్రహం దగ్గర రోడ్డుపై బైటాయించి రాస్తారోకో నిర్వహించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని నిందితులను పట్టుకోవడానికి రెండు టీమ్‌లను పంపించడం జరిగిందని తొందర్లోనే కేసు నిజానిజాలు తెలుపుతామని సీఐ టి.శ్రీను తెలిపారు.

# కూలీగా మారిన జిల్లా కలెక్టర్

- ఉపాధి హామీ పనులు ముమ్మరంగా చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 12 (జనం సాక్షి) :** జిల్లా కలెక్టర్ కూలీగా మారాడు... గడ్డపార చేతబట్టి ఉపాధి హామీ కూలీలతో కలిసి అటవీ ప్రాంతంలో ట్రంచ్ తవ్వారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా రామాయంపేట మండలం పర్వతాపూర్ గ్రామంలో శనివారం విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సుమారు రెండు కిలోమీటర్లు కాలినడకన అడవిలోకి వెళ్లి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలు చేస్తున్న ట్రంచ్ పనులను పరిశీలించారు. ఉపాధి హామీ పనులు చేపట్టేందుకు మంచి సీజన్ అని, పెద్ద ఎత్తున లేబర్ ను మొబిలైజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే కూలీల సమస్యలు, కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. కూలీల కుటుంబ వివరాలు, ఉపాధి హామీ కూలీ డబ్బులు, పని వేళలు, తదితరాల విషయాలను అడుగుతూ, వారితో హాయిగా ముచ్చటిస్తూ స్ఫూర్తిని కలిగించారు. ఈ సందర్భంగా ఎంత మంది ఇక్కడ ఈ కూలీ పనులు చేస్తున్నారు? వారి పని వేళలు ఎప్పటివరకు? రోజుకు ఎంత మేర కొలతతో పనులు చేస్తున్నారు? వంటి వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో ఉన్నామని ఉపాధి హామీ పథకం పనులు పెద్ద ఎత్తున చేపట్టేందుకు లేబర్ ను మొబిలైజ్ చేయాలని ఎంపీడీవోను ఆదేశించారు. ఈ మూడు నెలలు అత్యంత కీలకమని చెప్పారు. ఈ మేరకు అధికారులు స్పందిస్తూ.. పర్వతాపూర్ గ్రామంలో 160 మంది ఈ కూలీ పనులు చేస్తున్నారన్నారు. ఎండాకాలం దృష్ట్యా వారి పని వేళలు ఉదయం 7 నుంచి 11 వరకు అని అన్నారు. 5 మీటర్స్ పొడవు, 1 మీటర్ వెడల్పు , 0.5 మీటర్ లోతు పనులు చేస్తున్నారని వారు కలెక్టర్ కు వివరించారు. అలాగే ఉపాధి హామీ పనులకు సంబంధించిన కొలతల పుస్తకాన్ని, జాబ్ కార్డులను, మాస్టర్ రోల్ ను అన్ని రిజిస్టర్ లను స్పష్టంగా నిబంధనలకు అనుగుణంగా సక్రమంగా నిర్వహించాలని, పనుల పురోగతికి సంబంధిత వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలని అధికారులను ఆదేశించారు.

కొలతల్లో వ్యత్యాసం రావొద్దని, సామాజిక తనిఖీల్లో ఇబ్బందులు వస్తాయని స్పష్టం చేశారు. స్వయంగా అక్కడ తీసిన ట్రెంచ్ ల కొలతలు టేప్ తో కొలచి సంతృప్తి వ్యక్తం చేశారు. వేజ్ పెరిగితే మెటీరియల్ కాంపోనెంట్ పెరుగుతుందని అన్నారు. వేసవిలో తగు జాగ్రత్తలు పాటించాలని అదే విధంగా తాగునీరు, నీడ తదితర మౌలిక సదుపాయాల కల్పనపై సంతృప్తి వ్యక్తం చేశారు. వేసవి ప్రభావం ఎక్కువగా ఉన్నందున వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. శరీరం నిర్జలీకరణ (డీ హైడ్రేషన్) కు గురికాకుండా సరిపడా స్వచ్ఛమైన తాగునీరు, ఉత్తేజితులయ్యేందుకు గాను ఓఆర్ఎస్ నీటిని క్రమం తప్పకుండా తాగాలని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కూలీలకు సూచించారు.

కాట్రియాల గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు, అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని మెనూ పరిశీలిస్తూ సంతృప్తి వ్యక్తం చేశారు, అంగన్వాడి సెంటర్లో చిన్నారుల మేధస్సును పాటలు పద్యల రూపంలో పరీక్షించి అంగన్వాడీ పనితీరు పట్ల ఆదర్శంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షాజుద్దీన్, పంచాయతీ సెక్రెటరీ వరలక్ష్మి, ఏపీవో శంకరయ్య, టెక్ని టెక్నికల్ అసిస్టెంట్ శ్రీనివాస్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన




**చేర్యాల, ఏప్రిల్ 12 (జనంసాక్షి) :** కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలు, నిధులపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చేర్యాల మండల బిజెపి అధ్యక్షుడు వడ్లకొండ సంజీవులు గౌడ్ పేర్కొన్నారు. గావ్ ఛలో బస్తి ఛలో కార్యక్రమంలో భాగంగా శనివారం చుంచనకోట, ముస్త్యాల, కొత్తదొమ్మాట, చిట్యాల, రాంపూర్ గ్రామాలలో పర్యటించి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు పౌష్టికాహారం, గ్రామాల అభివృద్ధికి సీసీ రోడ్లు, స్మశాన వాటిక, డంపింగ్ షెడ్డు, ఐదు కిలోల రేషన్ బియ్యం పంపిణీ తదితర సంక్షేమ ఫలాలు కేంద్ర ప్రభుత్వమే ఇస్తుందని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో భాజపా నేతలు ముచ్చంతుల సిద్ధారెడ్డి, తౌట బాలరాజు, కురారం బాలనర్సయ్య, మడికొండ శ్రీనివాస్, భాను చందర్ గౌడ్, పొన్నబోయిన అనిల్, మాచర్ల ప్రవీణ్ గౌడ్, కాల్వ మహేష్, గోపాల్ రెడ్డి, మహేందర్ రెడ్డి, వినయ్, లక్ష్మారెడ్డి, రాములు, రాజు, హరికుమర్, సిద్ధులు, అశోక్, కనకయ్య, మహేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# హడలెత్తిస్తున్న మామిడి ధరలు

**మామిడి పండ్లు @ రూ.200**

**ప్రారంభం నుంచే హడలెత్తిస్తున్న ధరలు**

**ఆసక్తి చూపని వినియోగ దారులు**

**ఆదిలాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి) :** వేసవి కాలం వచ్చిందంటే మామిడి పండ్ల రుచులు చూడాలనిపిస్తుంది. ముఖ్యంగా పేద, సామాన్య కుటుంబంలో పానకం రుచుల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. కానీ ఇప్పుడు పరిస్థితి ఇంకోలా ఉంది. కిలో మామిడి పండ్ల ధర ఇప్పుడు 200ల ధర పలుకుతుండడం విశేషం! వీటి ధరలను చూసి వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు. మామిడి పండ్ల ధరలపై జనంసాక్షి అందిస్తున్న ప్రత్యేక కథనం..

ఇంటికి వచ్చిన అతిథులకు ఎంచక్కా మామిడి పండ్ల పానకం రుచులను చూపిద్దామని ప్రతీ కుటుంబంలో ఇప్పుడు అదే ఆలోచన మెదులుతూ ఉంటుంది. ఎందుకంటే ఈ పండ్లు ఒక్క వేసవి కాలంలోనే లభిస్తుంటాయి కాబట్టి. వివిధ రకాల మామిడి పండ్లు మార్కెట్లో లభిస్తుంటాయి. పండును బట్టి వాటి ధర ఉంటుంది. కానీ ఈసారి వాటి ధరలకు అమాంతం రెక్కలొచ్చాయి. పానకం రుచులకు కాస్త అడ్డుకట్ట వెయ్యాల్సిన సందర్భంగా వచ్చి పడింది. అందరికీ మామిడి పండ్ల పానకం అంటే అమితమైన ప్రేమ ఎప్పుడెప్పుడు పానకం చేసుకుని లాగిద్దమా అనే ఆలోచన ఉంటుంది. పేద, మధ్య, ధనిక కుటుంబాల తేడా అనే లేకుండా ప్రతీ ఇంట్లో ఈ పండ్లపై ఆసక్తి ఉంటుంది. వేసవి కాలంలో మామిడి పండ్లు విరివిగా లభిస్తుంటాయి. ధరలు కాస్త అటూ ఇటూ అయినా సరే వీటి తీపిని రుచి చూడాల్సిందే. కానీ ఈసారి మాత్రం వీటి ధరలు ఎవరికి అందకుండా కొండెక్కి కూర్చున్నాయి. ఎంతగా అంటే గతంలో ఎన్నడూ లేని విధంగా మార్కెట్లో ఈ పండ్లు కిలోకు 200ల రూపాయల ధర పలుకు తుండడం గమనార్హం. గతంలో 60, రూపాయలనుంచి 100 రూపాయల కిలో ధర పలికిన ధరలు ఇప్పుడు ఏకంగా 200ల రూపాయలు పలకడంపై మార్కెట్లో ప్రజలు చర్చించు కోవడం కనిపిస్తుంది.



జిల్లాలో ఎక్కడ చూసినా వీటి ధరలు దడ పుట్టిస్తున్నాయి. పండ్లు కొందామని మార్కెట్లోకి వెళ్తున్న వినియో గదారులు పెరిగిన వీటి ధరలు చూసి ముక్కున వేలేసుకుంటున్నారు. గతంలో ఎప్పుడూ లేని ధరలు ఇప్పుడు ఇంతగా పెరిగి పోవడం ఏంటని ఒకింత ఆశ్చర్యానికి గురి అవుతున్నారు. ఇక పేద సామాన్య ప్రజలు వీటిని కొనేందుకు ఆమడ దూరంలో ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రారంభంలోనే వీటి ధరలు ఇలా మండిపోతే మిగిలిన రెండు నెలల కాలంలో ఇంకెంత ధరలు పెరిగిపోతాయోనని ఆందోళనకు గురి అవుతున్నారు. మార్కెట్లో అన్ని ధరలు పెరిగి పోతున్నాయి. ఇప్పుడు మామిడి ధరలు కూడా పెరిగి పోవడంను ప్రజలు జీర్ణించు కోలేక పోతున్నారు. తద్వారా మామిడి పండ్ల రుచికి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. వేసవిలో జిల్లాకు మహారాష్ట్ర, హైదారాబాద్, ఆంధ్ర ప్రదేశ్ వంటి ప్రాంతాలనుంచి పెద్ద ఎత్తున మామిడి పండ్లు మార్కెట్లో ప్రతీరోజూ దిగుమతి అవుతుంటాయి. వీటిని కొనేందుకు అదే స్థాయిలో వినియోగ దారులు ఉంటారు. అందుకే వీటికి అంత డిమాండ్ ఉంటుంది. కానీ ఈసారి పెరిగిన ధరల కారణంగా కొనేందుకు వెనకడుగు వేస్తున్నారు. ఒక వేళ గత్యంతరం లేక కొన్న కిలోకు బదులు అర కిలో మాత్రమే కొంటుండడం గమనార్హం. ఇలా ఆలోచించి మరీ పండ్లను కొనాల్సిన పరిస్థితి ఏర్పడింది. చుట్టపు చూపుగా వచ్చిన అతిథులకు ఈసారి మామిడి పండ్ల పానకం రుచులు అందకుండా పోతున్నాయి.

**జిల్లాలో మామిడి చెట్ల తోటల పెంపకం అంతంత మాత్రమే.**

జిల్లాలో మామిడి చెట్ల తోటల పెంపకం అంతంత మాత్రంగానే కనిపిస్తుంది. అవి కూడా అక్కడక్కడ మాత్రమే కనిపిస్తాయి. చెట్ల పెంపకంపై అవగాహన లేకపోవడం కారణంగా దూర ప్రాంతాలపైనే ఆదారా పడాల్సిన పరిస్థితి నెలకొంది. అందుకే ధరలు పెరిగిన గత్యంతరం లేక ధర ఎక్కువైనా ప్రజలు కొనుగోలు చేస్తున్నారు. పక్కనే మహారాష్ట్రా ఉండడం వల్ల అక్కడి నుంచి జిల్లాకు టన్నుల కొద్ది పండ్లు దిగుమతి అవుతుంటాయి.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలి**

**ప్రైవేట్ ఆస్పత్రిలో డబ్బు వృధా చేసుకోవద్దు**

**మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి : ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి**



**మునగాల, ఏప్రిల్ 12(జనంసాక్షి):**

ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఒక కోటి 56 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. అన్ని రకాల ఇన్ పేషెంట్ సేవలు మెరుగ్గా అమలు చేయాలని సూచించారు. ఆసుపత్రిలో ఉచితంగా నిర్వహించే వైద్య పరీక్షలు అందరూ వినియోగించుకోవాలని కోరారు. ప్రైవేటు ఆసుపత్రులలో డబ్బు వృథా చేసుకోవద్దని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల సేవలు లభిస్తున్నాయని, ప్రజలు వినియోగించుకోవాలన్నారు. భవిష్యత్తులో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ట్రామ కేర్ సెంటర్ ను ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి డాక్టర్ కోటా చలం, ఆర్డీవో సూర్యనారాయణ తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి రవీందర్, పుష్పలత, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి, కొలిశెట్టి బుచ్చిపాపయ్య, నల్లపాటి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ ఎలక బిందు నరేందర్ రెడ్డి, ఉప్పల జానకి రెడ్డి, కాలే సామేలు, గంధం సైదులు, వైద్యశాల సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## స్టేట్ బార్ కౌన్సిల్ ఎన్నికలపై వ్యూహరచన



**ఖమ్మం, (జనం సాక్షి):**

త్వరలో జరగబోయే తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో ఇండియన్ మాల లాయర్స్ అసోసియేషన్ తరపున పోటీ చేస్తున్న మర్రి ప్రకాష్ గెలుపు కొరకు రాష్ట్ర మాల మహానాడు జాక్ కన్వీనర్ దామల సర్వయ్య తో ఇండియన్ మాల లాయర్ల అసోసియే షన్ అధ్యక్ష కార్యదర్శులు రెంటాల ఆనంద్, మర్రి ప్రకాష్ లతో పాటు తెలంగాణా ఎంప్లాయిస్ అసోసియేషన్ అఫ్ మాల ఉమ్మడి జిల్లా బాద్యులు జంగం లక్ష్మణ్ రావు, జమ్మి జైపాల్, సి హెచ్ కనకయ్య లతో పాటు మాల జర్నలిస్టులు డి నాగరాజు,అడ్వకేట్స్ పిడతల రామ్మూర్తి, యూ రామకృష్ణ , కే విజయ్, డి రాకేష్ తదితరులతో సమ్మాలోచనలు జరపడం జరిగినది. యావత్ తెలంగాణ మాల లాయర్స్ అందరు మర్రి ప్రకాష్ గెలుపుకు కృషి చేసి స్టేట్ బార్ ఎన్నికల్లో మాలల సత్తా చూపించాలని దామల్ల సర్వయ్య ఆకాంక్షించారు. మాలలు సంగటితం కాకపోతే భవిష్యత్తులో అనేక రకాలుగా ప్రమాదం పొంచి ఉందని అన్నారు. రాష్ట్ర వ్యాపితంగా ఉన్న మాల లాయర్లు ఈ విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు.. కార్యక్రమంలో దామాల సర్వయ్య ని ఇండియన్ మాల లాయర్ల తరపున మరియు తెలంగాణా మాల ఎంప్లాయిస్ మరియు జర్నలిస్టు ల తరపున సన్మానించడం జరిగినది.

# రాజ్యాంగంపై చైతన్య సదస్సులు నిర్వహించాలి..

**ప్రతి ఒక్కరు హక్కుల కోసం పోరాడాలి..**

**కాంగ్రెస్ అబద్దాలతో కాలం వెళ్లదీస్తుంది..**

**బిజెపికి మతాలపై ఉన్న ప్రేమ, పేదల సంక్షేమంపై లేదు..**

**మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్..**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో/ కాటారం, (జనంసాక్షి):**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంపై ప్రజల్లో అవగాహన పెంచాలని, అందుకు ప్రభుత్వం చైతన్య సదస్సులు నిర్వహించాలని బీఆర్ఎస్ నేత, మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బహుజన సేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ స్తూపాన్ని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, మాజీ జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్‌తో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం బిఆర్ఎస్ నేత జక్కు రాకేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాజ్యాంగంపై పూర్తి అవగాహన కలిగి ఉండి, హక్కులపై ధైర్యంగా పోరాడాలని చెప్పారు. రాజ్యాంగంపై అవగాహన ఉంటేనే ధైర్యంగా ప్రశ్నించే తత్వం ఏర్పడుతుందని తెలియజేశారు. విద్యార్థి దశ నుండే రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించుకోవాలని అన్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో వివిధ సంఘాలు, ప్రజల్లో రాజ్యాంగంపై అవగాహన కల్పించడం కోసం కృషి చేయడం అభినందనీయం అన్నారు. అంబేద్కర్ వారసులుగా ప్రజలందరికీ అవగాహన కల్పించేందుకు కృషి చేయాలన్నారు. భారత రాజ్యాంగం ప్రకారం అందరికీ సమాన హక్కులు ఉండాలని, సమానత్వంగా ఉండాలని ఉన్నా, అమలు కావడంలేదని ప్రభుత్వాలు కూడా ఆ దిశగా పనిచేయడం లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్ల పాటు పాలించినా పేదరికం పోలేదన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలతో కాలం వెళ్ళదీస్తుందని అన్నారు. ఇచ్చిన వాగ్దానాలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. మరోవైపు బిజెపి ప్రభుత్వానికి మతాలపై ఉన్న ప్రేమ పేదల సంక్షేమంపై లేదని అన్నారు. దేశంలో ఆర్థిక విధానాలు కుప్పకూలిపోయాయని, 50 అంశాలలో ప్రపంచ స్థాయిలో ఉన్న పోటీ



చూస్తే మన దేశం చాలా వెనుకబడి ఉందని అన్నారు.

**- అంబేద్కర్ ఆశయాలను ప్రభుత్వాలు నీరుగార్చాయి: మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్..**

అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలు నేరుగార్చాయని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. కాటారం మండల కేంద్రంలో భారత రాజ్యాంగ స్థూపం ఆవిష్కరించడం అభినందనీయమని తెలిపారు. ఈ ప్రాంతంలో ఓట్ల కోసం వచ్చేటప్పుడు ఓ వేశం, పదవులు వచ్చాక మరో వేషం వేస్తారని ఆరోపించారు. అబద్ధాలు చెప్పడం మోసాలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ముందు ఉందని విమర్శించారు. ఎన్నికల ముందు మహిళలకు రూ.2500లు వేస్తామని హామీ ఇచ్చారని, ఇంతవరకు వారికి డబ్బులు ఎందుకు పడడం లేదని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే షాడోలా వ్యవహరిస్తున్నాడని పేదల బాగోగులు పట్టించుకోవడం లేదన్నారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వాలు ముందుకు సాగడం లేదని, ఇంకా అంటారానితనం సమాజంలో నడుస్తుందని రాజ్యాంగంపై ప్రజల్లో అవగాహన పెంచాలని సమానత్వాన్ని అమలుపరచాలని చెప్పారు.ఏ కార్యక్రమం చేపట్టినా భావితరాలకు ఉపయోగపడేలా చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ఆంక్షలు పెడుతూ బీఆర్ఎస్ ను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, పోలీస్ యాక్ట్ నడుస్తుందని, ఈ ప్రాంతంలో కూడా ప్రజా ప్రతినిధులు కాకుండా, పోలీసులే పాలిస్తున్నారని ఆయన విమర్శించారు. అనంతరం పాత్రికేయులకు, వివిధ నాయకులకు భారత రాజ్యాంగం పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు శంకర్, కాటారం మండల అధ్యక్షుడు జోడు శ్రీనివాస్, మంథని మాజీ జడ్పిటిసి తగరం శంకర్ లాల్, మహాముత్తారం మండల పార్టీ అధ్యక్షుడు రాజిరెడ్డి, పలిమెల అధ్యక్షులు జువాజి తిరుపతి, కాటారం మండల యూత్ నాయకులు జక్కు శ్రావణ్, యూత్ అధ్యక్షులు రామిళ్ళ కిరణ్, రాజబాబు, నాలుగు మండలాల మహిళా అధ్యక్షురాలు పాల్గొన్నారు.

## అంజన్న ఆలయ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తా.

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12 (జనంసాక్షి)**



హనుమాన్ జయంతి సందర్భంగా శనివారము వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారం శ్రీ ఆంజనేయ స్వామివారిని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వచనం చేయగా ఆలయ ఈవో నాగారపు శ్రీనివాస్ స్వామివారి శేష వస్త్రాలు ప్రసాదాలను అందజేశారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడుతూ అగ్రహారం జోడ అంజనేయ స్వామి వారిని దర్శించడం జరిగిందని,ఈ నెల 4 నుండి ఆలయంలో స్వామి వారి ఉత్సవాలు ఘనంగా జరుగుతు న్నాయన్నారు. అంజన్న ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు.మన రాష్ట్రంలో హనుమాన్ ఆలయం లేని గ్రామాలు లేవన్నారు. ప్రతి గ్రామంలో హనుమాన్ దీక్షాపరులు ఉన్నారని హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయాల్లో భక్తులు స్వామివారిని దర్శించుకోవడం మంచి పరిణామం అన్నారు. శనివారం సాయంత్రం రథోత్సవానికి ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారన్నారు.గతంలో ఎమ్మెల్యేగా కాకున్నా ప్రతి ఏటా ఆలయానికి వచ్చి స్వామి వారిని దర్శించుకునేవాడినన్నారు.ఆలయ అధికారులు, అంజన్న భక్తుల సూచనల మేరకు సమగ్ర కార్యాచరణ రూపొందించడం జరుగుతుందన్నారు.ఆయన వెంట మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి యువ రైతు బలి

**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 13( జనం సాక్షి)**

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో యువరైతు బలయ్యాడు.పుల్కల్ మండలంలోని మిన్పూర్ తాండ గ్రామపంచాయతీలో శుక్రవారం సాయంత్రం పొలం పనులకు నీళ్లు పెట్టడానికి వెళ్లి యువ రైతు రామవతు రమేష్ (33) మృతి చెందాడు. రమేష్ మృతి చెందడానికి కారకులైన విద్యుత్ శాఖ ఏ ఈ , లైన్మెన్ కారకులని గ్రామస్తుల ఆలపిస్తున్నారు. విద్యుత్ శాఖ నిర్లక్ష్యం వల్లనే రమేష్ నాయక్ మృతి చెందాడని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుర్గారెడ్డి అన్నారు, మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నారు, కుటుంబ పెద్ద మృతి చెందడంతో కుటుంబానికి జీవనోపాధి ఇబ్బందికర పరిస్థితి ఏర్పడిందని అన్నారు. మృతుని కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరఫున రూ.25 వేల అందించామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామచంద్ర రెడ్డి, పోచారం లక్ష్మారెడ్డి, నాయకుని గోవర్ధన్, మల్లారెడ్డి, గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి, సీనియర్ నాయకులు శంకర్ నాయక్, రమేష్ నాయక్, హరి సింగ్, హరినాథ్ నాయక్, గోవింద నాయక్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దృష్టి మరల్చి విలువైన చీరల దొంగతనానికి పాల్పడుతున్న ముఠా అరెస్ట్...

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 12 (జనంసాక్షి)**



: ఆయా షాపుల యజమానుల దృష్టిని మరల్చి చీరల దొంగతనానికి పాల్పడుతున్న ఓ ఘరాణా ముఠాను మియాపూర్ మియాపూర్ పోలీసులు అరెస్టు చేసి శనివారం రిమాండ్ తరలించిన ఘటన చోటుచేసుకుంది. ఈ మేరకు మియాపూర్ ఏసీపీ శ్రీనివాస్ వెల్లడించిన వివరాల ప్రకారం... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణాజిల్లా ప్రాంతానికి చెందిన కొంతమంది ఓ ముఠాగా ఏర్పడి రద్దీగా ఉండే చీరెల, గార్మెంట్స్ షాపులలోకి వెళ్లి రకరకాల చీరలను, విలువైన దుస్తులను కొనుగోలు చేస్తున్నట్టు నటించి షాపు సిబ్బంది, యజమానుల దృష్టిని మరల్చి ఎంతో విలువైన చీరలను తమ హస్త లాఘవంతో దొంగిలించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో ఈనెల 3వ తేదీన మియాపూర్ పరిధి ఫ్రెండ్స్ కాలనీలోని ఓ చీరల షోరూంలో కొన్ని విలువైన చీరలు మాయమయ్యాయి అని చెప్పి మియాపూర్ పోలీసులకు ఫిర్యాదు అందింది. దీంతో సమస్యను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మియాపూర్ పోలీసులు సదరు షాపులోని సిసి ఫుటేజీలు, ఇతరత్రా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి కొంతమంది గుంపులు గుంపులుగా వచ్చి చీరలను కొంటున్నట్టు నటించి షాపు యజమానులకు ఎలాంటి అనుమానం రాకుండా చాలా తెలివిగా చీరలను కొట్టేస్తున్నట్లు వారు గమనించారు. కేసును ఛేదించే క్రమంలో వివరాలను సేకరిస్తుండగా ఇదే తరహా దొంగతనాలు యూసఫ్ గూడ పరిధి మధుర నగర్ లో, కూకట్పల్లి పరిధిలో, సరూర్నగర్ ప్రాంతంలో సైతం జరిగినట్టు తెలుసుకున్నారు. దీంతో సదరు దొంగలను గుర్తించే క్రమంలో తెలివిగా వలపాన్ని ఓ చోట దొంగతనానికి పాల్పడుతున్న కనుమూరి వెంకటేశ్వరరావు, కట్ట యశోద, కంప రమణ, దేవరకొండ సుభాషిణి, సదుపాటి తిరుపతమ్మ, సదుపాటి వెంకటేశ్వరమ్మ, సురుగంటి వెంకటేశ్వర్లు ను రెడ్ హ్యాండెడ్ గా అదుపులోకి తీసుకున్నారు. కాగా వీరు గత 30 సంవత్సరాలుగా ముఠాగా ఏర్పడి విలువైన చీరల దొంగతనానికి పాల్పడుతున్నారని మియాపూర్ పోలీసు అధికారులు తెలిపారు. కేసును త్వరగా చేదించినందుకు మియాపూర్ ఇన్ స్పెక్టర్ ను ఎసిపి శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు.



# నకిలీ వైద్యుడిపై కేసు

## వరంగల్ కాశిబుగ్గలో కలకలం

**వరంగల్ ఎంజీఎం, ఏప్రిల్ 12(జనంసాక్షి):**



వరంగల్ జిల్లా కాశిబుగ్గలో నకిలీ వైద్యుడు సుహానా ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నిర్వాహకుడు జి.సదానందం పై కేసు నమోదు జరిగింది.నకిలీ వైద్యుడు ఆర్ ఎం పి, పి ఎం పి అయిన గుర్రం సదా నందం ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టుతున్న సమాచారం పై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ తనిఖీలు నిర్వహించిం ది.అతను ఇష్టరీతినా ఆశాస్త్రియ పద్ధతుల్లో హై డోస్ ఆంటీ బయోటిక్స్, స్టేరాయిడ్ ఇంజెక్షన్స్ రోగులకు ఇవ్వడం తో పాటు ఫార్మసీ లైసెన్స్ లేకుండా పెద్ద మొత్తం లో మందులు నిల్వ ఉంచారని తనిఖీ అధికారులు గుర్తించారు.ఈ మేరకు ఇంతేజర్‌గంజ్ పోలీస్ స్టేషన్ లో అధికారికంగా రిజిస్టర్ డా డి.లాలయ్య కుమార్ , చైర్మన్ డా కె. మహేష్ కుమార్ లు ఫిర్యాదు చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.ఎన్ఎంసీ చట్టం సెక్షన్లు 34, 54 మరియు టీఎస్ఎంపీఆర్ చట్టం సెక్షన్ 22 ప్రకారం ఈ కేసు నమోదు అయింది. చట్టం ప్రకారం, నకిలీ వైద్యుడికి ఒక సంవత్సరం జైలు శిక్ష లేదా రూ.5 లక్షల వరకు జరిమానా పడే అవకాశం ఉంది.

**ఈ ఘటనపై స్పందించిన పబ్లిక్ రిలేషన్ కమిటీ చైర్మన్ డా. నరేష్ కుమార్ మాట్లాడుతూ,**

“ఆర్ఎంపీలు మరియు పీఎంపీలు నిబంధనల ప్రకారం డాక్టర్లు కారు. వీరు చిన్నపాటి ప్రాథమిక చికిత్స వరకు పరిమితం కావాల్సినవారే. కానీ వైద్య విద్య లేని వారు ఇష్టరీతినా మందులు ఇవ్వడం, సర్జరీలు చేయడం, అబార్షన్లు ప్రోత్సహించడం వంటివి శ్రేయస్కరం కాదు. ఇది ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆటాడటమే.” అని పేర్కొన్నారు .

**ప్రజల జాగ్రత్త తప్పనిసరి:**

అధికారిక డిగ్రీలు కలిగిన, ప్రభుత్వ అనుమతులు పొందిన వైద్యులనే సంప్రదించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అనధికార నకిలీ వైద్యుల సేవలు తీసుకోవడం వల్ల తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు.నకిలీ వైద్యులపై ఫిర్యాదు కోసం వాట్సాప్ ద్వారా 91543 82727 నెంబర్ లేదా ఇమెయిల్ antiquack-erytsmc@onlinetsmc.in చేయవలెనని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ వైస్ చైర్మన్ డా జి. శ్రీనివాస్ సూచించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
13 ఏప్రిల్ 2025

# శేరిలింగంపల్లి అండర్‌పాస్ బ్రిడ్జి సమస్యకు శాశ్వత పరిష్కారం

- పిఎసి చైర్మన్ అరికపూడి

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 12 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి పనులను వీలైనంత త్వరగా పూర్తిచేసి మనుగడలోకి తీసుకురావడం ద్వారా శాశ్వత పరిష్కారాన్ని కనుగొంటామని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. నాలుగు కోట్ల రూపాయల ప్రభుత్వ నిధుల అంచనా వ్యయంతో శేరిలింగంపల్లి రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి వద్ద జరుగుతున్న నాలా విస్తరణ పనులను శేరిలింగంపల్లి జోనల్ అధికారులు, సీనియర్ నాయకులు రఘునాథరెడ్డి తో కలిసి పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జివద్ద వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా కోట్ల రూపాయల నిధులతో బాక్స్ కల్వర్ట్ మరియు వరద నీటి కాల్వ నిర్మాణం పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. మరమ్మత్తు పనులు తుది దశలో



ఉన్నాయని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన చేపట్టాలని ఈ సందర్భంగా అధికారులకు ఆయన సూచించారు. రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి పనులను త్వరలోనే పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని రాష్ట్ర ప్రజాపద్దల కమిటీ చైర్మన్ భరోసాను వ్యక్తంచేశారు. ప్రజలు, ప్రయాణికుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని బ్రిడ్జి మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఉందని, పనుల విషయంలో అలసత్వం ప్రదర్శించకూడదని, పనుల నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని కాంట్రాక్టర్లకు, ఇటు జిహెచ్ఎంసి అధికారులకు పిఎసి చైర్మన్ ఆదేశాలను జారీ చేశారు. సమస్య పునరావృతం కాకుండా కల్వర్ట్ నిర్మాణము విషయంలో అధికారులకు పలు సలహాలు, సూచనలను అరికెపూడి గాంధీ అందజేశారు. ఎన్నో దశాబ్దాల సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయడం జరుగుతుందని, ఎంతో మంది ప్రయాణికులకు, వాహనదారులకు సాంత్వన చేకూరే అవకాశం ఉందని ఆయన తెలియచేశారు. ప్రజలకు సుఖవంతమైన ట్రాఫిక్ రహిత సమాజాం కోసం నిజాయితీగా కృషి చేశామని చైర్మన్ గాంధీ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఈఈ జికెడి ప్రసాద్, డిఈ ఆనంద్, ఏఈ భాస్కర్, నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఎల్లమయ్య, సందీప్ రెడ్డి, నరేందర్ బల్లా, అంజద్ పాషా, షాహిద్, రాహుల్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో త్వరలో ఉప ఎన్నికలు వస్తాయి

- మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



**మొయినాబాద్, ఏప్రిల్ 12 (జనం సాక్షి) :** ఆ తరువాత స్థానిక సంస్థల ఎన్నికలు వస్తాయి.. ఏ ఎన్నికలు వచ్చిన బీఆర్ఎస్ గెలుపు తథ్యమని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి అన్నారు. మొయినాబాద్లోని స్టార్ కన్వెన్షన్లో శనివారం చేవెళ్ల నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ఎన్నికలొచ్చినా బీఆర్ఎస్ని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారనన్నారు. ఇప్పటికే కేసీఆర్ను దూరం చేసుకున్నామని ప్రజలు బాధపడుతున్నారని చెప్పారు. రేవంత్రెడ్డి ఏడాదిన్నర పాలనలో రెండు సార్లు రైతు బంధు ఎగ్గొట్టారన్నారు. మోస పూరిత వాగ్ధానాలతో ప్రజలను మోసం చేసిన రేవంత్రెడ్డి పాలనపై ప్రజలకు వివరించాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ ఈ నెల 27న వరంగల్లో పెద్ద ఎత్తున జరుగుతుందని.. 10 లక్షల మంది ప్రజలు హాజరుకాబోతున్నారన్నారు. అందుకోసం పెద్ద ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు వరంగల్ సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నలుగురు వృద్ధ మహిళలు వరంగల్ సభకోసం తమ పింఛన్ నుంచి రూ.5వేలు విరాళం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొంపల్లి అనంతరెడ్డి, కొత్త నర్సింహ్మారెడ్డి, దేశమొళ్ల ఆంజనేయులు, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు స్వప్న, డీసీసీబీ చైర్మన్ కృష్ణారెడ్డి, మాజీ జెడ్పీటీసీ అవినాశ్రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కొత్తపల్లి తిరుపతిరెడ్డి సుధాకర్ యాదవ్ శంకర్ జగన్మోహన్ రెడ్డి, ప్రభాకర్, గోవర్ధన్రెడ్డి, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# హనుమాన్ శోభాయాత్రలో ఎమ్మెల్యే



**గద్వాల్ రూరల్, ఏప్రిల్ 12 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని హనుమాన్ జయంతి సందర్భంగా విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో హనుమాన్ విజయోత్సవ శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొని హనుమంతుని విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ మాట్లాడుతూ శ్రీరాముడు అరణ్యవాసంలో ఉన్నప్పుడు, ఆంజనేయ స్వామితో శ్రీరాముడికి అనుబంధం ఏర్పడిందని సీతామాతను అపహరించుకు పోయినప్పుడు తిరిగి సీతామాతను శ్రీరాముడికి అప్పగించేంత వరకు ధర్మకార్యంలో శ్రీరాముడికి అండగా నిలిచి రావణాసురుడి అంతం తర్వాత ఈ విజయం హనుమంతుడు లేనిదే మనకు దక్కేది కాదు అని శ్రీరాముడి పట్టాభిషేకం రోజు ప్రజలందరికీ చైత్ర శుద్ధ పౌర్ణమి రోజు,హనుమాన్ జయంతి అని శ్రీరాముడు ప్రకటించిన మాట అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ విజయ మెస్ నాగిరెడ్డి ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు హిందూ బంధువులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామిని దర్శించుకున్న డీఎస్పీ, సీఐ, ఎస్ఐ



**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 12 (జనం సాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో గద్వాల కోటలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం నుంచి బయలుదేరిన హనుమాన్ శోభాయాత్రలో భాగంగా శ్రీ ఆంజనేయ స్వామిని గద్వాల డి.ఎస్.పి వై. మొగిలయ్య, సర్కిల్ ఇన్స్పెక్టర్ టంగుటూరి శ్రీను, గద్వాల పట్టణ ఎస్సై కళ్యాణ్ కుమార్. ఈ సందర్భంగా హనుమాన్ శోభాయాత్ర నిర్వాహకులు డీఎస్పీ, సీఐ, ఎస్ఐ లను శాలువాలతో సన్మానించి సత్కరించారు.

# పద్మశ్రీ వనజీవి రామయ్య స్ఫూర్తితో మొక్కలు నాటాలి

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- వనజీవి (దరిపల్లి) రామయ్య పార్థివదేహానికి నివాళులు

**ఖమ్మం, ఏప్రిల్ 12 (జనం సాక్షి) :** పద్మశ్రీ వనజీవి రామయ్య స్ఫూర్తితో మనమంతా మొక్కలు నాటి సంరక్షించాలని, ఇదే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అవుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి, ఖమ్మం రూరల్ మండలం రెడ్డిగూడెం గ్రామంలో స్వర్గస్తులైన పద్మశ్రీ వనజీవి (దరిపల్లి) రామయ్య పార్థివ దేహానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ వనజీవి రామయ్య ప్రకృతి ప్రేమికుడిగా దేశ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు సాధించారని, ఆయన చేసిన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం పద్మశ్రీ బిరుదుతో సత్కరించిందని, జీవితంలో చివరి క్షణం వరకు మొక్కలు నాటారని మంత్రి తెలిపారు. పద్మశ్రీ వనజీవి రామయ్య వృక్షో రక్షతి రక్షితః అంటూ జీవితాంతం మొక్కల పెంపకంతో గడిపారని, మొక్కలు పెంచితే మానవ సమాజానికి మంచిదనీ, పచ్చదనం ఉంటేనే మనుషులు బతుకుతారు అనీ నమ్మే రామయ్య, చదువు లేకపోయినా, చిన్న కుటుంబం ఐనా మొక్కలు పెంచడం కోసం జీవితాన్ని అర్పించారని మంత్రి తెలిపారు. గత 30 సంవత్సరాలుగా ఏ ప్రభుత్వం ఉన్నప్పటికీ వనజీవి రామయ్యకు ఏది అవసరమైతే ఆ సహాయం అందించడం జరిగిందని అన్నారు. సామాన్యులు



మంచి పని సంకల్పం చేసుకొని చేస్తే ఏ స్థాయికి వెళ్తారో చెప్పేందుకు వనజీవి రామయ్య ఉదాహరణ అని అన్నారు. వనజీవి రామయ్య స్ఫూర్తితో మనమంతా ఆయన గుర్తుగా తలా ఒక మొక్క నాటి సంరక్షించాలని, అప్పుడు రామయ్య ఆత్మ శాంతిస్తుందని మంత్రి పేర్కొన్నారు. వనజీవి రామయ్య స్ఫూర్తి మనమందరం కొనసాగించాలని, ప్రజలకు ఉపయోగపడే పండ్ల మొక్కలు ఐనా ప్రతి ఒక్కరూ పెంచాలని మంత్రి పిలుపునిచ్చారు. వనజీవి రామయ్య కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరఫున ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, రూరల్ తహసిల్దార్ రాం ప్రసాద్, ప్రజాప్రతినిధులు, నగర కార్పొరేటర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేద, బలహీనవర్గాల ఆకాంక్షను నెరవేర్చడమే యాత్ర ఉద్దేశం

- సిరిసిల్ల నియోజవర్గం ఇంచార్జ్ కె.కె మహేందర్ రెడ్డి

**ముస్తాబాద్, ఏప్రిల్ 12 (జనం సాక్షి) :** ముస్తాబాద్ మండలం రామరెడ్డిపల్లి కొండాపూర్ గ్రామంలో మండల అధ్యక్షుడు మరియు గ్రామ శాఖ అధ్యక్షుడు అధ్వర్యంలో నిర్వహించిన జై బాపు జై భీమ్ జై సంవిదాన్ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన రాజ్యంగా పరిరక్షణ యాత్రలో పాల్గొన్న సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కె.కె మహేందర్ రెడ్డి నాయకులు, గ్రామస్థులు భారీగా హాజరైన గ్రామస్థులు. మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి యాత్రను ప్రారంభించిన కేకే.అనంతరం గ్రామంలో పార్టీ జెండాను ఆవిష్కరించి గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించిన కాంగ్రెస్ నాయకులు కేకే మహేందర్మ రెడ్డి మాట్లాడుతూ హనీయుల ఆశయాలను కాపాడడం తో పాటు ప్రజలకు స్వేచ్ఛ ప్రసాదించి రాజ్యాంగాన్ని పరిరక్షించడమే కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ లక్ష్యమని వెల్లడి రాజ్యాంగం పట్ల కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడే దిశగా కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా యాత్రను మొదలుపెట్టిందని పేర్కొన్న కేకే.రాజ్యాంగం ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలో




ఎక్కడ లేని విధంగా అందరికీ సమాన హక్కులు కల్పించారనీ.రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆలోచనలను కాపాడుకుంటూ జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ నినాదంతో ఉద్యమిద్దామని పిలుపునిచ్చిన నాయకులు.గత పాలకుల పరిపాలనాతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని. కాంగ్రెస్ ప్రజా పాలనలో సంతోషణంగా ఉన్నారన్న లీడర్లు కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని.సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందనీ.రాజ్యంగన్ని పరిరక్షించే ఈ ఉద్యమంలో కాంగ్రెస్ పార్టీతో ప్రతిఒక్కరు నడవాలని పిలుపు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు, మార్కెట్ కమిటీ నాయకులు, సీనియర్ నాయకులు,వివిధ గ్రామాల శాఖ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, నాయకులు మరియు బీసీ సెల్, ఎస్సీ సెల్, ఎస్టి సెల్, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# బీజేపీ పథకాలపై ప్రజలకు చైతన్యం చేయాలి



**మల్దకల్, ఏప్రిల్ 12 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఆదేశంసారం బిజెపి పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు పాలమూరు ఎంపీ డికె అరుణమ్మ సూచన మేరకు రాష్ట్రంలో గావ్ చలో బస్తి చలో కార్యక్రమంలో భాగంగా శనివారం జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని చెర్ల గార్లపాడు,కుర్తిరావుల చెర్వు గ్రామాల్లో మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో గావ్ చలో బస్తి చలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూహనుమాన్ జయంతి సందర్భంగా,దేవాలయాలను సందర్శించి,గుడి పరిసరాలను పరిశుభ్రం చేశారు.కేంద్ర ప్రభుత్వం యొక్క సంక్షేమ పథకాల,రైతులకు ఎరువులకు,భారీ రాయితీ, పీఎం కిసాన్, గిట్టుబాటు ధర, స్థానిక సంస్థల కు నిధులు,దేశ భద్రత, విశ్వకర్మ పథకం,ముద్ర యోజన పథకం నరేంద్ర మోడీ ప్రభుత్వం పథకాల గురించి వివరించారు.కేంద్ర ప్రభుత్వం అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాల గురించి గడపగడపకు వెళ్లి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వెంకట్రాంరెడ్డి,వాసురెడ్డి, క్రిష్ణరెడ్డి,బలరాముడు,అశోక్, నరేష్,శేఖర్,హనుమంతురెడ్డి, పురుషోత్తం రెడ్డి,నాగరాజు, నాగరాజు,లక్ష్మణ్,చెర్ల గార్లపాడు యువ నాయకులు విజయ్ గౌడ్, భాస్కర్ గౌడ్, శివ కుమార్ గౌడ్,అంజి గౌడ్, నర్సింహులు,రాముడు తదితరులు పాల్గొన్నారు.

# బివిఆర్ఐటి కళాశాలలో ఏథిన్స్ 2కె25 ఉత్సవాలు



**నర్సాపూర్, ఏప్రిల్ 12 (జనం సాక్షి) :** నర్సాపూర్ సమీపంలోని బీవిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం కళాశాల 28వ వార్షికోత్సవంలో భాగంగా రెండవ రోజు ఎతిన్స్ 2కె25 ఉత్సవాలను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఉల్లాసంగా ఉత్సాహంగా ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా బివిఆర్ఐటి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు అవసరమైన సాంస్కృతిక కార్యక్రమాలను నిరంతరం కల్పిస్తామని తెలిపారు. అనంతరం కళాశాల డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ తమ కళాశాలలో సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా విద్యార్థుల యొక్క కళా సంగీతం నృత్యం నాటకాల ద్వారా సృజనాత్మకంగా తమకు తామే మలుచుకునేందుకు ఈ కార్యక్రమాలు ఉపయోగపడతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సినీ నేపథ్య గాయకుడు సింగర్ కృష్ణ చైతన్య ప్రేమ్ కుమార్ డ్రమ్స్ స్పెషలిస్టులతో సినీ గేయాలతో విద్యార్థులను ఉర్రూతలూగించారు. ఈ కార్యక్రమం డీజీఎం కాంతారావు, మేనేజర్ బాపిరాజు, ఏవో సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎతిన్స్ టూకే టు ఫై కన్వీనర్ బంగారు రాజు, కోఆర్డినేటర్స్ డాక్టర్ దశరథ రామయ్య, డాక్టర్ అనుపమ వివిధ విభాగాల అధిపతులు, బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**నంగునూరు, ఏప్రిల్ 12 (జనం సాక్షి) :** అంగన్వాడి కేంద్రాల ద్వారా సరపరా చేస్తున్న పౌష్టికారాన్ని సద్వినియోగం చేసుకోవాలని అంగన్వాడీ టీచర్ రేణుక అన్నారు. శనివారం పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా నంగునూరు మండలం రాంపూర్ అంగన్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. గర్భవతులు సమయానికి పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. కాన్పు అయ్యేంతవరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఏ ఎన్ ఎం జ్యోతి క్లుప్తంగా వివరించారు. బిడ్డ పుట్టిన తర్వాత రెండు సంవత్సరాల వరకు తల్లి బిడ్డల ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన జాగ్రతలు పాటించాలని సూచించారు. గర్భవతులు, బాలింతల ఆరోగ్యం కోసం అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. మహిళ గర్భవతి అయినప్పటి నుంచి ప్రణాళిక తయారు చేసుకొని ప్రసవం అయ్యేంతవరకు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ లు రేణుక, శ్రీలత, ఆశ వర్కర్ రాధ కృష్ణ, బాలింతలు గర్భవతులు పాల్గొన్నారు.

# రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

- కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు లాభసాటి ఆదాయం
- వనపర్తి ఎమ్మెల్యే కృషి వల్ల రైతుల కన్నీటిలో వెలుగులు
- వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్
- బండారు శ్రీనివాస్ గౌడ్ వెల్లడి

**వనపర్తి బ్యూరో, ఏప్రిల్ 12 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర వ్యాప్తంగా అందుబాటులో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాల లో రైతులు పండించిన పంటను గిట్టుబాటు ధర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వనపర్తి వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ రైతులకు విజ్ఞప్తి చేశారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధరతో పాటు క్వింటాల్ 500 రూపాయలు బోనస్ చెల్లిస్తూ ధాన్యాన్ని కొనుగోలు చేసిందని దీనివల్ల రైతులు లాభసాటిగా లబ్ధి పొందుతున్నారని ఆయన అన్నారు, అంతేకాక వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం పెద్దమందడి మండలం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా తెలిపా, రైతులు పండించిన పంటకు తేమశాతం రాగానే వడ్లను కాంత వేయాలని కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఓపి ఎంఎస్ లో నమోదు చేయాలని ఆయన సూచించారు. కొనుగోలు చేసిన 24 గంటలు లోపు



రైసుమిల్లకు తరలించాలని అవసరమైన వాహనాలు సన్నద్ధం చేసుకోవాలని ఎటువంటి ఆలోచన జరగకుండా చర్యలు తీసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు శ్రీనివాస్ గౌడ్ సూచించారు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కొనుగోలు కేంద్రాలలో రైతులను ఇబ్బంది పడకుండా వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు అన్ని రకాల మౌలిక వసతులతో పాటు త్రాగునీరు, మజ్జిగ, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు నీడ ఉండేందుకు గ్రీన్ టెంట్లు ఏర్పాటు చేసుకోవాలని నిర్వాహకులను ఆయన ఆదేశించారు, సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం ప్రత్యేకంగా 500 రూపాయలు బోనస్ ప్రకటించిందని ఇది ప్రత్యేకంగా రైతు ఖాతాలో దమ చేయడం జరుగుతుందని దాన్యం అమ్మే సమయంలో రైతులు సమర్పించిన బ్యాంక్ ఖాతాలో 48 గంటల్లో బోనస్ డబ్బులు దామన్న చేస్తామని ఆయన పేర్కొన్నారు, రైతులు ఆధార్ కార్డు తో పాటు పట్టాదార్ పాస్ పుస్తకం ఏఈఓ లతో ధ్రువీకరణ పత్రం బ్యాంక్ అకౌంట్ మొబైల్ నెంబర్ కూడా ఇవ్వాలని మార్కెట్ కమిటీ చైర్మన్ రైతులకు విజ్ఞప్తి చేశారు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతులకు ధనరాశులు పండిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి నేటి వరకు మధ్య దళారుల చేతుల్లో రైతులు చిక్కు పోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించుకోవాలని రైతులకు సూచించారు, గతంలో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక మద్యం దళారులు రైతుల శ్రమను దోచుకున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎలాంటి అక్రమాలు జరగకుండా రైతుల శ్రేయస్సుకోసం ప్రభుత్వం స్వయంగా ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని ఈ విషయం ప్రతి ఒక్కరు గమనించి రైతులకు సహకరించి చేతోడు వాదోడుగా ఉండాలని ఆయన పేర్కొన్నారు, ఎవరి ధాన్యం కొనుగోలు కేంద్రం కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ తో పాటు కమిటీ ఉపాధ్యక్షులు కొత్త కాపు రామకృష్ణారెడ్డి, వెల్టూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్ జగదీశ్వర్ రెడ్డి (బంగ్లా బాబు) గ్రామ మాజీ ప్రస్తుత సర్పంచ్ ఆర్ శ్రీనివాసరెడ్డి, డిఎస్ మహేష్ మాదిగ ఉప్పరి రామచంద్రయ్య, మెరుగు పెద్ద కుర్మన్న, (వెంకటయ్య మాజీ ఎంపిటిసి) పట్నం సత్తన్న, సుంకర యాదయ్య, విక్రం రెడ్డి, ఎంపీ రాములు, బొడ్డన్న, జి ఎల్, అనంతరెడ్డి, జి ఎల్ మహేశ్వర్ రెడ్డి, దిండు వివేక్ సాగర్, దయ్యాల శేఖర్, కావలి రాజు, వడ్డె శేఖర్, డీలర్ శ్రీనివాస్, చంద్రశేఖర్ రెడ్డి, ఐకెపి సిబ్బంది డిపిఎం అరుణ, ఏపీఎం నాగమణి, సి సి రాణి, అధ్యక్షురాలు విజయలక్ష్మి, మార్కెట్ కమిటీ మెంబర్స్ బి అనిత (వీఎవో) జి ,శాంతమ్మ, టి రాధా, డి హేమలత, నరాల లక్ష్మి, తదితర రైతులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు,




## ప్రపంచానికి ఆనంద్ మహీంద్రా
# హెచ్చరిక..




**జనంసాక్షి:**ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా ప్రపంచ వాణిజ్య డైనమిక్స్ వేగంగా మారుతున్నాయని హెచ్చరించారు. ప్రపంచంలోని టాప్ 10 అతిపెద్ద ఎగుమతిదారుల ఇన్ఫోగ్రాఫిక్ ర్యాంకింగ్స్‌ను తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు.దాంతోపాటు బాబ్ డైలాన్ రాసిన పాటలోని సారాంశాన్ని కూడా పోస్ట్ చేశారు. ప్రపంచంలోని విభిన్న దేశాల ఎగుమతుల ఆధిపత్యం ఎక్కువ కాలం ఉండకపోవచ్చని సూచించారు. 'ఈ చార్ట్ చూడండి. ఎందుకంటే ఈ క్రమం మీరు ఊహించిన దానికంటే వేగంగా మారబోతోంది. ఇప్పుడు ఎగుమతుల్లో ముందువరుసలో ఉన్న కొన్ని దేశాలు కొంతకాలానికి తర్వాతి స్థానాలకు పడిపోతాయి' అని తెలియజేస్తూ బాబ్‌డైలాన్ గీతాన్ని కోట్ చేశారు. ఆయన షేర్ చేసిన ఛార్ట్‌లో ఎగుమతుల పరంగా చైనా (3.51 ట్రిలియన్ డాలర్లు), యునైటెడ్ స్టేట్స్ (3.05 ట్రిలియన్ డాలర్లు), జర్మనీ (2.10 ట్రిలియన్ డాలర్లు) మొదటి మూడు స్థానాల్లో ఉన్నాయి. తరువాత జపాన్, యూకే, ఫ్రాన్స్, భారతదేశం వంటి దేశాలు ఉన్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న సాహసోపేతమైన టారిఫ్ నిర్ణయాల కారణంగా ప్రపంచ ఆర్థిక మాంద్యం భయాలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రముఖులు తమదైన రీతిలో అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.ప్రపంచ ఎగుమతులకు సంబంధించి మెకానికల్ ఇంజినీరింగ్ వరల్డ్ రూపొందించిన ఛార్ట్‌ను మహీంద్రా షేర్ చేసిన క్రమంలో నెటిజన్లు విభిన్నంగా స్పందించారు. ప్రపంచంలోని టాప్ 10 ఎగుమతిదారులను ప్రదర్శించే జాబితాలో భారతదేశం ఉనికి పట్ల కొందరు ఆశావాదాన్ని వ్యక్తం చేశారు. కొంతమంది దేశం కొన్ని సంవత్సరాలలో రెండో లేదా మూడో స్థానానికి చేరుకోవచ్చని సూచించారు

# రూ.కోట్లయినా తగ్గేదేలే..



## భారీగా పెరిగిన ఇళ్ల అమ్మకాలు

- రూ.50 కోట్లైన వెనుకాడని ప్రజలు
- ఖరీదైన ఇళ్ల విక్రయాల్లో గణనీయమైన వృద్ధి
- ఏడాదిలో 483 శాతం వృద్ధి రేటు నమోదు
- హైదరాబాద్‌లో 9,459 గృహాల అమ్మకాలు
- నగరంలో 10,661 యూనిట్లు లాంచింగ్
- నైట్‌ఫ్రాంక్ ఇండియా 2025 అధ్యయనం

**జనంసాక్షి:**ఇంటి బడ్జెట్ అంటే లెక్కేలేదు. ఒకటి, రెండు కాదు ఏకంగా రూ.50 కోట్లయినా సునాయాసంగా ఖర్చు చేసేస్తున్నారు. గతంలో ఇల్లు కొనాలంటే బడ్జెట్‌ను ప్రధానంగా పరిగణలోకి తీసుకునేవారు. కానీ, ఇప్పుడు ఎంత ఖరీదైన ఇళ్లయితే అంత గొప్ప. కస్టమర్ల అభిరుచులకు తగ్గట్టుగానే డెవలపర్లు కూడా ప్రీమియం, అల్ట్రా లగ్జరీ గృహాలను నిర్మిస్తున్నారు. ఏటేటా అందుబాటు గృహాల విక్రయాలు తగ్గుతూ.. అల్ట్రా లగ్జరీ ఇళ్ల అమ్మకాలు పెరుగుతుండటమే ఇందుకు ఉదాహరణ. ఏటేటా రూ.50 లక్షలలోపు ధర ఉండే అఫర్డబుల్ గృహాల విక్రయాలు తగ్గుతున్నాయి. వీటి స్థానంలో రూ.50 కోట్ల కంటే ఎక్కువ ధర ఉండే అల్ట్రా లగ్జరీ యూనిట్ల అమ్మకాలు శరవేగంగా పెరుగుతున్నాయి. 2025 జనవరి – మార్చి(క్యూ1)లో అమ్ముడైన ఇళ్లలో అందుబాటు గృహాలు 21,010గా ఉన్నాయి కానీ, గతేడాది క్యూ1తో పోలిస్తే ఈ విభాగంలో సేల్స్ 9 శాతం మేర తగ్గాయి. అదే 2025 క్యూ1లో 169 అల్ట్రా లగ్జరీ యూనిట్లు అమ్ముడుపోగా.. గతేడాది క్యూ1తో పోలిస్తే ఏకంగా 483 శాతం వృద్ధి నమోదైంది. అలాగే రూ.50 లక్షల నుంచి రూ.కోటి ధర ఉండే ఇళ్లు 26,832 సేల్ కాగా.. 2024 తొలి త్రైమాసికంతో పోలిస్తే 6 శాతం తక్కువ.ఇక, రూ.కోటి నుంచి రూ.2 కోట్ల ధర ఉండే యూనిట్లు 2 శాతం వృద్ధి రేటుతో 22,230 అమ్ముడుపోయాయి. రూ.2–5 కోట్ల ధర ఉండే ఇళ్లు 28 శాతం వృద్ధితో 13,735 సేల్ అయ్యాయి. అలాగే రూ.5–10 కోట్లు ధర ఉండే గృహాలు 82 శాతం పెరుగుదలతో 3,448 సేల్ అయ్యాయి. రూ.10–20 కోట్లు ఖరీదు చేసే యూనిట్లు 114 శాతం వృద్ధి రేటుతో 658 అమ్ముడయ్యాయి. అలాగే రూ.20–50 కోట్ల ధర ఉండే ప్రీమియం ఇళ్లు 124 శాతం వృద్ధితో 92 యూనిట్లు అమ్ముడుపోయాయి.దేశంలోని 8 ప్రధాన నగరాల్లో ఈ ఏడాది తొలి త్రైమాసికంలో 88,274 యూనిట్లు అమ్ముడుపోయాయని నైట్‌ఫ్రాంక్ ఇండియా తాజా అధ్యయనం వెల్లడించింది. గతేడాది క్యూ1తో పోలిస్తే ఇది రెండు శాతం ఎక్కువ. 2025 క్యూ1లో కొత్తగా 96,309 యూనిట్లు లాంచింగ్ అయ్యాయి. 2024 క్యూ1తో పోలిస్తే ఇది 3 శాతం అధికం. హైదరాబాద్‌లో ఈ ఏడాది తొలి త్రైమాసికంలో 9,459 ఇళ్లు అమ్ముడుపోగా.. 10,661 యూనిట్లు లాంచింగ్ అయ్యాయి.దేశంలోని 8 ప్రధాన నగరాలలో 2025 క్యూ1లో 2.82 కోట్ల చ.అ. ఆఫీసు స్పేస్ లావాదేవీలు జరిగాయి. ఇందులో అత్యధికంగా 44 శాతం వాటా గ్లోబల్ కేపబులిటీ సెంటర్లదే(జీసీసీ). 2025 క్యూ1లో జరిగిన లీజుల్లో అత్యధికంగా 1.24 కోట్ల చ.అ. స్థలాలు జీసీసీల ఏర్పాటు కోసమే జరగడం గమనార్హం. ఆఫీసు స్పేస్‌లలో ఐటీ హబ్‌లైన్ బెంగళూరు, హైదరాబాద్ తీవ్రంగా పోటీపడుతున్నాయి. హైదరాబాద్ 2025 క్యూ1లో 40 లక్షల చ.అ. ఆఫీసు స్పేస్ లావాదేవీలు జరిగాయి. గతేడాది క్యూ1తో పోలిస్తే ఇది 31 శాతం ఎక్కువ. గతేడాది చివరి త్రైమాసికం (క్యూ4)లో 31 లక్షల చ.అ. లావాదేవీలు పూర్తయ్యాయి. నగరంలో గృహాలు, ఆఫీసు స్థలాల అద్దెలు ఏటా 9 శాతం మేర పెరుగుతున్నాయి.

## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 3.90 | ₹ 3.92 |

**బంగారం ధరలు (10 గ్రాములు)**
హైదరాబాద్

| ₹ 87,700 (22 క్యారెట్లు) | ₹ 95,670 (24 క్యారెట్లు) |
|---|---|

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹ 1,10,000

## జియో సూపర్ సేవర్ ప్యాక్..
### 98 రోజుల కొత్త రీచార్జ్ ప్లాన్

**జనంసాక్షి:**దేశంలోని ప్రధాన టెలికాం ఆపరేటర్లలో ఒకటైన రిలయన్స్ ఎప్పటికప్పుడు ఆకర్షణీయమైన ఆఫర్లను ప్రారంభిస్తూ వినియోగదారుల దృష్టిని ఆకర్షిస్తోంది. రీఛార్జ్ ఖర్చులు పెరిగిన నేపథ్యంలో కాస్త పొదుపైన, 98 రోజుల సరికొత్త రీచార్జ్ ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. ఇందులో అన్‌లిమిటెడ్ కాలింగ్, డేటాతోపాటు కొన్ని అదనపు ప్రయోజనాలను కూడా అందిస్తోంది. జియో ప్రస్తుతం తన రూ .999 ప్రీపెయిడ్ రీఛార్జ్ ప్లాన్‌తో యూజర్ల దృష్టిని ఆకర్షిస్తోంది. ఇది 98 రోజుల వ్యాలిడిటీని అందిస్తుంది. ఈ ప్లాన్‌తో అన్ని లోకల్, ఎస్‌టీడీ నెట్‌వర్క్‌లకు అపరిమిత వాయిస్ కాలింగ్‌ను ఆనందించవచ్చు. అలాగే రోజుకు 100 ఉచిత ఎస్ఎంఎస్‌లు పంపుకోవచ్చు.ఇక అదనపు ప్రయోజనాల విషయానికి వస్తే ఈ ప్లాన్ 90 రోజులపాటు ఉచిత జియో హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్‌ను అందిస్తుంది. తద్వారా వినియోగదారులు ప్రస్తుత ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌లను, సినిమాలను, వెబ్ సిరీస్లను ఆస్వాదించవచ్చు. అలాగే ఈ రీఛార్జ్ ప్లాన్‌తో జియో టీవీకి కూడా ఉచిత యాక్సెస్ లభిస్తుంది.రూ .999 ప్లాన్‌తో పాటు, దీనికి దగ్గర ఉండే రూ .1,049 ప్రీపెయిడ్ ప్లాన్‌ను కూడా జియో అందిస్తోంది. దీంతో 84 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది. ఈ ప్లాన్‌లో అపరిమిత వాయిస్ కాలింగ్, రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు, రోజుకు 2 జీబీ హైస్పీడ్ డేటా లభిస్తుంది. వినియోగదారులు 50 జీబీ జియోఏఐ క్లౌడ్ స్టోరేజ్‌ను కూడా పొందుతారు. ఇది కమ్యూనికేషన్‌తో పాటు స్టోరేజ్ అవసరాలకు అనువుగా ఉంటుంది.ఎంటర్‌టైన్‌మెంట్ కోరుకునే వారి కోసం ఈ ప్లాన్‌లో జియో సినిమా ప్రీమియం (డిస్నీ ం హాట్‌స్టార్) కు 90 రోజుల మొబైల్ సబ్‌స్క్రిప్షన్‌తోపాటు జియో టీవీ మొబైల్ యాప్ ద్వారా జీ5, సోనీలైవ్ యాక్సెస్ లభిస్తుంది. రోజువారీ డేటా లిమిట్ చేరుకున్న తర్వాత ఇంటర్నెట్ వేగం 64 కేబీపీఎస్‌కు తగ్గుతుంది.

## మళ్లీ అంతరాయం..
### మరోసారి యూపీఐ సేవల్లో ఆటంకం

**జనంసాక్షి:**డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ యూపీఐలో మరో సారి అంతరాయం ఏర్పడింది. దేశవ్యాప్తంగా సేవలకు ఆటంకం ఏర్పడింది. ఎవరికైనా చెల్లింపులు చేస్తుంటే జరగడం లేదంటూ సామాజిక మాధ్యమాల్లో వందలాది మంది పోస్టులు పెడుతున్నారు. గూగుల్ పే, ఫోన్‌పే, పేటీఎం వంటి యాప్స్ పనిచేయడం లేదు. డౌన్ డిటెక్టర్ వెబ్‌సైట్ ప్రకారం.. మధ్యాహ్నం 12 గంటల సమయానికి దాదాపు వెయ్యి మందికి పైగా యూపీఐ సేవల్లో అంతరాయం గురించి ఫిర్యాదు చేశారు.దీనిపై ఎన్‌పీసీఐ స్పందించింది. సాంకేతిక సమస్య వల్ల చెల్లింపుల్లో అవాంతరం ఎదురవుతోందని పేర్కొంది.

## విదేశీ కంపెనీలకు తలుపులు బార్లా..



**జనంసాక్షి:**ఆర్థిక మంత్రి నిర్మల భారత్‌లో ఇన్వెస్ట్ చేయమంటూ ఆస్ట్రియన్ కంపెనీలకు తాజాగా ఆహ్వానం పలికారు. నూతన, వర్ధమాన రంగాలలో ఇందుకు పలు అవకాశాలున్నట్లు పేర్కొన్నారు. వియన్నాలో బిజినెస్ రౌండ్‌టేబుల్ సమావేశంలో భారత్‌లో పెట్టుబడి అవకాశాలను వినియోగించుకోవలసిందిగా సూచించారు.ఆర్థిక పురోభివృద్ధి, సులభతర బిజినెస్ నిర్వహణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో దేశం వేగంగా ముందుకెళుతున్నట్లు,వర్ధమాన రంగాలలో పలు అవకాశాలు పుడుతున్నట్లు పేర్కొన్నారు. గ్రీన్ హైడ్రోజెన్, ఎలక్ట్రిక్ వాహనాలు, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇన్నో వేషన్‌లను ప్రస్తావించారు. ఆసియా, దక్షిణ ప్రపంచానికి భారత్ అద్భుతమైన గేట్‌వేగా అభివర్ణించారు.ఇండియా–ఆస్ట్రియా ఆర్థిక, వాణిజ్య భాగస్వామ్యం మరింత బల పడుతుందని, అత్యధిక అవకాశాలున్నాయని వ్యాఖ్యానించారు. భారత్‌లో విస్తరించిన తయారీ, సామర్థ్యాలను ప్రస్తావిస్తూ ఆస్ట్రియన్ కంపెనీలు కేపబిలిటీ సెంటర్లను ఏర్పాటు చేసుకోవచ్చన్నారు

## అమెరికా దెబ్బకు చైనా ఢీలా..



**జనంసాక్షి:**అమెరికా, చైనాల మధ్య పెరుగుతున్న వాణిజ్య ఉద్రిక్తతలు, వరుస ప్రతీకార సుంకాలు ప్రపంచ వాణిజ్య ముఖచిత్రాన్ని ప్రభావితం చేస్తున్నాయి. ముఖ్యంగా చైనా వస్తువులపై అమెరికా 145 శాతం వరకు సుంకాలు విధించడంతో ఆ దేశ ఎగుమతి ఆధారిత ఆర్థిక వ్యవస్థ గణనీయమైన సవాళ్లను ఎదుర్కొంటోంది.ఈ సుంకాలు చైనా ఎగుమతులను ఎలా ప్రభావితం చేస్తాయో, అక్కడి ఎగుమతిదారులు అనుసరిస్తున్న వ్యూహాలేమిటో తెలుసుకుందాం. చైనా ఆర్థిక వ్యవస్థ చాలా కాలంగా ఎగుమతులపై ఆధారపడి ఉంది. చైనా అతిపెద్ద మార్కెట్‌ల్లో యూఎస్ కీలకం. 2024లో యూఎస్‌కు చైనా సుమారు 440 బిలియన్ డాలర్ల ఎగుమతులు చేసింది. ఇది ఆ దేశం మొత్తం ఎగుమతుల్లో 14%, జీడీపీలో సుమారు 3%గా ఉంది. చైనా దిగుమతులను కట్టడి చేయడమే లక్ష్యంగా ఇటీవల వివిధ వస్తువులపై 10 శాతం నుంచి 145 శాతానికి అమెరికా సుంకాలు పెంచింది. ప్రధానంగా ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, మెషినరీ సహా పలు రకాల ఉత్పత్తులను లక్ష్యంగా చేసుకుంది.సుంకాల తక్షణ ప్రభావం కింద చైనా వస్తువులకు అమెరికాలో డిమాండ్ గణనీయంగా తగ్గింది. టారిఫ్‌ల పెంపు వల్ల వచ్చే రెండేళ్లలో అమెరికాకు చైనా ఎగుమతులు 80 శాతం వరకు పడిపోవచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఉదాహరణకు, చైనా నుంచి యూఎస్ దిగుమతుల్లో 9% ఉన్న స్మార్ట్‌ఫోన్లు వంటి ఉత్పత్తులు తీవ్రమైన ధరల పెరుగుదలను ఎదుర్కొంటాయి. దాంతో వాటిని మార్కెట్ నుంచి బహిష్కరించే అవకాశం ఉంది. దాంతోపాటు మిలియన్ల మంది చైనా కార్మికుల జీవనోపాధికి ముప్పు కలిగిస్తుంది. చైనాలో సుమారు రెండు కోట్ల ఉద్యోగాలు యూఎస్ సంబంధిత ఎగుమతులపై ఆధారపడి ఉన్నాయి. అమెరికా సుంకాలు చైనా ఎగుమతిదారులను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. లాభాల మార్జిన్లను గణనీయంగా తగ్గించాయి. కొన్ని సంస్థలు పూర్తిగా ఎగుమతులను నిలిపేశాయి. టెక్స్‌టైల్ కంపెనీలు యూఎస్‌కు ఎగుమతులను పూర్తిగా నిలిపివేస్తున్నట్లు తెలిపాయి. సుంకాల ప్రభావం వల్ల లాభాలు భారీగా క్షీణించాయని పేర్కొన్నాయి. మరోవైపు వియత్నాం వంటి దేశాలు ధరలను పెంచుతున్నట్లు ప్రకటించాయి. తగ్గిన ఎగుమతి ఆదాయాలు చైనా ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభమైన తయారీ రంగాన్ని బలహీనపరుస్తాయి. ఇప్పటికే ప్రపంచ వాణిజ్య ఉద్రిక్తతలతో కుదేలైన పారిశ్రామికోత్పత్తి మరింత ఒత్తిడిని

### ట్రంప్ సుంకాల పెంపుతో డ్రాగన్ ఎగుమతులపై తీవ్ర ప్రభావం

ఎదుర్కొంటుంది. ఆర్డర్లు తగ్గడంతో కొన్ని కర్మాగారాలు పరికరాలను విక్రయిస్తున్నాయి. అమెరికా సుంకాలు పెంపు, అంతర్జాతీయంగా డిమాండ్ మందగించడం వంటి కారణాలతో గోల్డ్ మన్ శాక్స్ 2025లో చైనా జీడీపీ వృద్ధి అంచనాను 4 శాతానికి సవరించింది. చైనా జీడీపీలో అమెరికాకు చేసే ఎగుమతుల వాటా తక్కువే అయినప్పటికీ, తగ్గిన పెట్టుబడులు, వినియోగదారుల సామర్థ్యం వల్ల మరింత ఆర్థిక ఒత్తిడి ఎందురవుతుంది.చైనా యూఎస్ సుంకాల ప్రభావాన్ని తగ్గించడానికి చైనా బహుముఖ వ్యూహాన్ని అనుసరిస్తోంది. ఆగ్నేయాసియా ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని ఎగుమతిదారులు అమెరికాపై ఆధారపడటాన్ని తగ్గించే ప్రయత్నాలను వేగవంతం చేస్తున్నారు. 2019 నుంచి ఆగ్నేయాసియా చైనా అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంది. తాజా సుంకాలతో ఈ వాణిజ్య పరిమాణాలు క్రమంగా పెరుగుతున్నాయి. ఉదాహరణకు, టెక్స్‌టైల్ సంస్థలు తక్కువ వాణిజ్య అవరోధాలు ఉన్న మార్కెట్లకు తమ ఎగుమతులను మళ్లిస్తున్నాయి. అయినప్పటికీ ఈ మార్కెట్లు తరచుగా తక్కువ మార్జిన్లను అందిస్తాయి.అమెరికా వస్తువులపై చైనా సుంకాలను 125 శాతానికి పెంచుతున్నట్లు ఇటీవల ప్రకటించింది. ఇది సోయాబీన్స్, పంది మాంసం వంటి వాటితోపాటు ఇంధనాలు, యంత్రాలు లక్ష్యంగా చేసుకుంది. యూఎస్ ఉత్పత్తిదారులపై ఒత్తిడి తీసుకురావాలని ఉద్దేశంతో ఈమేరకు చైనా ప్రతీకార సుంకాలను విధించింది.




## ఊరుకు 'కృత్రిమ మేథ'.. పనిచేసేది మనుషులే..
### అమెరికాలో మరో మోసం



**న్యూయార్క్,జనంసాక్షి:**ఇటీవలి కాలంలో విస్తృతంగా వినియోగమవుతున్న కృతిమమేథమనిషి ఆలోచనలకు సవాల్ విసురుతోంది. ఇటువంటి తరుణంలో అమెరికాలో ఒక వింత మోసం చోటుచేసుకుని, సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఫిన్‌టెక్ స్టార్టప్ నిర్వాహకుడు ఆల్బర్ట్ సానిగర్ తన 'నేట్' షాపింగ్ యాప్ కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారంగా నడుస్తున్నదని ప్రచారం చేసి, 50 మిలియన్ డాలర్లకు (సుమారు రూ. 420 కోట్లు) పైగా నిధులు సేకరించాడు. అయితే ఈ యాప్ ఫిలిప్పీన్స్‌లోని ఒక కాల్ సెంటర్‌లోని సిబ్బంది ద్వారా నడుస్తున్నదని విచారణలో తేలింది. ఈ మోసం బయటపడటంతో, సానిగర్‌పై అమెరికా జస్టిస్ డిపార్ట్‌మెంట్.. సెక్యూరిటీస్ ఫ్రాడ్, వైర్ ఫ్రాడ్ ఆరోపణలు నమోదు చేసింది. ఈ ఆరోపణలు నిజమైతే ఆల్బర్ట్ సానిగర్‌కు గరిష్టంగా 20 సంవత్సరాల జైలు శిక్ష పడే అవకాశాలున్నాయి. నేట్ యాప్‌ను ఆల్బర్ట్ సానిగర్ 2018లో రూపొందించాడు. ఈ యాప్ ఒక యూనివర్సల్ షాపింగ్ కార్డ్‌గా ప్రచారం చేశాడు. దీని ద్వారా యూజర్లు ఎలాంటి ఇ–కామర్స్ సైట్ నుంచైనా ఒకే క్లిక్‌తో దేనినైనా కొనుగోలు చేయవచ్చని తెలిపాడు. ఈ యాప్ ఏఐ టెక్నాలజీ ద్వారా షాపింగ్ ప్రక్రియను సులభతరం చేస్తుందని, బిల్లింగ్, షిప్పింగ్ వివరాలను దానికదే నిర్వహిస్తుందని సానిగర్ పేర్కొన్నాడు. ఈ యాప్ కోసం ఆయన కోట్యూ, ఫోర్‌రన్నర్ వెంచర్స్, రెనెగేడ్ పార్టనర్స్ తదితర వంటి పెట్టుబడిదారుల నుంచి 50 మిలియన్ డాలర్లకుపైగా నిధులు సేకరించాడు.అయితే ఈ యాప్‌లో ఏఐ ఆటోమేషన్ దాదాపు శూన్యం అని అమెరికా జస్టిస్ డిపార్ట్‌మెంట్ తేల్చింది. యాప్ ద్వారా జరిగే కొనుగోళ్లను ఫిలిప్పీన్స్‌లోని కాల్ సెంటర్‌లోగల వందలాది 'పర్చేజింగ్ అసిస్టెంట్స్' నెరవేరుస్తున్నారని తేలింది. ఈ నేపధ్యంలో ఆల్బర్ట్ సానిగర్ ఏఐ టెక్నాలజీ పేరును ఉపయోగించి, తప్పుడు కథనాన్ని సృష్టించాడని డిపార్ట్‌మెంట్ పేర్కొంది. 2021 హాలిడే షాపింగ్ సీజన్‌లో యాప్ డిమాండ్‌ను తట్టుకునేందుకు సానిగర్ తన ఇంజనీరింగ్ టీమ్‌ను కొన్ని లావాదేవీలను ఆటోమేట్ చేయడానికి 'బాట్‌లు' అభివృద్ధి చేయాలని ఆదేశించాడు. అయితే ఈ బాట్‌లు ఏఐ ఆధారితం కాకుండా, మానవ సిబ్బంది ఆధారంగా పనిచేశాయి. ఆల్బర్ట్ సానిగర్ చేసిన మోసం బయటపడటంతో అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ (ఎస్ఈసీ) అతనిపై సివిల్ కేసు నమోదు చేసింది. అతనిని ఇకపై ఇలాంటి కంపెనీలలో అధికారిగా పనిచేయకుండా నిషేధించాలని కోరింది.

## నేషనల్ హెరాల్డ్ కేసులో కీలక పరిణామం

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసు దర్యాప్తు క్రమంలో జప్తు చేసిన రూ.661 కోట్ల విలువైన స్థిరాస్తులను స్వాధీనం చేసుకునేందుకు తాజాగా నోటీసులు జారీ చేసినట్లు 'ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్' ప్రకటించింది.గతంలోనే ఈ కేసులో సోనియా తదితరులను ఇడి విచారించింది. ఇప్పుడు ఆస్తుల జప్తుకు సిద్ధం అయ్యింది. దిల్లీ, ముంబయి, లక్నోల్లోని ఆస్తులపై ఈమేరకు నోటీసులను అతికించినట్లు ఇడి ఓ ప్రకటనలో తెలిపింది. సంబంధిత ఆస్తులను ఖాళీ చేయాలని, లేదా వాటికి వచ్చే అద్దెలను బదిలీ చేయాలని అందులో పేర్కొంది. పీఎంఎల్ఏ చట్టం కింద ఈమేరకు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది. నేషనల్ హెరాల్డ్ పత్రికకు అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్) ప్రచురణకర్తగా ఉంది. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ సహా కొందరు పార్టీ నేతలు ప్రమోటర్లుగా ఉన్న 'యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్' దానికి యాజమాన్య సంస్థ. కాంగ్రెస్‌కు ఏజేఎల్ బకాయి పడ్డ రూ.90 కోట్లను వసూలు చేసుకునే విషయంలో 'యంగ్ ఇండియన్'లో ఆర్థిక అవక తవకలు జరిగాయన్న ఆరోపణలపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. ఇందులో భాగంగా 2023 నవంబరులో సంబంధిత స్థిరాస్తులతోపాటు ఏజేఎల్‌లో ఈక్విటీ– షేర్ల రూపంలో ఉన్న 'యంగ్ ఇండియన్'కు చెందిన రూ.90.21 కోట్లు జప్తు చేసింది.

## రోడ్డు ప్రమాదం వల్లే..
### పాస్టర్ ప్రవీణ్ మృతి చెందాడు
#### పోలీసుల ప్రకటన..ఎట్టకేలకు వీడిన మిస్టరీ




**జనంసాక్షి:**తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనం రేపిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై మిస్టరీ వీడిపోయింది. తెలంగాణలోని హైదరాబాద్ నుంచి బయలుదేరి ఏపీకి వస్తూ రాజమండ్రికి సమీపంలో రోడ్డు పక్కన విగతజీవిగా తేలిన పాస్టర్ ప్రవీణ్ మృతిని తొలుత రోడ్డు ప్రమాదంగా గుర్తించారు.అయితే కుటుంబ సభ్యుల అనుమానాలతో ఆ తర్వాత దీన్ని అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో క్రైస్తవ సంఘాలు కూడా అనుమానాలు వ్యక్తం చేస్తూ నిరసన ర్యాలీలు చేపట్టాయి. ఈ నేపథ్యంలో పోలీసులు ఈ కేసులో దర్యాప్తు పూర్తి చేసి వివరాలు ప్రకటించారు.పాస్టర్ ప్రవీణ్ మృతిపై రాజమండ్రిలో ఇవాళ ఏలూరు రేంజ్ ఐజి జీవీజీ అశోక్ కుమార్ ప్రెస్ మీట్ పెట్టి వివరాలు వెల్లడించారు. పాస్టర్ ప్రవీణ్ మృతిపై వివిధ రకాలుగా దర్యాప్తు చేపట్టామని, ఆయన దారిలో వెళ్తుండగా పలువురితో మాట్లాడారని గుర్తించినట్లు తెలిపారు. పలువురు సాక్షులను ప్రశ్నించి సమాచారం రాబట్టామన్నారు. ప్రవీణ్ మృతిపై ఆయన కుటుంబసభ్యులు అనుమానం వ్యక్తం చేయలేదని ఐజీ అశోక్ తెలిపారు. సోషల్ మీడియాలో మాట్లాడినవారు ఎలాంటి ఆధారాలూ ఇవ్వలేదన్నారు. సోషల్ మీడియాలో చెప్పినవన్నీ నిరాధార ఆరోపణలే అని తేల్చేశారు. దారిలో హైదరాబాద్, కోదాడ, ఏలూరులో మద్యం షాపులకు వెళ్లారన్నారు.దారిలో ప్రవీణ్ కు మూడుసార్లు చిన్న చిన్న ప్రమాదాలు జరిగాయని ఆయన వెల్లడించారు. జగ్గయ్యపేట వద్ద ఆర్టీసీ బస్సు డ్రైవర్ అప్రమత్తతతో ప్రమాదం తప్పిందన్నారు. కీసర టోల్ ప్లాజా వద్ద అదుపు తప్పి ప్రవీణ్ కింద పడిపోయారన్నారు. కీసర వద్ద ప్రవీణ్ కు సాయం చేసేందుకు అంబులెన్స్, వైద్య సిబ్బంది వెళ్లారని తెలిపారు. గుంటుపల్లి దగ్గర పాస్టర్ ప్రవీణ్ కాసేపు ఆగారని, బంకులోకి వచ్చేటప్పటికే బండిపై నుంచి లగేజ్ పక్కకు ఒరిగిపోయిందన్నారు.విజయవాడ రామవరప్పాడు జంక్షన్ వద్ద ప్రవీణ్ కండిషన్‌ను ఆటోడ్రైవర్ చూశారని, ట్రాఫిక్ ఎస్ఐ సూచనతో పార్కులో రెండు గంటలు నిద్రపోయారని తెలిపారు. కండిషన్ బాగాలేదు, వెళ్లవద్దని చెప్పినా ప్రవీణ్ ముందుకెళ్లారన్నారు. హెడ్ లైట్ పగిలిపోవడంతో రైట్ సైడ్ బ్లింకర్ వేసుకునే ప్రయాణించారన్నారు. ఏలూరులో మూడోసారి పాస్టర్ ప్రవీణ్ మద్యం కొనుగోలు చేశారన్నారు. మద్యం షాపునకు వచ్చినప్పటికే ప్రవీణ్ కళ్లజోడు పగిలిపోయిందన్నారు.కొంతమూరు పైవంతెనపై కూడా పాస్టర్ ప్రవీణ్ వేగంగా వెళ్లారని, ప్రమాదస్థలంలో ప్రవీణ్ బుల్లెట్ రోడ్డు పక్కకు దూసుకుపోయిందని పోలీసులు తెలిపారు. పాస్టర్ ప్రవీణ్ బుల్లెట్ ను ఏ వాహనం కూడా ఢీకొనలేదన్నారు. పాస్టర్ ప్రవీణ్ బుల్లెట్ కు, పక్కన వెళ్తున్న కారుకు గ్యాప్ చాలా ఉందన్నారు. ప్రమాద స్థలంలో రోడ్డు పనులు జరుగుతున్నాయి.. కంకర రాళ్లు ఉన్నాయన్నారు.బుల్లెట్ పైకి ఎగిరి పాస్టర్ ప్రవీణ్ పై పడిందని ఫోరెన్సిక్ నివేదిక చెప్పిందన్నారు.ప్రమాదం జరిగినప్పుడు బండి ఫోర్త్ గేర్ లో ఉందని చెప్పారని, ఇతర వాహనాలు ఢీకొనలేదని ఫోరెన్సిక్ నిపుణులు స్పష్టం చేశారని పోలీసులు వెల్లడించారు. ప్రవీణ్ దారిలో ఆరుసార్లు యూపీఐ పేమెంట్లు చేశారని, ప్రవీణ్ శరీరంలో మద్యం ఉందని ఎఫ్ఎస్ఎల్ నివేదిక చెప్పిందని ఐజీ అశోక్ కుమార్ తెలిపారు.

## ఐవీఎఫ్ సెంటర్ నిర్వాకం
### మరొకరి బిడ్డకు జన్మనిచ్చిన తల్లి

**జనంసాక్షి:**'మానవ తప్పిదాలు సహజమే", "అసలు తప్పే చేయనోడు మనిషే కాదు" ఇలాంటి మాటలు చెప్పుకోవడానికి బానే ఉంటాయి కానీ, తేడా వస్తే.. రిజల్ట్స్ భయంకరంగా ఉన్నాయి. దిమ్మదిరిగి బొమ్మ కనుపడుద్ది.. తూచ్..నేనొప్పుకోను అంటే కుదరదు.. అస్సలేమీ అర్థం కాలేదు కదా... ఆ మాటల వెనుక మర్మం తెలియాలంటే ఈ కథనం గురించి తెలుసుకోవాలి. మారుతున్న జీవన పరిస్థితులు, జన్యుపరమైన కారణాల రీత్యా అనేక మంది సంతాన సమస్యలతో బాధపడుతున్నారు. సహజంగా గర్భం ధరించడం కష్టమైన వారు కృత్రిమ పద్ధతుల ద్వారా బిడ్డల్ని కనేందుకు మొగ్గు చూపుతున్నారు. ఇది ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సమస్య. దీంతో వీధికో ఐవీఎఫ్ సెంటర్ పుట్టుకొస్తోంది. ఇవి కొందరికి వరాలిచ్చే కేంద్రాలుగా మారుతుండగా, మరికొందరికి మాత్రం పీడకలగా మారుతున్నాయి.ఆస్ట్రేలియాలోని ప్రముఖ సంతానోత్పత్తి కేంద్రాల్లో ఒకటైన మోనాష్ ఐవీఎఫ్ సెంటర్‌లో ఈ వివాదం నెలకొంది. ఐవీఎఫ్ ద్వారా గర్భధారణకు ప్రయత్నించిందో ఆస్ట్రేలియన్ మహిళ. మరో వైపు ఇదే ఆశతో బ్రిస్బేన కేంద్రానికి వచ్చిందో జంట. అయితే ఆ జంటకు చెందిన పిండాన్న ఆయా మహిళల గర్భంలోకి ప్రవేశ పెట్టారు. అనుకున్నట్టు ఆస్ట్రేలియన్ మహిళ గర్భం నిలిచింది. అంతులేని ఆనందంతో, నవమాసాలు మోసి కోటి ఆశలతో బిడ్డకు జన్మనిచ్చింది. తీరా అది తన బిడ్డకాదని తెలిసి ఒక్కసారిగా షాక్ అయింది. ఐవీఎఫ్ కేంద్రం చేసిన పొరబాటు కారణంగా మహిళ తానొక అపరిచితుడి బిడ్డకు జన్మనిచ్చినట్టు తెలుసుకుంది. ఇది చట్టపరమైన, నైతిక ఆందోళన లేవనెత్తింది. ఆస్ట్రేలియన్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ ప్రకారం, ఆస్ట్రేలియాలోని బ్రిస్బేన్‌లో జరిగిన ఈ తప్పును. ఈ ఏడాది ఫిబ్రవరిలో గుర్తించారు. అయితే జరిగిన తప్పును అంగీకరించి ఐవీఎఫ్ సెంటర్ మోనాష్ బాధితులు అందరికీ క్షమాపణ చెప్పింది. అలాగే వారికి పెద్ద మొత్తంలో నష్ట పరిహారం చెల్లించింది. దాదాసే భారత కరెన్సీ ప్రకారం రూ. 480 కోట్లు నష్ట పరిహారం చెల్లించింది.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
13 ఏప్రిల్ 2025

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం..

**మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నాం**
**మానకొండూరు శాసన సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ.**
**మహిళా ప్రాంగణంలో ఈ ఆటో డ్రైవింగ్ లో శిక్షణ ప్రారంభం.**

**మానకొండూరు (జనంసాక్షి):**



మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తూ.. మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందని మానకొండూరు శాసన సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మోవో సొసైటీ సహకారంతో ఎల్ఎండి కాలనీలోని దుర్గాబాయి దేశ్ముఖ్ మహిళా శిశు వికాస కేంద్రంలో 20 మంది మహిళలకు ఎలక్ట్రికల్ ఆటో డ్రైవింగ్ లో శిక్షణ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ... మహిళలకు స్వయం ఉపాధి కల్పిస్తూ.. వారిని కోటీశ్వరులు చేయాలన్నది ప్రభుత్వ సంకల్పంగా చెప్పారు. ఇందులో భాగంగానే స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో క్యాంటీన్ల నిర్వహణ, ఆర్టీసీ అద్దె బస్సుల కొనుగోలు, పెట్రోల్ బంకుల ఏర్పాటు వంటివి ప్రభుత్వం చేస్తున్నదని అన్నారు. ఈ ఆటో డ్రైవింగ్లో మహిళలకు శిక్షణ ఇచ్చి వారు ఆటో కొనుగోలు కోసం పెట్టుబడి సాయం చేస్తూ ఉపాధి మార్గాన్ని చూపిస్తామని అన్నారు. ఈ ఆటోలను పైసా ఖర్చు లేకుండా నడుపుకోవచ్చని, తద్వారా రోజు వారి ఆదాయం సంపాదించవచ్చని అన్నారు. ముఖ్యంగా పాఠశాల విద్యార్థులను ఆటోల్లో తీసుకెళ్లడం ద్వారా మహిళలు నికర ఆదాయం పొందవచ్చని సూచించారు. ప్రజా రవాణాను మహిళలే ఎక్కువగా ఉపయోగిస్తారని, ఆ రవాణా సాధనాలను నడిపించేవారు మహిళలే అయి ఉండాలని అన్నారు. కరీంనగర్ లో ప్రవేశపెట్టిన ఈ డ్రైవింగ్ శిక్షణ సద్వినియోగం చేసుకొని దేశంలోని మహిళలకు కరీంనగర్ ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం మహిళా ప్రాంగణంలో వివిధ శిక్షణలు పొందిన పలువురు మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి, మోవో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి జైభారతి, జిల్లా సంక్షేమ అధికారి సబిత, ప్రాంగణం మేనేజర్ సుధా రాణి, సీఐ శ్రీలత, జిఎం సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**చందుర్తి (జనం సాక్షి )**



**చందుర్తి, కిష్టంపేట లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం**
**సన్న బియ్యం పంపిణీ పై బీజేపీ రాజకీయం**
**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు . మండల కేంద్రంతో పాటు కిష్టంపేట గ్రామంలో ఇందిరా మహిళా శక్తి ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ప్రారంభించారు .అనంతరం కిష్టంపేట గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు తెలంగాణ ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా 50 శాతం కొనుగోలు కేంద్రాలను వారికి కేటాయించారని, రైతులకు నాణ్యమైన విద్యుత్, ఎరువులు,మేలైన వంగడాలను ప్రభుత్వం తరుపున అందిస్తున్నారన్నారు.రైతులకు ఏక కాలంలో 21 వేల కోట్ల మేర రుణమాఫీ చేయడం జరిగిందని వెల్లడించారు.కొనుగోలు చేసిన ధాన్యం పంపిణీ చేయడం కోసం అదనంగా నూతన లారీ ఏజెన్సీలకు ఇవ్వడం జరిగిందని తెలిపారు.సన్న వడ్లు పండించే రైతులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి క్వింటాల్ కు అదనంగా 500 ఇస్తున్నదని తెలిపారు. గతంలో వడగళ్ల వాన వల్ల నష్టపోయిన రైతులకు ఆదుకున్నారన్నారు. అలాగే మండల మహిళా సమైక్య కు 30 లక్షలతో బస్సు మంజూరు చేశారని, మహిళలు ముందుకు వస్తే రైస్ మిల్లు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తారన్నారు.రాజీవ్ యువ కిరణాలు ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీవీ నాగం కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి, వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి,ఏపీఎం రజిత, నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**
**సన్న బియ్యం పంపిణీ పై బీజేపీ రాజకీయం చేస్తుంది**

**కథలాపూర్, ఏప్రిల్ 12, (జనం సాక్షి )**



రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.కథలాపూర్ మండల కేంద్రంలో ఐకేపీ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు.

కథలాపూర్ మండల కేంద్రంలో శ్రీ గుంటి పెరుమల్ల ఆంజనేయ స్వామి వారి జాతర మహోత్సవంలో ప్రభుత్వ విప్ పాల్గొని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు.రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఇస్తూ కొనుగోలు చేస్తున్నామని వివరించారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా తల్లులను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా 50 శాతం కొనుగులు కేంద్రాలను వారికి కేటాయించారని వెల్లడిం చారు .రైతులకు నాణ్యమైన విద్యుత్, ఎరువులు, మేలైన వంగడాలను ప్రభుత్వం తరుపున అందిస్తున్నామని తెలిపారు.సన్న బియ్యం పై బీజేపీ రాజకీయం చేస్తుంది
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ పై బిజెపి వారు రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు.కొందరు ఫ్లెక్సీలు కట్టి మేం పంపిణీ చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారని, బీజేపీ వారు పంపిణీ చేస్తే మీ బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సన్నబియ్యాన్ని ఎందుకు పంపిణీ చేయడం లేదని ప్రశ్నించారు.రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అందులో భాగంగా మహిళ ప్రజలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 సిలిండర్, రుణమాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని. బిజెపి ప్రభుత్వం ఇలాంటి పథకాలను తమ రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో కథలాపూర్ మండల ఏఎంసీ చైర్మన్ శ్రీ నారాయణరెడ్డి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాయితి నాగరాజు, ఎండీ. అజీమ్, చిన్న రెడ్డి, మామిడిపల్లి శేఖర్ రెడ్డి, ఏపీఎం నరహరి, సీసీ అంజయ్య, విజయనిర్మల, మహిళా సంఘ సభ్యులు వివోఏలు భవాని, లక్ష్మి, పాల్గొనడం జరిగింది. వరి ధాన్యం నాణ్యత ప్రమాణాలు పాటించాలని ప్రభుత్వ మద్దతు ధర ఏ గ్రేడ్ 2320 కామన్ గ్రేడ్ కు 2300 పొందాలని సూచించడం జరిగింది.

# ప్రారంభం కానున్న క్యాతనపల్లి రైల్వే పై ఓవర్ బ్రిడ్జి

**సాకారం కానున్న పురజనుల దశాబ్దాల కల**
**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 12 (జనంసాక్షి) :**



ఈ నెల 15 వ తేదీన క్యాతనపల్లి రైల్వే పై ఓవర్ బ్రిడ్జి ప్రారంభం కానున్నట్లు పట్టణ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ప్రారంభం ఏర్పాట్లను మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, స్థానిక నాయకులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గతంలో ఎంపీగా ఉన్న గడ్డం వివేక్ వెంకటస్వామి అప్పటి కేంద్ర ప్రభుత్వంతో చర్చించి పై ఓవర్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారని గుర్తుచేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యం వల్ల నిర్మాణంలో అలసత్వం నెలకొందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రాగానే చెన్నూరు ఎమ్మెల్యేగా గెలిచిన వివేక్ వెంకటస్వామి పనుల నిర్లక్ష్యంపై ఆరా తీసి, అవరోధాలు లేకుండా చేసి భూ నిర్వాసితులకు నష్టపరిహారం, కాంట్రాక్టర్ కు నిధులు మంజూరు చేయించి ఈ ప్రాంత ప్రజల సాకారాన్ని నెరవేర్చారని పేర్కొన్నారు. ప్రారంభోత్సవానికి పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ గడ్డం వంశికృష్ణ , ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. అలాగే ఈ ప్రారంభోత్సవానికి ప్రజలు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు. ఏర్పాట్లను పరిశీలించిన వారిలో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, టిపీసీసీ ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రెడ్డి, ఓడ్నాల శ్రీనివాస్, గాండ్ల సమ్మయ్య, నీలం శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ పనాస రాజు, పట్టణ ఎస్సై రాజశేఖర్ లు ఉన్నారు.

# పంట నష్టపరిహారం చెల్లిస్తాం.

**ఇండ్ల నిర్వాసితులకు ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తాం.మంత్రి సీతక్క**



**ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 12(జనంసాక్షి)**

వడగళ్ల వాన అకాల వర్షం కారణంగా పలు రకాల పంటలను కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, వర్షాల కారణంగా ఇండ్లు కూలిపోయిన నిర్వాసితులకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ – శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం గోవిందరావుపేట మండలం దుంపలగూడెం గ్రామంలో కలెక్టర్ దివాకర్ టిఎస్, గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్ లతో రైతులు, వర్ష బాధిత కుటుంబాలతో సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల పలు మండలాల్లో అకాల వర్షం కారణంగా నోటి కాడికి వచ్చిన పంట దెబ్బ తినడం బాధాకరమని, ఇదే సందర్భంలో పలు రకాల ఇండ్లు కూలిపోవడం జరిగిందని అన్నారు. వర్షం అనంతరం జిల్లా యంత్రాంగం నష్టపోయిన పంట వివరాలు సేకరణ,
కూలిపోయిన ఇండ్ల వివరాల సేకరణలో నిమగ్నమైందని పూర్తి వివరాల సేకరణ అనంతరం నష్టపరిహారం అందించడం జరుగుతుందని తెలిపారు. రైతులకు, బాధిత కుటుంబాలకు భరోసా ఇవ్వడానికే ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రభుత్వ నుండి పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటానని సీతక్క హామీ ఇచ్చారు. అనంతరం బాధిత కుటుంబాలకు తక్షణసాయంగా వంట సామాగ్రి తో పాటు 2 వేల 5 వందల రూపాయల నగదు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ఆర్డిఓ వెంకటేష్, మండల అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# కాళేశ్వరం అడవిలో కార్చిచ్చు

**మంటలను అదుపు చేసిన అధికారులు**

**కాళేశ్వరం, ఏప్రిల్ 12, ( జనం సాక్షి) :**



భూపాలపల్లి జిల్లా లోని కాళేశ్వరం అడవిలో కార్చిచ్చు చెలరేగింది. గ్రామంలోని ముక్తివనం ఎదురుగా గల నీలగిరి ప్లాంటేషన్లో ఒక్కసారి గా మంటలు చెలరేగాయి. ఈ మంటలు సమీపంలోని ఇండ్ల వద్దకు వ్యాపించడంతో ప్రజలు అప్రమత్తమై అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో అటవీ శాఖ అధికారులు ఆ స్థలానికి చేరుకొని స్థానికులతో కలిసి ఆ మంటలను ఆర్పి వేసారు. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగకపోయినా పలు చెట్లు అగ్నికి ఆహుతయ్యాయి. అయితే ఈ మంటలు స్థానికంగా వంటలు చేసుకునే యాత్రికుల వల్ల చెలరేగాయా? లేక కావాలని ఎవరైనా నిప్పు అంటించారా అనే సందేహం స్థానికులు వెలిబుచ్చారు. ఈ విషయంపై జనం సాక్షి ప్రతినిధి స్థానిక అటవీశాఖ బీట్ అధికారిని ఫోన్లో సంప్రదించగా నీలగిరి ప్లాంటేషన్ ఆనుకొని ఉన్న స్థానికుల ఇంటికి అడ్డంగా కట్టుకున్న దడుల వరకు ఆ మంటలు వ్యాప్తి చెందాయని స్థానికులతో కలిసి వాటిని ఆర్పి వేసామని తెలిపారు. యాత్రికులు వంటలు చేసుకునేటప్పుడు ఎగసిన నిప్పు రవ్వల వల్లనే ఈ ప్రమాదం జరిగిందని , ఎటువంటి చెట్లు అగ్నికి ఆహుతి అవలేదని ఆమె వివరణ ఇచ్చారు.

# వార్మ్ అప్ అండ్ లాంగ్ జంప్ ట్రాక్ నిర్మాణానికి శంకుస్థాపన

**వరంగల్ ఎంజీఎం, ఏప్రిల్ 12(జనంసాక్షి):**



బల్దియా పరిధి ఏడవ డివిజన్ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం (జె ఎన్ ఎస్)లో జీ డబ్ల్యూ ఏం సి సాధారణ నిధులు రూ.90 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయనున్న వార్మ్ అప్ అండ్ లాంగ్ జంప్ ట్రాక్ నిర్మాణానికి శనివారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా.కడియం కావ్య జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే తో కలిసి శంకుస్థాపన చేసిన వరంగల్ (పశ్చిమ) నియోజక వర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి.....ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ స్థానిక డివిజన్ కార్పొరేటర్ వేముల శ్రీనివాస్ హన్మకొండ జిల్లా ఒలంపిక్స్ అధ్యక్షులు వరద రాజేశ్వర్ రావు జిల్లా బాడ్మింటన్ సెక్రటరీ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్టానికి దిశానిర్దేశం చేసేలా రజతోత్సవ సభ

**ఎల్కతుర్తి (భీమదేవరపల్లి), ఏప్రిల్ 12(జనం సాక్షి) :**



**రాజ్యసభ మాజీ సభ్యులు కెప్టెన్ వి.లక్ష్మీకాంతా రావు**
**బహిరంగ సభ ఏర్పాట్ల పరిశీలన**

బీఆర్ఎస్ రజతోత్సవ సంబరాలను అంబరా న్నాంటేలా నిర్వహిస్తున్నామని మాజీ రాజ్యసభ సభ్యుడు కెప్టెన్ వొడితల లక్ష్మీకాంతా రావు అన్నారు. ఈనెల 27 న ఎల్కతుర్తి చింతలపల్లి శివార్లో నిర్వహించే భారీ బహిరంగ సభ స్థలాన్ని స్వయంగా అయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు సభ ప్రాంగణాన్ని,వాహన పార్కింగ్,ప్రజలు కూర్చునే ఏర్పాట్లు,టెంట్,ధ్వని వ్యవస్థ తదితర అంశాలను సమీక్షించారు.అనంతరం అయన మాట్లాడుతూ..పాతికేళ్ల కిందట ఆవిర్భవించిన గులాబీ జెండా ప్రస్థాన సభకు ప్రజల్లో భారీగా స్పందన ఉందన్నారు.రజతోత్సవ సభకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు10 లక్షలకు పైగా ప్రజలు రా నున్నట్లు తెలిపారు.ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.అయన వెంట నాయకులు పిట్టల మహేందర్,గుల్లే మహేందర్,చిట్టి వినయ్ గౌడ్,సతీష్,ఎల్తూరి స్వామి,తంగేలా మహేందర్,కడారి రాజు,రాజేశ్వర్రావు, తదితరులు ఉన్నారు.

# బిజెపికి ప్రజల గుండెల్లో సుస్థిరస్థానం

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 12 (జనంసాక్షి) :**



భారతీయ జనతా పార్టీ నమ్ముకున్న సిద్ధాంతం, 44 ఏళ్ల కఠోర శ్రమ , పోరాటం, త్యాగాల తో నేడు దేశంలోనే తిరుగులేని శక్తిగా పార్టీ అవతరించి, ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకుందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. బిజెపి పార్టీ ఆవిర్భావ దినోత్సవ ప్రోగ్రాంలో భాగంగా పార్టీ పిలుపు మేరకు శనివారం రోజున కరీంనగర్ నగరపాలక సంస్థ 8వ డివిజన్ అలుగునూర్ లో గావ్ చలో / బస్తీ చలో అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా అలుగునూరు లోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో జెండా గద్దె వద్ద డివిజన్ బిజెపి శ్రేణులు స్వచ్ఛత కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రి, అలుగునూరు – 2 అంగన్వాడి కేంద్రాలను సందర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బొంతల కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ... ఇటీవల బీజేపీని అడుగుపెట్టనీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. రేవంత్ రెడ్డి పోటీ చేసిన కామారెడ్డి అసెంబ్లీ సెగ్మెంట్లో ఆయన బిజెపి చేతిలో ఓడిపోయారన్నారు. బిజెపి గురించి అడ్డగోలుగా మాట్లాడే కాంగ్రెస్ రేవంత్ రెడ్డి పాలనపట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకతో ఉన్నారని, ప్రజలే ఆయనకు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని, భవిష్యత్తులో తెలంగాణలో ఇక కాంగ్రెస్ ను అడుగుపెట్టనీయవద్దనే ఆలోచనకు ప్రజలు వచ్చారని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో అలుగునూరు 133 ,134 బూత్ అధ్యక్షులు చిందం అంజి, జంగపల్లి వినయ్, నాయకులు కొత్తూరి శ్రీనివాస్, చిందం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

**దేశంలోనే తిరుగులేని శక్తిగా అవతరించిన బిజెపి.**
**బిజెపిని అడుగుపెట్టనీయమనే సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు హాస్యాస్పదం.**
**బిజెపి యాడుందని విర్రవీగిన కేసీఆర్ అడ్రస్ లేకుండా పోయిండు.**
**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర.**



# నేషనల్ హైవే భూ సేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి

**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 12 (జనంసాక్షి)**

జిల్లాలో జాతీయ రహదారి 163జి భూ సేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లో జిల్లాలోని సంగెం, పర్వతగిరి, గీసుగొండ, నెక్కొండ మండలాల్లోని గ్రామాల్లో 38.20 కిలో మీటర్ల మేర గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే కోసం చేపట్టిన భూ సేకరణ ప్రక్రియ పురోగతిపై అదనపు సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం హెచ్ ఏ ఐ. దివ్య, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణిలతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పర్యవేక్షకులు శ్రీకాంత్ జాతీయ రహదారుల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రాణించలేకపోయారు

బ్యాడ్మింటన్ ఆసియా ఛాంపియన్‌షిప్స్ 2025లో భారత ఆటగాడు కిరణ్ జార్జ్ రెండో రౌండ్‌కు చేరాడు, కానీ హెచ్‌ఎస్ ప్రణయ్ మరియు లక్ష్య సేన్ తొలి రౌండ్‌లోనే ఓడిపోయారు. కిరణ్ జార్జ్, మలేషియా ఆటగాడు లీ జీ జియాపై 21-18, 21-16తో సులభ విజయం సాధించాడు. అతని స్థిరమైన ఆట, రక్షణాత్మక నైపుణ్యాలు అభిమానులను ఆకర్షించాయి. రెండో రౌండ్‌లో అతను చైనీస్ తైపీ ఆటగాడు లిన్ చున్-యీతో తలపడనున్నాడు. మరోవైపు, హెచ్‌ఎస్ ప్రణయ్ జపాన్‌కు చెందిన కెంటా నిషిమోటోతో జరిగిన మ్యాచ్‌లో 21-16, 19-21, 15-21తో ఓడిపోయాడు. ప్రణయ్ మొదటి గేమ్‌లో ఆధిపత్యం చెలాయించినప్పటికీ, రెండో గేమ్‌లో చిన్న చిన్న తప్పిదాలు అతని ఓటమికి కారణమయ్యాయి. లక్ష్య సేన్, ఇండోనేషియా ఆటగాడు ఆంథోనీ సినిసుకా గింటింగ్‌తో 18-21, 21-19, 14-21 స్కోరుతో పోరాడి ఓడిపోయాడు. లక్ష్య రెండో గేమ్‌లో అద్భుతంగా పునరాగమనం చేసినప్పటికీ, నిర్ణయాత్మక గేమ్‌లో గింటింగ్ ఆధిపత్యం చెలాయించాడు. మహిళల సింగిల్స్‌లో పీవీ సింధు రెండో రౌండ్‌లో థాయ్‌లాండ్ ఆటగాడి బుసానన్ ఒంగ్‌బామ్‌రంగ్‌ఫాన్‌తో ఆడనుంది. సింధు తొలి రౌండ్‌లో సింగపూర్ ఆటగాడిపై 21-12, 21-10తో సులభ విజయం సాధించింది. భారత బ్యాడ్మింటన్ అభిమానులు సింధు, కిరణ్ జార్జ్‌ల నుండి మరిన్ని విజయాలను ఆశిస్తున్నారు. ఈ టోర్నమెంట్ ఒలింపిక్ క్వాలిఫికేషన్‌కు కీలకమైనది కావడంతో ఆటగాళ్లపై ఒత్తిడి ఎక్కువగా ఉంది.

## గాయంతో వైదొలిగిన గ్లెన్ ఫిలిప్స్



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ జట్టుకు వరుస షాకులు తగులుతున్నాయి. ఇప్పటికే దక్షిణాఫ్రికా ఫాస్ట్ బౌలర్ కగిసో రబాడా వ్యక్తిగత కారణాల వల్ల జట్టును విడిచి స్వదేశానికి వెళ్లగా, తాజాగా న్యూజిలాండ్ ఆల్‌రౌండర్ గ్లెన్ ఫిలిప్స్ గాయంతో మిగిలిన మ్యాచ్‌లకు దూరమయ్యాడు. గుజరాత్ టైటాన్స్ ఫ్రాంచైజీ శనివారం ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. ఏప్రిల్ 6న సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో ఫిలిప్స్ గజ్జ గాయంతో బాధపడటాన్ని గుర్తు చేస్తూ, అతను స్వదేశానికి తిరిగి వెళ్లినట్లు తెలిపింది. ఈ సీజన్‌లో గ్లెన్ ఫిలిప్స్ గుజరాత్ టైటాన్స్ తరఫున ప్లేయింగ్ 11లో భాగంగా లేను అయినప్పటికీ, SRHతో జరిగిన మ్యాచ్‌లో ప్రత్యామ్నాయ ఫీల్డర్‌గా మైదానంలో ఉన్నాడు. పవర్‌ప్లే చివరి ఓవర్‌లో, పాయింట్ వద్ద ఫీల్డింగ్ చేస్తున్న ఫిలిప్స్, ఇషాన్ కిషన్ బలంగా కొట్టిన బంతిని ఛేజ్ చేసి తిరిగి విసిరే ప్రయత్నంలో గాయపడ్డాడు. ఈ క్రమంలో అతను భయంకర నొప్పితో నేలపై కుప్పకూలిపోయాడు. వెంటనే టీమ్ మెడికల్ సిబ్బంది స్పందించి, ఇతరులతో కలిసి ఫిలిప్స్‌ను మైదానం నుండి బయటకు తీసుకెళ్లారు. దీంతో గుజరాత్ టైటాన్స్ శిబిరం నుండి ఇంటికి వెళ్లిన రెండవ విదేశీ ఆటగాడిగా గ్లెన్ ఫిలిప్స్ నిలిచాడు. అంతకుముందు కగిసో రబాడా వ్యక్తిగత కారణాలతో జట్టును వీడి స్వదేశానికి వెళ్లిపోయిన విషయం తెలిసిందే. వరుసగా విదేశీ ఆటగాళ్లను కోల్పోవడం గుజరాత్ టైటాన్స్‌కు పెద్ద ఎదురుదెబ్బగా మారింది.

# పూరన్, మర్క్‌రమ్ విధ్వంసం

## గుజరాత్ జోరుకు చెక్

- గుజరాత్‌పై 6 వికెట్లతో గెలుపొందిన లక్నో
- లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ హ్యాట్రిక్ విజయం

*లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ దూకుడుగా ఆడుతున్న గుజరాత్ టైటాన్స్‌కు బ్రేక్ వేస్తూ అద్భుత విజయాన్ని సొంతం చేసుకుంది. గుజరాత్ నిర్దేశించిన 181 పరుగుల లక్ష్యాన్ని లఖ్‌నవూ సునాయాసంగా ఛేదించి, 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఇది లఖ్‌నవూ జట్టుకు వరుసగా మూడో విజయం. ఐడెన్ మార్క్రమ్, నికోలస్ పూరన్‌ల అర్ధ సెంచరీలు జట్టును విజయతీరానికి చేర్చాయి. తొలి నుంచీ నిలకడగా ఆడిన లఖ్‌నవూ బ్యాటర్లు 19.3 ఓవర్లలో 186/4 స్కోరుతో గెలిచారు.*

2025 ఐపీఎల్‌లో వరుస విజయాలతో దూసుకెళ్తున్న గుజరాత్ టైటాన్స్‌కు లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ గట్టి షాకిచ్చింది. ఏకనా స్టేడియంలో జరిగిన ఉత్కంఠ మ్యాచ్‌లో లఖ్‌నవూ 6 వికెట్ల తేడాతో గెలుపొందింది. మొదట బ్యాటింగ్ చేసిన గుజరాత్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 180 పరుగులు సాధించగా, లఖ్‌నవూ 3 బంతులు మిగిలి 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది.

లఖ్‌నవూ బ్యాటింగ్‌లో ఓపెనర్ ఐదాన్ మార్క్రమ్ (58* 31 బంతుల్లో 9 ఫోర్లు, 1 సిక్స్) హాఫ్ సెంచరీతో జట్టుకు ఊపందించగా, నికోలస్ పూరన్ (61* 34 బంతుల్లో 1 ఫోర్, 7 సిక్స్‌లు) మెరుపు ఇన్నింగ్స్‌తో విజయంలో కీలక పాత్ర పోషించాడు. రిషబ్ పంత్ (21* 18 బంతుల్లో 4 ఫోర్లు) త్వరగా ఔటైనప్పటికీ, ఆయుష్ బదోని (28* 20 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్) నిలకడగా ఆడి జట్టును గెలిపించాడు. అబ్దుల్ సమద్ (2లి) చివరి ఓవర్‌లో సపోర్ట్ చేశాడు. గుజరాత్ బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ (2 వికెట్లు), రషీద్ ఖాన్, వాషింగ్టన్ సుందర్ (తలో వికెట్) పోరాడారు. లఖ్‌నవూకు ఇది వరుసగా మూడో విజయం కాగా, గుజరాత్‌కు రెండో ఓటమి.

మార్క్రమ్, పూరన్ సూపర్ షో

లఖ్‌నవూ ఛేదనలో శుభారంభం సాధించింది. మార్క్రమ్, పంత్ తొలి వికెట్‌కు 65 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. గుజరాత్ ఫీల్డర్ల తప్పిదాలు లఖ్‌నవూకు కలిసొచ్చాయి. పంత్‌కు ఒక జీవదానం లభించినా, అతడు సద్వినియోగం చేసుకోలేకపోయాడు. ప్రసిద్ధ్ కృష్ణ బౌలింగ్‌లో పంత్ ఔటైన తర్వాత, పూరన్ క్రీజులోకి వచ్చి దూకుడు ప్రదర్శించాడు. సాయి కిశోర్ ఓవర్‌లో మూడు సిక్స్‌లు కొట్టిన పూరన్, మార్క్రమ్‌తో కలిసి స్కోరును ముందుకు నడిపించాడు. మార్క్రమ్ 26 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేయగా, ప్రసిద్ధ్ అతడిని ఔట్ చేశాడు. అప్పటికే స్కోరు 120 దాటింది. పూరన్ సిరాజ్ బౌలింగ్‌లో సిక్స్, ఫోర్‌తో 24 బంతుల్లో అర్ధసెంచరీ అందుకున్నాడు. అయితే, రషీద్ ఖాన్ అతడిని పెవిలియన్‌కు చేర్చాడు. బదోని, సమద్ చివరి ఓవర్‌లో నిలకడగా ఆడారు. ఆఖరి ఓవర్‌లో 6 పరుగులు అవసరమైనప్పుడు, బదోని ఫోర్, సిక్స్‌తో మ్యాచ్‌ను స్టైల్‌గా ముగించాడు.



ఓపెనర్ మార్క్రమ్ 31 బంతుల్లో 58 పరుగులు (6 ఫోర్లు, 2 సిక్సర్లు) చేసి దూకుడైన ఆరంభాన్ని అందించాడు. వన్‌డౌన్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన పూరన్ మొదట నిదానంగా ఆడి, ఆ తర్వాత దూకుడు పెంచాడు. 34 బంతుల్లో 61 పరుగులు (7 ఫోర్లు, 1 సిక్స్) చేసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. అయితే, కెప్టెన్ రిషభ్ పంత్ (12 పరుగులు) ఈ మ్యాచ్‌లో ఆకట్టుకోలేకపోయాడు. గుజరాత్ బౌలర్లలో రషీద్ ఖాన్, ప్రసిద్ధ్ కృష్ణ, వాషింగ్టన్ సుందర్ చెరొక వికెట్ పడగొట్టగా, వారి బౌలింగ్ లఖ్‌నవూ బ్యాటర్లను అడ్డుకోలేకపోయింది.

### గుజరాత్ బ్యాటింగ్: గిల్, సుదర్శన్ రాణించినా...

టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్‌కు ఓపెనర్లు శుభ్‌మన్ గిల్ (60* 38 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్), సాయి సుదర్శన్ (55బీ 35 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్) హాఫ్ సెంచరీలతో దిగ్గజ ఆరంభం అందించారు. జోస్ బట్లర్ (16* 14 బంతుల్లో 2 ఫోర్లు), రూతర్‌ఫోర్డ్ (22* 19 బంతుల్లో 3 ఫోర్లు) కొంత మేర సాయం చేశారు. అయితే, వాషింగ్టన్ సుందర్ (2), షారుక్ ఖాన్ (11), రషీద్ ఖాన్ (4) పెద్దగా రాణించలేకపోయారు. లఖ్‌నవూ బౌలర్లలో రవి బిష్ణోయ్, శార్దూల్ ఠాకూర్ రెండేసి వికెట్లు, దిగ్వేశ్ రాఠీ, అవేశ్ ఖాన్ ఒక్కో వికెట్ తీశారు.

### శుబ్మన్ గిల్, సుదర్శన్ హాఫ్ సెంచరీలు

శుభ్‌మన్ గిల్ మరియు సాయి సుదర్శన్ ఐపీఎల్ 2025లో లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అద్భుతమైన హాఫ్ సెంచరీలతో చెలరేగారు. గిల్ 38 బంతుల్లో 60 పరుగులు (7 ఫోర్లు, 1 సిక్స్) సాధించగా, సుదర్శన్ 37 బంతుల్లో 56 పరుగులు (6 ఫోర్లు, 1 సిక్స్) చేశాడు. ఈ జోడీ 73 బంతుల్లో 120 పరుగుల ఓపెనింగ్ భాగస్వామ్యంతో గుజరాత్ టైటాన్స్‌కు బలమైన ఆరంభాన్ని అందించింది, ఇది సీజన్‌లో తొలి సెంచరీ ఓపెనింగ్ భాగస్వామ్యంగా నిలిచింది. ఈ భాగస్వామ్యం గుజరాత్ టైటాన్స్ చరిత్రలో గిల్-సుదర్శన్ జోడీకి ఐదో సెంచరీ భాగస్వామ్యంగా రికార్డు సృష్టించింది, ఇది జట్టులో ఏ జోడీకి సాధించని విజయం. వీరి ఆటతీరు గుజరాత్‌ను 20 ఓవర్లలో 180/6 స్కోరుకు చేర్చింది, అయితే లక్నో 181 పరుగుల లక్ష్యాన్ని 19.3 ఓవర్లలో ఛేదించి 6 వికెట్ల తేడాతో గెలిచింది. గిల్ ఈ సీజన్‌లో రెండో హాఫ్ సెంచరీ సాధించగా, సుదర్శన్ ఐదు వరుస 50o స్కోర్లతో అహ్మదాబాద్‌లో రికార్డు నెలకొల్పాడు.

### 200 దిశగా... కానీ బ్రేక్

గిల్, సుదర్శన్ జోడీ 120 పరుగుల భాగస్వామ్యంతో గుజరాత్‌ను బలమైన స్థితిలో నిలిపింది. 8 ఓవర్ల వరకు ప్రతి ఓవర్‌లో బౌండరీ సాధించిన వీరు, 12 ఓవర్లకు 120/0 స్కోరుతో 200o స్కోరు సాధించేలా కనిపించారు. గిల్ 31 బంతుల్లో, సుదర్శన్ 32 బంతుల్లో హాఫ్ సెంచరీలు పూర్తి చేశారు. అయితే, 13వ ఓవర్ నుంచి లఖ్‌నవూ బౌలర్లు పుంజుకున్నారు. అవేశ్ ఖాన్ గిల్‌ను ఔట్ చేయగా, రవి బిష్ణోయ్ ఒకే ఓవర్‌లో సుదర్శన్, సుందర్‌లను పెవిలియన్‌కు పంపాడు. శార్దూల్ ఠాకూర్ చివరి ఓవర్‌లో రూతర్‌ఫోర్డ్, రాహుల్ తెవాటియా (0) వికెట్లు తీసి గుజరాత్‌ను 180 వద్ద ఆపాడు. లఖ్‌నవూ ఈ విజయంతో జోష్‌లో కనిపిస్తుండగా, గుజరాత్ ఈ ఓటమితో లయను తిరిగి పొందేందుకు ప్రయత్నించాల్సి ఉంది.

## దుమ్మురేపిన అల్కరాజ్..



మొనాకో వేదికగా జరుగుతున్న మాంటే కార్లో మాస్టర్స్ 1000 టోర్నమెంట్‌లో కార్లోస్ అల్కరాజ్ దుమ్మురేపుతున్నాడు. టాప్ గేర్‌లో ఆడుతున్న ఈ యువకెరటం అలవోకగా పురుషుల సింగిల్స్ సెమీస్ ఫైనల్లో అడుగుపెట్టాడు. శుక్రవారం క్లే కోర్టులో జరిగిన క్వార్టర్స్‌లో అల్కరాజ్ ఫ్రాన్స్‌కు చెందిన ఆర్థర్ ఫిల్స్‌ను చిత్తుగా ఓడించాడు. తొలి సెట్ కోల్పోయినా.. ఆ తర్వాత పుంజుకొన్న ఈ టాప్ సీడ్ ప్లేయర్ 4-6, 7-5, 6-3తో ప్రత్యర్థిని మట్టికరిపించాడు. ఆరంభంలో వెనకబడినా.. ఆత్మవిశ్వాంసతో ఆడి మ్యాచ్ సొంతం చేసుకోవడం గర్వంగా ఉందని చెప్పాడీ స్పెయిన్ కుర్రాడు. సెమీస్‌లో తమ దేశానికే చెందిన అతడు అలెజండ్రో డేవిడొవిచ్‌తో తలపడనున్నాడు. నేను ఆత్మవిశ్వాసంతో ఉండాలని అనుకున్నా. ప్రత్యర్థి దూకుడుగా ఆడుతుండగా నా వంతు కోసం వేచి చూశాను. ఫిల్స్ కొన్ని తప్పిదాలు చేయడం నాకు కలిసొచ్చింది. వాటిని నేను వీలైనన్ని పాయింట్లుగా మలచుకోవాలనున్నాను. సెకండ్ సెట్‌లో బ్రేక్ పాయింట్లను కాపాడుకున్నా. మూడో సెట్‌లోనూన అదే జోరు కొనసాగించి సెమీస్ బెర్తు ఖాయం చేసుకున్నాను' అని మ్యాచ్ అనంతరం కార్లోస్ తెలిపాడు. ఇప్పటివరకూ 17 ఏటీపీ టూర్ సింగిల్స్ టైటిల్స్ గెలుపొందిన ఈ స్పెయిన్ వీరుడు ఈసారి కూడా టైటిల్ కొల్లగొట్టాలనే కసితో ఉన్నాడు. క్వార్టర్స్‌లో ఓటమిని తట్టుకోలేకపోయిన 20 ఏళ్ల ఫిల్స్ రాకెట్‌ను నేలకేసి కొట్టాడు. ప్రస్తుతం ఆ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి.

## ధోని అవుట్‌పై తీవ్ర దుమారం!



చెన్నై సూపర్ కింగ్స్ ఐపీఎల్ 2025లో 25వ మ్యాచ్‌లో ఘోర పరాజయం పాలైంది. కోల్‌కతా నైట్ రైడర్స్ చెన్నైని కేవలం 103 పరుగులకే పరిమితం చేసింది. ఈ క్రమంలో మహేంద్ర సింగ్ ధోని 1 పరుగు చేసి అవుట్ అయ్యాడు. ధోని అవుట్ అవ్వడంపై వివాదం చెలరేగింది. ధోని అవుట్‌పై సోషల్ మీడియాలో అనేక పోస్టులు షేర్ పెట్టారు. అనేక మాజీ క్రికెటర్లు కూడా ధోని అవుట్‌పై ప్రశ్నలు లేవనెత్తారు. కేకేఆర్‌తో మ్యాచ్‌లో ధోని 9వ స్థానంలో బ్యాటింగ్ చేయడానికి వచ్చాడు. అతను కేవలం 1 పరుగు చేసి అవుట్ అయ్యాడు. గ్రౌండ్ అంపైర్ ధోనిని అవుట్‌గా ప్రకటించాడు. కానీ ధోని డీఆర్ఎస్ తీసుకున్నాడు. థర్డ్ అంపైర్ కూడా ధోనిని అవుట్‌గా ప్రకటించాడు. రివ్యూ సమయంలో బంతి బ్యాట్ దగ్గర నుంచి వెళ్ళినట్టు స్క్రీన్‌పై స్పైక్స్ కనిపించాయి. అయినప్పటికీ అంపైర్ అవుట్ ఇచ్చాడు. ధోని అవుట్ గురించి కమెంటేటర్లు చర్చించుకున్నారు. నవజోత్ సింగ్ సిద్ధు కూడా అనుమానం వ్యక్తం చేశాడు. "బంతి బ్యాట్ దగ్గర నుంచి వెళ్ళినప్పుడు స్పైక్స్ కనిపించాయి" అని అన్నారు. దీనికి సమాధానంగా అంబటి రాయుడు మాట్లాడుతూ"అంపైర్ల నిర్ణయం గురించి తర్వాత తెలుసుకుంటారని" అని అన్నారు. కెట్ గ్రౌండ్‌లో అంపైర్ నిర్ణయమే ఫైనల్. నియమాల ప్రకారం అంపైర్ ధోనిని అవుట్‌గా ప్రకటించాడు. కాబట్టి అతను అవుట్ అయ్యాడు. గ్రౌండ్ అంపైర్ అవుట్‌గా ప్రకటించినప్పుడు, రివ్యూ తీసుకోవచ్చు. క్రీడాకారుడు రివ్యూ తీసుకున్నప్పుడు, నిర్ణయం థర్డ్ అంపైర్ దగ్గరకు వెళ్తుంది. థర్డ్ అంపైర్ ఇచ్చే నిర్ణయం ఫైనల్. కాబట్టి ధోని అవుట్ అయినట్లే పరిగణించారు.

# ఖమ్మం జిల్లా కలికితురాయి

## "పద్మశ్రీ వనజీవి రామయ్య" కన్నుమూత



## వనజీవి'కి జోహార్లు

### టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ సంతాపం

**ఖమ్మం, ఏప్రిల్ 12 జనంసాక్షి :** పద్మశ్రీ వనజీవి (దర్పల్లి) రామయ్య మృతికి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ సంతాపం తెలిపింది. ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లిలో ఆయన భౌతికకాయాన్ని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ నేతలు శనివారం సందర్శించారు. లక్షలాది మొక్కలకు జీవం పోసి ప్రాణికోటికి ప్రాణ వాయువును అందించిన వనజీవి రామయ్య అనంత వాయువుల్లో కలవటం కలచి వేస్తోందని టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ నేతలు నివాళులు అర్పించారు. ప్రకృతి కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన ధన్యజీవి వనజీవి అని పేర్కొన్నారు. 'వృక్షో రక్షతి రక్షితః' అనే నినాదాన్ని రామయ్య, జానకమ్మ దంపతులు తమ తలపాగాగా ధరించి పర్యావరణ హితం కోసం పాటుపడిన తీరు పద్మశ్రీని సాధించి పెట్టినా.. ఇలాంటి పురస్కారాలు ఎన్ని ఇచ్చినా తక్కువేనని టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ సంతాపం తెలిపింది. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్యం చేసింది. భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు జక్కంపూడి కృష్ణ, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, యేగినాటి మాధవరావు, షేక్ జానీపాష, యాకేష్, అర్షద్, శరత్, గణేశ్, ఫయాజ్ తదితరులు ఉన్నారు.




**ఖమ్మం రూరల్, జనంసాక్షి :** ఖమ్మం జిల్లా సిగలో కలికితురాయి, వన ప్రేమికుడు వనజీవి రామయ్య తుదిశ్వాస విడిచారు. కోటి మొక్కలు నాటిన రికార్డుతో రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డును అందుకున్న దరిపల్లి రామయ్య శనివారం తెల్లవారు జామున గుండె పోటుతో మృతి చెందారు. ఆకస్మికంగా ఆయనకు గుండె నొప్పి రావడంతో ఖమ్మంలోని ఓ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూనే ఆయన కన్నుమూశారు. రామయ్య ఖమ్మం జిల్లా రెడ్డిపల్లిలో సాధారణ కుటుంబంలో జన్మించి అసాధారణ స్థితికి ఎదిగారు. ఆయన అంత్యక్రియలను ప్రభుత్వ లాంఛనాలతో పూర్తి చేయనున్నారు.

**కోటి మొక్కలు నాటిన "వనజీవి"..**

"కుక్కను పెంచేవాడు తన కోసమే ఆలోచించే స్వార్ధపరుడు.. మొక్కను పెంచేవాడు పదిమంది కోసం ఆలోచించే నిస్వార్ధ జీవి.." కాస్త అటు ఇటుగా చెప్పినా ఎందరినో ఆలోచింపజేసిన ఒక సినిమా డైలాగ్ ఇది. ఈ డైలాగ్ పుట్టక ముందే ఆయన ఒంటి చేత్తో కోటి మొక్కలు నాటారు. ఆరోగ్యం సహకరించక పోయినా ఇంకా అలుపెరగని యోధునిలా నిన్న మొన్నటి వరకు మొక్కలు నాటారు. ఆయనే దరిపల్లి రామయ్య. కాదు కాదు.! ఎవ్వరికీ పరిచయం చేయనక్కర్లేని వనజీవి రామయ్య. "జనంలో వనం ఉండటం కాదు.. వనంలోనే జనం ఉండాలి." అనే సూక్తిని మనసా, వాచా, కర్మణా నమ్మి తుది స్వాశ వరకు ఆచరించిన మహోన్నత వనజీవి మన దరిపల్లి రామయ్య. ఎమ్మెల్యేగా గెలిస్తే ఐదేళ్ల పాటు సంపదని పోగేసుకోవాలని ఆలోచిస్తారు. మంత్రి పదవి చేజిక్కితే ముని మనవళ్ల వరకు తరతరాలు కూర్చుని తినాలని స్కెచ్ వేస్తారు. ఇది లోకం పోకడ. అయితే మన దరిపల్లి రామయ్య "మొక్క"వోని అకుంఠిత దీక్షకు కేంద్ర ప్రభుత్వమే మెచ్చి "పద్మశ్రీ"ని ప్రధానం చేసింది. అంతటి గొప్ప కిరీటం నెత్తిన ధరించిన్నప్పటికీ ఆయన గర్వాన్ని వీడి చివరి వరకు మొక్కలు నాటుతూనే ఉండటం గొప్ప విశేషం. ఆయన జీవనపర్యంతం ఇప్పటికి కోటి మొక్కలకు పైగా నాటారంటే ఔరా.! అనక మానరు.

**ఆరోగ్యం సహకరించకున్నా..**

"చెట్లను పెంచండి.. ఆరోగ్యకరమైన పచ్చటి వాతావరణంతో పాటు మంచి ఆరోగ్యాన్ని పంచండి.." అంటూ 92 ఏళ్ల వయసులోనూ ఆయన కొత్త కొత్త మొక్కలకు అంకురార్పణ చేస్తూనే ఉన్నారు. మూడు పదుల వయసొస్తేనే మోకాళ్ళు సహకరించని ఈ మందుల కాలంలో తొమ్మిది పదుల వయసు మీరినా తన ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా సమాజం కోసం పోరాడారు దరిపల్లి రామయ్య. ఆయన నాటిన మొక్కలు భారీ వృక్షాలుగా ఎదిగి పచ్చదనాన్ని పంచుతుంటే రోడ్డు విస్తరణ క్రమంలో నరికి వేస్తుంటే మౌనంగా ఆ వేదనను భరించారు. అయినా కుంగిపోకుండా ఎక్కడి నుంచో కొత్త కొత్త విత్తనాలను తీసుకొచ్చి వాటికి మొక్కలుగా పురుడు పోసేవారు. తన తుది శ్వాసను వదిలే వరకు మొక్కలు పెంచడమే తన పని అంటూ పద్మశ్రీ అవార్డు గ్రహీత దరిపల్లి రామయ్య పదే పదే చెబుతుండేవారు. సమాజంలో చెట్లను పెంచడం వల్ల కలిగే లాభాలను ప్రతి ఒక్కరికీ వివరిస్తూ తాను పెంచిన చెట్లు ఎందరికో ఫలాలను, నీడను ఇస్తుంటే చూసి మురిసిపోతుండేవారు. అంతేకాకుండా ఒంట్లో శక్తి ఉన్నంతసేపు ఏదో ఒక కొత్త మొక్కని నాటడమే తనకు ఇష్టమని చెబుతారాయన. పద్మశ్రీ అవార్డు గ్రహీత అయినా ఎప్పుడూ రోడ్డు వెంట ఏదో ఒక మొక్కను నాటుతూ ఒక సామాన్యుడిలా కనిపించేవారు రామయ్య. ఆయన ఇంటికి ఎవరొచ్చినా ఒక మొక్కను బహుమతిగా ఇవ్వడాన్ని ఆనవాయితీగా మార్చుకున్నారు. దీన్నిబట్టి ఆయనకి మొక్కల పట్ల ఎంత ప్రేమ ఉందో అర్థమవుతుంది. ప్రతి వేసవిలో రామయ్య వివిధ ప్రాంతాలకు వెళ్లి అక్కడ దొరికే విత్తనాలను సేకరించి వాటిని వర్షాకాలంలో చల్లి కొత్త మొక్కల పెంపకానికి ప్రయత్నిస్తూ ఉంటారు. తన కృషిలో కుటుంబ సభ్యుల సహకారంతో పాటు తన భార్య జానమ్మ ఎప్పుడూ తోడునీడగా నిలుస్తుందని చెప్పేవారు. మొక్కలను పెంచి రేపటి సామాజహితం కోసం అహర్నిశలు శ్రమిస్తున్న రామయ్య చివరికి వారి కొడుకులు, మనవరాళ్లకు సైతం చెట్ల పేర్లను పెట్టుకోవడం విశేషం. అందుకే ఆయన పద్మశ్రీ రామయ్య అయ్యారు.



**వరించిన పద్మశ్రీ..**

దరిపల్లి రామయ్య కృషిని కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుతో సత్కరించింది. కోటి మొక్కలు నాటిన మహా మనిషిగా ఆయన్ను 2017లో కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీతో సత్కరించింది. నాటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేతుల మీదుగా రామయ్య ఈ అత్యున్నత పురస్కారాన్ని అందుకున్నారు. గత ప్రభుత్వం హరితహారంలో భాగంగా దరిపల్లి రామయ్యను రాష్ట్ర ప్రభుత్వ బ్రాండ్ అంబాసిడర్ గా నియమించింది. "ఒక గుడి లేక బడి ఎక్కడైనా ఒక మొక్క నాటండి." అనే నినాదంతో భావి తరాలకు మెరుగైన ఫలాలను అందించాలన్న సంకల్పంతో నేటి యువత ముందుకెళ్ళాలనే సత్ సంకల్పాన్ని ప్రభుత్వం ప్రజల్లోకి తీసుకెళ్లి నర్సరీల పెంపకానికి ప్రాధాన్యత ఇచ్చింది. అలాగే రామయ్య కృషి అసామాన్యమని ఆయనకు మరింత గుర్తింపు అవసరమని వచ్చిన విజ్ఞప్తుల మేరకు ప్రభుత్వం 6వ తరగతిలో వనజీవి రామయ్య జీవితాన్ని పాఠ్యాంశంగా చేర్చడం గొప్ప పరిణామం. అడవులు అంతరించిపోతున్న ఈ తరుణంలో రేపటి సామాజహితం కోసం, వన్య జీవుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కర్తవ్యంగా ముందడుగు వేయాలని రామయ్య పిలుపునిచ్చేవారు. ఆయన పిలుపుని సవీకరించేవారు వాస్తవానికి నూటికి ఒక్కరు కూడా లేకపోవచ్చు. అయినా ఆయన కుంగిపోలేదు. మండుటెండని సైతం లెక్క చేయకుండా ఆయన నాటిన మొక్కలకు ప్రాణం పోసేందుకు నీటిని బండిపై మోసుకెళ్లి పోసేవారు. ఇటీవల గుండె ఆపరేషన్ చేయించుకుని విశ్రాంతి తీసుకోవాల్సిన సమయంలోనూ ఆయన అలసట ఎరుగకుండా విత్తిన విత్తులకు నీళ్లు పోస్తూ వాటిని మొక్కలుగా మార్చేందుకు తహతహలాడారు. తాగేందుకే నీరు దొరకని ఈ గడ్డు పరిస్థితుల్లో తన బండి చుట్టూ నీటి క్యాన్లు కట్టుకొని మొక్కలకు నీరు పోసి బతికించడం కోసం ఆయన పడిన తాపత్రయానికి ప్రతి ఒక్కరూ హాట్సాఫ్ చెప్పక తప్పదు.











# పేదవారికి సన్నబియ్యం అందించడం ప్రజాప్రభుత్వ ధ్యేయం

- రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ
- సహపంక్తి భోజనం చేసిన మంత్రి కొండా సురేఖ
- మంత్రి రాకతో సంతోషాన్ని వ్యక్తం చేసిన దేశాయిపేట కాలనీవాసులు
- రేషన్ డీలర్ లు ప్రభుత్వ లక్ష్యాన్ని విస్మరిస్తే కఠిన చర్యలు...



**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 12(జనంసాక్షి):** దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న నిరుపేదలందరికీ ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఘనత ముమ్మాటికీ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుందని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ పునరుద్ఘటించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధి 12వ డివిజన్ దేశాయిపేట కు చెందిన పూర్ణచందర్ ఆహ్వానం మేరకు వారి స్వగృహం లో మంత్రి సన్నబియ్యం తో వండిన ఆహారాన్ని వారి కుటుంబ సభ్యులు, జిల్లా కలెక్టర్ బల్దియా కమిషనర్ తో కలిసి సహ పంక్తి భోజనం చేసిన మంత్రి, కుటుంబం లోని మహిళలకు చీరలను బహుమతిగా అందించి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ దారిద్య రేఖకు దిగువన ఉన్న నిరుపేదలందరికీ సన్నబియ్యం అందించిన ఘనత కేవలం ప్రజా ప్రభుత్వానికే దక్కుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని, పేద ప్రజలకు సన్న బియ్యం అందించాలని ముఖ్యమంత్రి గారి కళ అని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మేనిఫెస్టోలో సూచించిన విధం గా ఇచ్చిన మాటకు కట్టుబడి వరికి రూ .500 బోనస్ అందించడం జరిగిందని, ఇటీవల కాలంలో రైతులు పెద్ద ఎత్తున వరి పంటను సాగు చేసి అధిక దిగుబడులను సాధించి మైలురాయిని చేరుకున్నారని గత ప్రభుత్వాలకు భిన్నంగా రైతులు పండించిన సన్న బియ్యాన్ని ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నామని, అంతేకాకుండా ప్రతి కుటుంబంలోని ఒక్కరికి 6 కిలోల సన్నబియ్యం ఇవ్వాలని సంకల్పించి అన్ని నియోజకవర్గాలలో ఇట్టి కార్యక్రమాన్ని అమలు చేస్తూ ముఖ్యమంత్రి ఆదేశం మేరకు సంబంధిత నియోజక వర్గాల్లో శాసనసభ్యులు మంత్రులు లబ్ధిదారుల గృహాల్లో వారితో కలసి సన్న బియ్యంతో భోజనం చేయడం జరుగుతుందని అన్నారు. దేశాయ్ పేటలో పూర్ణచందర్ గృహంలో వారి కుటుంబసభ్యులు చక్కని రుచికరమైన భోజనాన్ని ఆత్మీయం గా అందించారని వారి కుటుంబ సభ్యులతో కలిసి సహా పంక్తి భోజనం చేయడం సంతోషం గా ఉందని వారు అందించిన ఆతిథ్యాన్ని మరచిపోలేనని మంత్రి హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉన్నంతవరకు సన్న బియ్యం పంపిణీ కొనసాగుతుందని, సన్న బియ్యం పంపిణీ దేశ చరిత్రలో వెలిగిపోతుందని తెలిపారు. ప్రజలను ఆదుకుంటూ సన్న బియ్యం, గృహ జ్యోతి, మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం ,500 గ్యాస్ సిలిండర్ లాంటి పథకాల ద్వారా ఒక్కో రేషన్ కార్డ్ లబ్ధిదారులకు నెలకు రూ.2,500 ఆదా జరుగుతుందని తెలిపారు. రేషన్ డీలర్లు ఏలాంటి అక్రమాలకు పాల్పడినా బియ్యాన్ని కల్తీ చేసినా ప్రభుత్వం క్షమించదని, కలెక్టర్, రెవిన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తారని, అక్రమాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. సత్య శారద బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అదనపు కలెక్టర్ సంధ్యా రాణి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సంధ్యారాణి కార్పొరేటర్ లు కావేటి కవిత బస్వరాజు కుమార స్వామి చింతాకుల అనిల్ కుమార్ ఆర్ డి ఓ సత్యపాల్ రెడ్డి తహసీల్దార్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

- ఇప్ప చెట్లను కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది
- అంగన్వాడీ ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరిస్తాం
- మంత్రి సీతక్క



**ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 12(జనంసాక్షి) :** అంగన్వాడి సెంటర్లలో చిన్నపిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పోషణ పక్షం కార్యక్రమాన్ని చేపట్టిందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ములుగు మండలం రాయిని గూడెం గ్రామంలోని అంగన్వాడి సెంటర్లో స్త్రీ శిశు సంక్షేమ శాఖ సెక్రెటరీ అనిత రామచంద్రం, కలెక్టర్ దివాకర్ టిఎస్, గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ లతో కలిసి కార్యక్రమాన్ని పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సీతక్క మాట్లాడుతూ అటవీ ప్రాంతాలలోని ఇప్పపువ్వు చెట్లను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ఇప్పపువ్వుతో చేసిన లడ్డు తిన్న ప్రతి ఒక్కరికి రక్తం పెరుగుతుందని, ఇలాంటి వ్యాధులు దరిశోకమని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో విప్పు పువ్వులు సేకరిస్తున్న గుత్తి కోయ మహిళలు ఇప్పప్పు లడ్లను చేసి పంపిణీ చేయడం అర్శించదగ్గ విషయమని, ఇటీవల రాష్ట్ర గవర్నర్ జిత్తు దేవ్ వర్మ దత్తత తీసుకున్న తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామంలో పసుపు, కారం తయారు చేయడంలో ఆదివాసి మహిళలు నిమగ్నమయ్యారని అదే తరహాలో పలుచోట్ల నాణ్యత లోపించకుండా పలు రకాల వస్తువులను తయారు చేయడం జరుగుతుందని అన్నారు. అంగన్వాడి సెంటర్ లో పనిచేస్తున్న టీచర్లు చిన్నపిల్లలను తమ పిల్లలుగా భావించి మంచి ఆహారం అందజేయాలని సూచించారు. అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, వారి వేతనాలు పెంచడమే కాకుండా పదవీ విరమణ చేసే సమయంలో ఇచ్చే డబ్బులపై నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. మరో వారం రోజులలోగా 14 వేల ఉద్యోగాలను భర్తీ చేయడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు కల్తీ లేని ఆహారం తీసుకొని ఆరోగ్యకరంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ మహిళలకు ఆశ వర్కర్లు ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వారికి తెలుపాలని అన్నారు. ఆశ వర్కర్లు గ్రామాలలో ప్రతి ఇంటికి తిరిగి గర్భిణీ స్త్రీలను గుర్తించి వారికి అందవలసిన పోషక పదార్థాలను అందించడంలో శ్రద్ధ వహించాలని సూచించారు. గర్భిణీ స్త్రీలకు మెనూ ప్రకారం తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆశా వర్కర్లు కృషి చేయాలని అన్నారు. అనంతరం వికలాంగులకు చెక్కులు పంపిణీ, తల్లిని తండ్రిని కోల్పోయిన పిల్లల పోషణ చూసేవారికి చెక్కులను, వికలాంగులకు సైకిళ్లను, కార్యక్రమంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను సందర్శించారు, బచిన్నపిల్లలకు భోజనం తినిపించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, గ్రామ మహిళలు వికలాంగులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బెంగాల్ హింస కుట్రదారులను పట్టుకోండి

- అల్లర్లపై ఎన్ఐఎ దర్యాప్తు జరిపించాలి
- బెంగాల్ బిజెపి నేత సువేందు అధికారి డిమాండ్



**కోల్‌కతా, ఏప్రిల్ 12 (జనంసాక్షి) :** పశ్చిమ బెంగాల్‌లో వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా నిర్వహించిన ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. ముఖ్యంగా ముర్షిదాబాద్‌లో అల్లర్లు జరిగాయి. కొందరు దుకాణాలు, వాహనాలను ధ్వంసం చేశారు. ఈ ప్రాంతంలోని రైల్వే స్టేషన్లలో జరిగిన అనేక విధ్వంసక సంఘటనలు జరిగాయి. అయితే, ఈ అల్లర్లపై ఎన్ఐఏ దర్యాప్తు జరపాలని ప్రతిపక్ష నేత, బీజేపీ నాయకుడు సువేందు అధికారి కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కి లేఖ రాశారు. ఈ ప్రాంతంలో రైల్వే స్టేషన్లపై జరిగిన దాడి వెనక కీలక కుట్రదారుల్ని వెలుగులోకి తేవాలాని, నేరస్తుల్ని గుర్తించడానికి, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా విచారణ సహాయపడుతుందని ఆయన లేఖలో పేర్కొన్నారు. శుక్రవారం, ముర్షిదాబాద్‌లోని ధులియన్ రైల్వే స్టేషన్‌లో పెద్ద ఎత్తున మారణహోమం జరిగింది, ఒక గుంపు రిలే గదిని ధ్వంసం చేసింది. రైల్వే ఉద్యోగుల వాహనాలకు నిప్పుపెట్టారు. ఉద్యోగులు ఈ అల్లర్ల వల్ల ప్రాణభయంతో పారిపోయారు. దీంతో తూర్పు రైల్వేలో పలు రైళ్లను దారి మళ్లించారు. ఇలాంటి అల్లర్లు దేశానికి ముప్పు కలిగిస్తాయని సువేందు అధికారి అన్నారు. బంగ్లాదేశ్ సరిహద్దుల్లో ఉన్న ముర్షిదాబాద్‌లో పీఎఫ్ఐ, సిమి వంటి నిషేధిత సంస్థలు పనిచేస్తున్నాయనని, ఇవి సరిహద్దుల్లో చిక్కుల్ని తెచ్చిపెట్టే అవకాశం ఉందని ఆయన లేఖలో అన్నారు. ఈ కేసును ఉగ్రవాద నిరోధక సంస్థ ఎన్ఐఏకి అప్పగించడం వల్ల వేగవంతమైన, సమగ్రమైన, తటస్థ దర్యాప్తు జరుగుతుందని బీజేపీ అన్నారు. ధులియాండంగా, నిమ్టిటా స్టేషన్ల మధ్య హింసాత్మక నిరసనలు జరిగాయి. దీంతో రైలు సేవలకు 6 గంటల పాటు- అవాంతరాలు ఏర్పడ్డాయి. ఈ అల్లర్లలో 15 మంది పోలీసులు గాయపడ్డారు. 118 మందిని అరెస్ట్ చేసినట్లు- సీనియర్ పోలీస్ అధికారి జావేద్ షమీమ్ చెప్పారు.



# తమిళనాడు బిజెపి అధ్యక్షుడిగా నాగేంద్రన్

- కిషన్ రెడ్డి సమక్షంలో సజావుగా ఎన్నిక

**చెన్నై, ఏప్రిల్12 (జనంసాక్షి) :** భాజపా తమిళనాడు అధ్యక్షుడిగా పార్టీ నేత, తిరునల్వేలి ఎమ్మెల్యే నైనార్ నాగేంద్రన్ ఎన్నికయ్యారు. అన్నామలై రాజీనామాతో పార్టీ కొత్త అధ్యక్షుడని ఎన్నుకుంది. అన్నా డిఎంకెతో పొత్తు కుదరిని దరిమిలా మరుసటి రోజే కొత్త అధ్యక్షుడి ఎన్నిక జరగడం గమనార్హం. చెన్నైలో నిర్వహించిన పార్టీ సమావేశంలో కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి తరుణ్ ఛుగ్‌లు ఈమేరకు ప్రకటన చేశారు. నాగేంద్రన్ ఒక్కరి నుంచే నామినేషన్ రావడంతో ఆయనకే ఈ పదవి ఖరారైంది. ఈ ఎన్నిక వెనక కేంద్ర మంత్రి అమిత్ షా నిర్ణయాలు కీలకంగా పనిచేసినట్లుగా సమాచారం. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భాజపా, అన్నాడీఎంకేలు జట్టు-కట్టిన వేళ ఈ పరిణామం చోటుచేసుకుంది. కన్యాకుమారి జిల్లా నాగర్‌కొయిల్ సమీపంలోని వడివీశ్వరంలో 1960లో నాగేంద్రన్ జన్మించారు. ముందు అన్నాడీఎంకేలో ఉన్న ఆయన.. అనంతరం భాజపాలో చేరారు. 2020 జులై నుంచి కాషాయ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. జయలలిత, పన్నీరుసెల్వం ప్రభుత్వాల్లో పలు శాఖలకు మంత్రిగా పనిచేసిన అనుభవం ఉంది. ప్రభుత్వ పాలన, ప్రజలతో మేమకం, రాజకీయాల్లో వ్యూహాలపై పట్టు- ఉండటంతో.. అధిష్ఠానం ఆయన వైపు మొగ్గుచూపినట్లు- విశ్లేషకుల అంచనా. అన్నాడీఎంకే, భాజపాలను సమన్వయం చేసుకోవడంలో కీలకంగా వ్యవహరిస్తారని భావిస్తున్నారు.

# 11 ఏళ్ల తరవాత తల్లిదండ్రుల చెంతకు తనయుడు

- పోలీసుల సహకారంతో ఇంటికిచేరిన యువకుడు



**మెదక్, ఏప్రిల్12 (జనంసాక్షి) :** కొన్ని సందర్భాల్లో రీల్ సీన్స్ రియల్ సీన్స్ గా మారినప్పుడు ఆశ్చర్యపోవడం తప్పనిసరి అవుతుంది. తాజాగా ఇలాంటి ఘటనే మెదక్ జిల్లాలో చోటుచేసుకుంది. 2014లో 19 ఏళ్ళ వయసులో ఇంట్లో నుంచి వెళ్లిపోయిన ఓ యువకుడు 11 ఏళ్ల తర్వాత తిరిగి తల్లిదండ్రుల చెంతకు చేరాడు. కనిపోయించకుండా పోయిన కుమారుడు తమ చెంతకు చేరడంతో తల్లిదండ్రుల ఆనందానికి హద్దే లేకుండా పోయింది. కుటుంబంలో ఆనందం వెల్లువిరిసింది. 11 ఏళ్ల క్రితం కనిపోయించకుండా పోయిన కుమారుడిని మెదక్ జిల్లా పోలీసులు తల్లిదండ్రుల వద్దకు చేర్చారు. 2014లో 19 ఏళ్ళు ఉన్నప్పుడు ఇంజనీరింగ్ చదివేటప్పుడు ఇంటి నుంచి వెళ్లిపోయాడు తేజసాయి. 11 ఏళ్లుగా కుమారుడి కోసం తల్లిదండ్రులు శ్రీనివాసరావు, శారద వెతుకుతున్నారు. ఈ నెల ఏప్రిల్ 3న మెదక్ ఎస్పీని కలిసి విషయం తెలియజేశారు తేజసాయి తల్లిదండ్రులు. రంగంలోకి దిగిన పోలీసులు సాంకేతిక ఆధారాలతో సాయితేజ బెంగళూరులో ఉన్నట్టు- గుర్తించారు. పోలీసులు బెంగళూరు వెళ్లి సాయితేజని తీసుకువచ్చి క్షేమంగా తల్లిదండ్రులకు అప్పజెప్పారు. బెంగళూరులో పెళ్లి చేసుకుని అక్కడే హోటల్ నడుపుకుంటూ స్థిరపడ్డాడు తేజసాయి. సొంతంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో తల్లితండ్రులను వీడి బెంగళూరు వెళ్లినట్టు- తేజసాయి తెలిపాడు. ఇంట్లో నుంచి వెళ్లిపోయి చెడు వ్యసనాలకు, చెడు మార్గాల్లో పయనించకుండా సొంతంగా వ్యాపారం ప్రారంభించి స్థిరపడ్డ తేజసాయిని పోలీసులు అభినందించారు. మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డికి తేజసాయి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# కులవర్గ నిర్మూలన కోసం పోరాడిన జ్యోతిబా పూలే

- రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం
- హరిపిరాలలో మహాత్మ జ్యోతిబా పూలే - సావిత్రిబాయి పూలేల విగ్రహాల ఆవిష్కరణ



**తొర్రూరు, ఏప్రిల్ 12 (జనం సాక్షి) :** కుల వర్గ నిర్మూలన కోసం తమ జీవితమంతా పోరాడిన మహనీయులు, బహుజనుల హక్కుల సాధన కోసం మహిళల అభ్యుదయానికి మహాత్మ జ్యోతిబాపూలే- సావిత్రిబాయి పూలే దంపతులు తమ జీవితాలను దార పోసిన గొప్ప సంఘసంస్కర్తలని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి పీత అన్నారు. శుక్రవారం మండలంలోని హరిపిరాల గ్రామంలో మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి సందర్భంగా తలారి అశోక్ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే - సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ ఆవిష్కరణ కర్తగా రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం ఆదర్శవంతమైన జీవితమని వారి ఈ దేశానికే చదువు నేర్పినటువంటి గొప్ప మహానుభావుడు ప్రతి ఒక్కరూ విద్యను ఆహారంగా తీసుకొని విద్య వలన ఎన్నో అభివృద్ధి పథంలోకి మనం పయనం చేయగలమని వారు తెలియజేశారు. ఈ సందర్భంగా అరిపిరాల గ్రామంలో ఏర్పాటు చేసిన విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు. అనంతరం జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే విగ్రహ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు తలారి అశోక్ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ అభినందించారు. ఈ సందర్భంగా తలారి అశోక్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ఇంత విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్ రావు, ఇది ఎస్సీ కార్పొరేషన్ శ్రీనివాసరావు, తొర్రూరు తహసిల్దార్ జీ. శ్రీనివాస్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ బషీర్, కాంగ్రెస్ తొర్రూరు మండల అధ్యక్షులు సతోష్, నాయకులు వల్లపు నారాయణ, గద్దల వెంకటేష్, తలారి మధుసూదన్, గద్దెల ప్రవీణ్, టి అశోక్, ప్రజాసంఘాల నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాజమండ్రి జైలుకు మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్



**అమరావతి, ఏప్రిల్12 (జనంసాక్షి) :**మాజీ ఎంపీ, వైసీపీ నేత గోరంట్ల మాధవ్‌ను పోలీసులు రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. ఉదయం 5 గంటల 20 నిమిషాల సమయంలో మాధవ్‌తో పాటు మరో ఐదుగురిని 14 రోజుల రిమాండ్ నిమిత్తం రాజమండ్రి జైలు అధికారులకు అప్పగించారు. పోలీసుల అదుపులో ఉన్న నిందితుడిపై దాడి చేయడంతో పాటు విధి నిర్వహణలో ఉన్న పోలీసులను అడ్డుకున్న కేసులో మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌కు గుంటూరు కోర్టు రిమాండ్ విధించింది. గోరంట్ల మాధవ్‌ను మొదట నెల్లూరు జైలుకు రిమాండ్ కోసం పంపాలని న్యాయమూర్తి ఆదేశించినప్పటికీ.. అక్కడ ఇబ్బందులు ఉన్నాయని పోలీసులు కోర్టుకు తెలిపారు. దీంతో న్యాయమూర్తి ఆదేశాల మేరకు గుంటూరు జిల్లా పోలీసులు సంతకాలు చేసిన అనంతరం రాజమండ్రి జైలుకు తీసుకువచ్చారు.

# పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ ఆకస్మిక పర్యటన



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో శనివారం పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర నాయక్ ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని రేగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తనిఖీ చేశారు. హాస్పిటల్ మెయింటెనెన్స్,పరిశుభ్రతను చూసి హర్షం వ్యక్తం చేశారు. తదనంతరం భూపాలపల్లి డిఎం అండ్ హెచ్ఓ ఆఫీస్ లో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా నందు గల అందరూ పిఓలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మాతా శిశు సంరక్షణ సేవలు, వ్యాధినిరోధక టీకాలు, నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్, లెప్రసీ, టీబి మొదలగు ప్రోగ్రాంలపై రివ్యూ నిర్వహించారు. గోదావరి పుష్కరాల యాక్షన్ ప్లాన్ విషయాలపై అడిగి తెలుసుకున్నారు. డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ మధుసూదన్ సరస్వతి పుష్కరాల యాక్షన్ ప్లాన్ ఈ సందర్భంగా వివరించారు. ఈ సమావేశంలో వరంగల్ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ సాంబశివరావు, డిప్యూటి డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ కొమురయ్య, పీఓ లు డాక్టర్ శ్రీదేవి, ప్రమోద్ కుమార్, సందీప్, ఎంఓ లు, సపోర్టింగ్ స్టాఫ్, మల్లయ్య, డెమో శ్రీదేవి, ఇన్చార్జి డిపిహెచ్ఎంఓ శౌరిల్లమ్మ పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370